RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా
నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు...
తెలంగాణ పత్రిక

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 305 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఫిబ్రవరి, 8, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## కేబినెట్ విస్తరణకు మరికొంత సమయం

### మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలో అధిష్ఠానానిదే నిర్ణయం
### నేను ఎవరిని సిఫార్సు చేయడం లేదు : సీఎం రేవంత్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మా ట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మంత్రివర్గ విస్త రణ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలో కొత్త సభ్యులను చేరుస్తారా లేదా కొందరిని తప్పిస్తారా అన్న విషయంలో తుది నిర్ణ యం హైకమాండ్‌దే అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేతల కేసులను చట్ట ప్రకారం ముందుకు తీసుకెళతామని తెలిపారు. తాను సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనడానికి కృషి చేస్తున్నానని చెప్పారు. కుల గణనను సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించామని సీఎం తెలిపారు. అలాగే, పీసీసీ కార్యవర్గ కూర్పు పూర్తయిందని, ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. తనకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని, ఇద్దరి మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 7, 2023న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కేవలం 11 మందిని మాత్రమే తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. అప్పట్లో త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందని సీఎం ప్రకటించినా, ఏడాది గడిచినా దానిని అమలు చేయలేదు. మంత్రివర్గంలో చోటు కోసం ఆశలు పెట్టుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలు అసమ్మతి గళం వినిపించడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రేవంత్ ఢిల్లీలో "ఇప్పట్లో కేబినెట్ విస్తరణ ఉండదని" ప్రకటించడాన్ని రాజకీయంగా కీలకంగా భావిస్తున్నారు.కేబినెట్ విస్తరణ పూర్తయితే చోటు దక్కని నేతలు అసంతృప్తికి గురవుతారని, వారి ఆశలు సజీవంగా ఉంచేందుకే విస్తరణను ఆలస్యం చేస్తున్నారని తెలుస్తోంది.




## మహారాష్ట్ర ఓటర్ల లిస్టులో... అవకతవకలు

### - ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపణలు - లిఖిత పూర్వకంగా స్పందిస్తామన్న ఈసీఐ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07:** మహారాష్ట్ర ఓటర్ లిస్టులో అనేక అవకతవకలు జరిగాయి. ఆ రాష్ట్ర ఓటర్ల లిస్టును క్షుణ్ణంగా పరిశీలిస్తే అనేక వ్యత్యాసాలు కనపడుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. శివసేన (యూబీటీ) నాయకులు సంజయ్ రౌత్, ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలేతో కలిసి ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. గతేడాది లోక్‌సభ ఎన్నికలకు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కు మధ్య ఉన్న 5 నెలల కాలంలో 39 మంది కొత్త ఓటర్లను లిస్టులో చేర్చడం అనుమానా స్పదంగా ఉందని రాహుల్ అన్నారు. మహారాష్ట్ర ఓటర్ల లిస్టును పూర్తిగా పరిశీలించిన తర్వాత అనేక అక్రమాలు జరిగినట్లు ప్రతిపక్షం గుర్తించిందని చెప్పారు. మహారాష్ట్రలో ఓ టు వేయగలిగే వయసున్న వారు 9.54 లక్షల మంది మాత్రమే ఉండగా.. ఓటర్ లిస్టులో మాత్రం 9.7 కోట్ల మంది ఉన్నట్లు చూపిస్తోందని తెలిపారు. 201 9 లోక్‌సభ ఎన్నికల నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల మధ్య ఐదేళ్ల కాలంలో 32 లక్షల మంది కొత్త ఓటర్లు నమోదు అయ్యారు. అయితే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య ఐదు నెలల కాలంలో ఏకంగా 39 లక్షల మందిని చేర్చారు. ఈ 39 లక్షల మంది ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.ఓటు వేయడానికి అర్హత కలిగి జనాభా కంటే ఓటర్లు ఎందుకు మహారాష్ట్రలో ఎక్కువ ఉన్నారో తెలియజేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈసీఐని లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల లిస్టును కోరాము. ఈ రెండు లిస్టులను దగ్గర పెట్టి పరిశీలిస్తే కొత్తగా వచ్చిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా అర్థమవుతుందని రాహుల్ చెప్పారు. ఎంత మంది ఓటర్లను తొలగించారు? ఎంత మందిని ఒక బూట్ నుంచి మరో బూత్‌కు మార్చారనే వివరాలు కూడా తెలుస్తుందని చెప్పారు.

## ఈ నెల 12-13 మధ్య అమెరికాలో ప్రధాని మోదీ పర్యటన..



ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 12,13 తేదీల్లో అమెరికాలో పర్యటించనున్నారు. ఈ సంగతి విదేశాంగశాఖ కార్యదర్శి విక్రం మిస్రీ శుక్రవారం వెల్లడించారు. గత నెల 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటించనుండటం ఇదే మొదటి సారి. ఈ నెల 10-12 తేదీల మధ్య ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరిగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌కు మోదీ కో-చైర్‌గా వ్యవహరించనున్నారు. జనవరి 27న ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఇమ్మిగ్రేషన్, ద్వైపాక్షిక సంబంధాలపై ఫోన్ చర్చలు జరిగాయి.అంతేకాకుండా పలు దేశాలపై ఆంక్షలు, వలసదారుల పట్ల కఠిన వైఖరితో వ్యవహరిస్తూ పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు.

## రేషన్ కార్డులేని వారికి శుభవార్త... మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ

### మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం
### దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాల శాఖ
### మార్పులు అవసరమైన వారికీ అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు



**హైదరాబాద్, ఫిబ్రవరి,7, తెలంగాణ పత్రిక :** రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఊరటనిచ్చింది. లబ్ధిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను పౌరసరఫరాల శాఖ కోరింది. రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇదివరకే విడుదల చేసింది. ఇదిలా ఉండగా, కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల్లో మార్పులు, చిరునామా మార్పులు, ఇతర వివరాల నవీకరణలను కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా చేసుకునే వెసులుబాటును కల్పించింది. కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, దీనికి నిర్దిష్టమైన గడువు అంటూ ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఫైర్‌క్రాకర్స్ ఫ్యాక్టరీలో.. భారీ పేలుడు.. ఐదుగురు దుర్మరణం

**కోల్‌కతా,ఫిబ్రవరి 07:** పశ్చిమబెంగాల్ లోని ఓ ఫైర్ క్రాకర్స్ ఫ్యాక్టరీ లో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వారిలో నలుగురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. శుక్రవారం ఉదయం పశ్చిమబెంగాల్ రాష్ట్రం కళ్యాణి జిల్లా రథ్‌టాలా లో అక్రమంగా నిర్వహిస్తున్న ఫైర్ క్రాకర్స్ ఫ్యాక్టరీలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై స్థానిక బీజేపీ ఎమ్మెల్యే అంబికా రాయ్ అసహనం వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండం బాధాకరమని అన్నారు. ఘటనా ప్రాంతంలో భారీగా పేలుడు పదార్థాలు ఉన్నాయని చెప్పారు. ఇంత మొత్తం పేలుడు పదార్థాలున్న ఫైర్ క్రాకర్స్ ఫ్యాక్టరీ గురించి పోలీసులకు తెలియకుండా ఉండటం సాధ్యమేనా అని ప్రశ్నించారు.అక్రమ ఫైర్ క్రాకర్స్ ఫ్యాక్టరీలను కట్టడి చేయడంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జి పూర్తిగా విఫలమయ్యారని అంబికా రాయ్ విమర్శించారు.

## ఆర్టీసీ కార్మికులను చర్చలకు ఆహ్వానించిన తెలంగాణ ప్రభుత్వం

### సమ్మెకు దిగుతామని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు
### 21 డిమాండ్లతో నోటీసులు ఇచ్చిన ఆర్టీసీ జేఏసీ
### ఈ క్రమంలో 10వ తేదీ సాయంత్రం చర్చలకు రావాలని ఆహ్వానం



**హైదరాబాద్, ఫిబ్రవరి,7, తెలంగాణ పత్రిక :** ఈ నెల 10వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు చర్చలకు హాజరు కావాల్సిందిగా ఆర్టీసీ యాజమాన్యాన్ని, ఆర్టీసీ జేఏసీని ప్రభుత్వం ఆహ్వానించింది. తమ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఫిబ్రవరి 9వ తేదీ లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని టీజీఎస్ఆర్టీసీ జేఏసీ గత నెల 27న బస్ భవన్‌లో ఆపరేషన్స్ ఈడీకి సమ్మె నోటీసును అందజేసింది. 21 డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేయడంతో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. ఈ మేరకు కార్మిక శాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్లు కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## కులగణనలో తప్పులు.. లేవు: పొన్నం



**హైదరాబాద్, ఫిబ్రవరి,7, తెలంగాణ పత్రిక :** కులగణనలో ఏతప్పుల లేవని,ఏవైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, సబ్‌ప్లాన్, పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు.కరీంనగర్‌లో పొన్నం మీడియాతో మాట్లాడారు. కులగణన భారత దేశం మొత్తం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నార న్నారు. వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుం టామా? అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన చేయాలనే డిమాండ్ ఉందని, ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా పూర్తి చేసిందని పొన్నం కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఇష్టపూర్వకంగా సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనలేదని, ఆవహేళన మాత్రం చేశారని ధ్వజమెత్తారు. సర్వేలో పాల్గొన్న వాళ్లకే మాత్రమే కులగణనపై మా ట్లాడే అవకాశం ఉంటుందని చురకలంటించారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మరో కేసు నమోదు



**హైదరాబాద్, ఫిబ్రవరి,7, తెలంగాణ పత్రిక :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మరో కేసు నమోదు అయింది. మల్లన్న తమ కులాన్ని కించపరుస్తూ ప్రసంగం చేశాడని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రెడ్డి సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు వాసన అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. చింతపండు నవీన్ అలియాస్‌ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన స్వార్ధ రాజకీయలబ్ధి కోసం రెడ్డిలపై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రెడ్డి సంఘ సభ్యులను దూషించడం సబబు కాదని, మల్లన్నపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల వరంగల్ సభలో రెడ్డి కులస్తులపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా, ఫిబ్రవరి 28న వరంగల్ వేదికగా నిర్వహించిన 'బీసీ రాజకీయ యుద్ధభేరి' సభలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు.


రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కావటం ఖాయమని హాట్ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని..బీసీల ఆర్థికంగా వెనకబడ్డారని అంటున్నారని అదేదీ నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని అన్నారు.బీసీలకు బీ ఫారం ఇవ్వని వారితో బీసీలకు ఇక యుద్ధమేనని కీలక ప్రకటన చేశారు. అదే విధంగా రెడ్డి సామాజికవర్గాన్ని కుక్కలతో పోలుస్తూదూషించడం రాష్ట్రరాజకీయాల్లో సంచలనరేపింది. మల్లన్నవ్యాఖ్యలపై రాష్ట్రవ్యా ప్తంగా రెడ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డికులాన్నికించపరిచేలా దూషించారని,అతనిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు.

## అమెరికాకు గులాంగిరి బంద్ ఖరో..

### చేతులు, కాళ్లకు బేడీలతో కాంగ్రెస్ నేతలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07:** అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులుగా పేర్కొంటూ ట్రంప్ ప్రభుత్వం అమానవీయంగా, అవమానకరంగా కాళ్లకు, చేతులకు బేడీలు వేసి ఇండియా పంపిస్తున్న కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో ఫిరోజ్‌ఖాన్ నేతృత్వంలో గాంధీ భవన్ వద్దభారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.చేతులకు బేడీలు వేసుకొని వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

## ఎల్ఓసీలో ఏడుగురు ఉగ్రవాదులు హతం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 07:** ఎల్ఓసీ వెంట చొరబాటు ప్రయత్నాలు భారత సైన్యం తిప్పికొట్టింది. భారత భూభాగంలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఎల్ఓసీ సమీపంలో ల్యాండ్ మైన్ పేలడంతో ఏడుగురు ఉగ్రవాదులు మరణించారు. బత్తల్ సెక్టార్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నిస్తుండగా ల్యాండ్ మైన్ పేలిందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత భూభాగంలో చొరబాటుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఒకరు ల్యాండ్‌మైన్‌పై కాలు వేయడంతో భారీ పేలుడు సంభవించింది.ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదులు తమ వెంట ఐఈడీని తీసుకురాగా.. అది కూడా పేలిందని.. దాంతో మరింత నష్టం జరిగిందని సైన్యం వర్గాలు చెప్పాయి. ఉగ్రవాద చొరబాట్లను నియంత్రించేందుకు భారత సైన్యం ఎల్ఓసీ ప్రాంతంలో ల్యాండ్‌మైన్‌లను అమర్చింది. ఈ సీజన్‌లో తక్కువ హిమపాతం నేపథ్యంలో ఉగ్రవాదులు చొరబాటుకు యత్నిస్తున్నారు.

# అనాధలుగా మారిన అక్కాచెల్లెళ్ళు

## - కాంగ్రెస్ నాయకులు ట్రాక్టర్ ఇవ్వడానికి నిరాకరణ- పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కూడా రాలేదు -మాజీ సర్పంచ్ కుమారుడు రథసారధిగా మారి అంత్యక్రియలు చేశారు -భాగ్య భార్గవిలకు దిక్కెవరు

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07: కేరూర్ గ్రామంలో విషాదం నెలకొంది తల్లి మరణించడం తో ఇద్దరుఅక్కాచెల్లెళ్లు అనాధలు అయ్యారు.... గ్రామంలో ఒక ఒంటరి మహిళా గత కొంతకాలంగా కేరూర్ గ్రామంలో నివాసం ఉంటోంది ఆవిడకు వెనక ముందు ఎవ్వరు లేక పొగ గత కొన్ని రోజులుగా బురగల్ల భేదేమ్మ అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం చనిపోయింది ఆమెకు ఎవరు లేరు కాబట్టి అనాధగా ఉంటుంది ఆమె అంత్యక్రియలు జరపడానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు నిరకరించారని గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ఆ శవాన్ని తీసుకెళ్లడానికి వద్దు అని డ్రైవర్ కు చెప్పడం తో ట్రాక్టర్ డ్రైవర్ కూడా రాలేదు. అది గమనించిన కేరూర్ గ్రామ మాజీ సర్పంచ్ (కుమారుడు) ప్రభాకర్ మరియు గ్రామ యువకులు తన సొంత ఖర్చులతో , అంత్యక్రియలు చేశారు అంతేకాకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కు మాజీ సర్పంచ్ కుమారుడు ప్రభాకర్ రథసారధిగా వ్యవహరించి అట్టి అనాధ శవానికి అంత్యక్రియల నిర్వహించారు



## గౌడ సంఘం అధ్యక్షులుగా సుమన్ గౌడ్. ఏకగ్రీవంగా చిన్న ముప్పారం కమిటీ ఎన్నిక..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 7: మండలం లోని చిన్న ముప్పారం గ్రామ గౌడ సంఘం కమిటీని గౌడ కులస్తుల సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కారుపోతుల సుమన్ గౌడ్, ఉపాధ్యక్షులు గుండ్ల రామచంద్రు,ప్రధాన కార్యదర్శిగా కదిర అశోక్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా గాడి పెల్లి బుచ్చయ్య,కారుపోతుల విటల్,కారుపోతుల రాకేష్,సుదగాని వెంకట రాములు,రథం ముత్తయ్య,చిర్ర మల్లికార్జున్ సుదగాని రాజు,కొండ సంపత్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుమన్ గౌడ్ మాట్లాడుతూ..గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు,కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును , తిరుమల ప్రవేట్ హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత







ముస్తాబాద్ ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును మరియు తిరుమల ప్రవేట్ హాస్పిటల్ ముస్తాబాద్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రముల ఆవునూరు, నామాపూర్, ముస్తాబాద్, ఆరోగ్య కార్యక్రమాల రికార్డ్స్ లను, రిపోర్టులను మరియు వ్యాక్సినేషన్, వ్యాధిగ్రస్తులకు ఇచ్చే మందులను తనిఖీ చేసినారు. పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సాధించాలని సమీక్షించినారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదాం ను సందర్శన చేసారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, గోదాములో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును సి.సి.టివి ద్వారా తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ సైబర్ నేస్తం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 7:ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సైబర్ క్రైమ్ సంబంధించిన సమస్యల సందేహాలు తెలుసుకొనుటకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారంఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పి ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్లు చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకొనుటకు ఫోన్ నంబర్ 8712658079 కి చేయగలరని తెలిపారు.



## వాజేడు మండలం నుండి ఎటునాగారం మండలానికి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ లను నిలుపుదల చేయుటకు ఎమ్మార్వో గారికి వినతిపత్రం .



వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7. వాజేడు మండల అఖిలపక్ష%శీ% (కాంగ్రెస్,బి.ఆర్.ఎస్, సిపిఎం,) పార్టీలు ఉమ్మడిగా కలిసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. మా మండలంలోని వాజేడు రెవిన్యూ పరిధిలో 2/6, 14/3, 34/2, 2/5,, 1/4.ఇట్టి సర్వే నెంబర్లలో గ్రావెల్ తీసుకొనుటకు తమరు రెవెన్యూ, మైనింగ్ వారు పర్మిషన్ ఇచ్చి ఉన్నారు, కానీ సదురు గుత్తే దారు పైన సూచించిన సర్వే నెంబర్లలో మైనింగ్ చేయకుండా తమరు సూచించిన జియో కోరి ఆర్కే నేటర్స్ పరిధి దాటి అక్రమంగా మా మండలం నుండి ఏటూర్ నాగారం,మండలానికి గ్రావెల్ తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు, కావున సదరు గుత్తేదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. వాజేడు మండల అఖిలపక్ష కమిటీలు. కె వి వి ఎస్ ఎన్ రా జూ,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి. పి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రఘుపతి, టీఏజీఎస్ వాజేడు మండల కార్యదర్శి. జి దేవయ్య ఎమ్మార్వో గారికి వినతి పత్రం ద్వారా సమస్యలు తెలియజేయడం జరిగింది.

## లక్ష్మీదేవి పల్లి మండలం లో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న పంచాయితీ మల్టీపర్పస్ వర్కర్లకి సంపూర్ణ మద్దతు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు. పూల.రవీందర్

కొత్తగూడెంఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవి పల్లి మండలం లో పంచాయతీ కార్మికులు నిర్వహి స్తున్న నిరవధిక సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలిపి, వారిని ఉద్దేశిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ, పంచాయతీ కార్మికులకు అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు భాగస్వామ్యంగా వారి యొక్క జీతభత్యాలు ఆధారపడి ఉంటాయి,కావున వారు చేసే కష్టానికి జీతాన్ని పెంచాల్సింది పోయి వారి జీవితాన్ని కుదించి 9,500 గా చేయడం చాలా దారుణం అని వారి కష్టానికి ఎంత జీతం ఇచ్చిన తక్కువ అని నరేంద్ర మోడీ పంచాయతీ కార్మికుల కాళ్లు కడిగి నెత్తిన పోసుకుంటూ వారికి ఏదో వెలగబడుతున్నట్టు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం,తప్పితే వారు పొట్ట నింపిన పాపాన పోలే మరి ఇదే నా వికసిత్ భారత అంటే అని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం పేదల బడుగు బలహీన వర్గాల పొట్ట కొట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం, అంటే అని ప్రశ్నిస్తూ గత ప్రభుత్వాలు ఈ బడుగు బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేయడం,వలనే వారు ఇప్పుడు ఎక్కడ కూర్చున్నారో గుర్తుంచుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని పేద ప్రజలకు అండగా ఉండాలి తప్పితే పేద ప్రజల పొట్ట కొడితే గత ప్రభుత్వాలకు పట్టిన




గతే మీకు పడుతుందని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా కళ్ళు తెరుచుకుని వారి యొక్క జీతాలు పెంచి వారికి న్యాయం చేయాలని లేదంటే రానున్న కాలంలో వారు చేసే ఉద్యమంలో మాల మహానాడు కూడా సంపూర్ణ మద్దతు వారికి తెలిపి వారితో పాటు కలిసి పోరాటం చేస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్, శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి. రమేష్, మాజీ వార్డ్ నెంబర్ కొప్పరి. నవతన్,టిఆర్ఎస్ నాయకులు పెచ్చట. శ్రీకాంత్ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్

# అమలుతో నిరాహార దీక్షలు విరమణ



గురుమామిడి,ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక):ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తమ రీలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విర మిస్తున్నట్లు కెనాల్ బాధిత రైతులు మంతెన మహేందర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ప్రయోజనం లేని ఎల్ 21 మైనర్ కెనాల్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బాధిత రైతులు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తాత్కాలికంగా విరమిస్తున్నట్లు చెప్పారు. ఈ కెనాల్ తో దళిత, బిసి, సన్న చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ఆనుకొని ప్రధాన రహదారి గుండా ఉన్న, ఎంతో విలువైన వ్యవసాయ భూముల నుండి ఈ కాలువ తీయడానికి సర్వే చేశారని,ఈ కాలువ తీస్తే తాము సర్వస్వం కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్న పరిస్థితిని గమనించి ను కాలువను రద్దు చేయాలని అధికారులను కోరుతున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ యధావిధంగా రిలే నిరాహార దీక్షలు చేపడతామని 31మంది బాధిత రైతులు తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో రైతులు మంతెన మహేందర్,జేరిపోతుల సిద్ధార్థ,మంతెన బాబు,వంతడుపుల వెంకటేష్,వంతడుపుల తిరుపతి,జీల సంపత్ యాదవ్,జీల రవి,మల్లేష్, సంపత్,మహిళా రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎంఎస్ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న జన్మదిన వేడుకలను.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్పనగర్ లోని,మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకన్నను శాలువా, బొకేలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,ముఖ్య అతిధిగా పాల్గొని, ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి,వెంకన్న,అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో,మాజీ %గ్రజ% యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీరహన్మంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, వై,వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, చింతా నాగరాజు, డిష్ నాగేశ్వరరావు, ఎస్.కె, చాంద్ పాషా, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, భూక్యా



గిరిప్రసాద్, హెచ్,మధు, పాకలపాటి రొష్యయ్య చౌదరి, ఎస్.కె, బాషా, మాలోత్ కోటినాయక్, యర్రంశెట్టి మధు, మాజీ ఎంపీటీసీ ,గణేష్, వాసుమల్ల సుందర్ రావు, గంధం యాదగిరి, ఓలపల్లి రాంబాబు, బండి నాగరాజు, గణేష్, శ్రీలత రెడ్డి, అరుణారెడ్డి, పిట్టల రామారావు, ఆవుల మధు, ఖాసీం, బాలస్వామి, జగదీశ్, బాలాజీ దాసు, ధర్మపురి ప్రసాద్, జూపూడి ప్రభాకర్, దేవీలాల్, మురళి నాయక్, యమ్మన మల్లిఖార్జున్, బాసు నాయక్, పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు మాలోత్ సింధు అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) ఉత్తరాఖండ్ డెహ్రాడూన్ లో రేపటి నుండి జరగనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటిల్లో పాల్గొంటున్న మాలోత్ సింధు, కోచ్ మాలోత్ నరేష్ లను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా లు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యులు, న్యూస్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ సభ్యులు ఎండి బాబ్జి పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



కొత్తగూడెం ఆర్ సీ ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని సంజయ్ నగర్ శ్రీ సాయిరాం ఫంక్షన్ హాల్ లో, ఈరోజు తెలంగాణ వాణి రిపోర్టర్ అఫ్జల్ బాయ్ మేనమామ గారైన కూలీలైన్ వాస్తవ్యులు ఆకుల కృష్ణ ఉమాదేవి దంపతుల కుమారుడు ఆకుల అఖిల్ – మహాలక్ష్మి వివాహమహోత్సవానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన,బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, అఫ్జల్ బాయ్ మరియు కుటుంబ సభ్యులు.

## వైద్య సేవలపై రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ ఆరా పిహెచ్సి ని సందర్శన డి హెచ్ రవీంద్ర నాయక్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 7: మండల కేంద్రం ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ బి.రవీంద్ర నాయక్ శుక్రవారంఆకస్మికంగాసందర్శించారు.ఆసుపత్రివిభాగా లనుచూశారు. రిజిస్టర్లు,రికార్డులు,రిపోర్టులు పరిశీలించారు.అన్ని నేషనల్,స్టేట్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై స్థానిక మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ తో కలిసి రివ్యూ నిర్వహించారు.వైద్య సిబ్బందికి తగిన సూచనలిచ్చారు.నిరంతరం రోగులకు అందుబాటులో ఉంటూ తగిన సలహాలు ఇస్తూ చికిత్స చేయాలన్నారు. అంతకుముందు రవీంద్ర నాయక్ కు ఉద్యోగులు సిబ్బంది ఘన స్వాగతం పలికి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ మురళీధర్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ప్రమీల రావు, మెడికల్ ఆఫీసర్ డా.సురేష్,డిస్టిక్ పీవోస్, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 10వ తారీకు నా వాజేడు ఐటిఐ కళాశాలలో అప్రెంటిస్ మేళ



వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7. ములుగు జిల్లా వాజేడు మండలంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 10వ తేదీ నా అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ట్రైనింగ్ ఆఫీసర్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు . ఐటిఐ లో ఉత్తిరులైన వారు తగు దృవీకరణ పత్రాలతో ఈనెల 10వ తేదీన వాజేడు ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు హాజరు కావాలన్నారు. ఈ మేళలో వివిధ ప్రముఖ కంపెనీలు అప్రెంటిస్ మేళ లోపాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గలవారు ఆ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాల కొరకు. 990 81199 79 సెల్ నెంబర్లు సంప్రదించగలరని కోరారు.

## పాల్వంచ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ పూసల విశ్వనాథం గారి కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన వనమా రాఘవేంద్ర.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని పూసల విశ్వనాథం వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో. పాల్వంచ పట్టణపార్టీ అధ్యక్షులు రాజు గౌడ్. దాసరి నాగేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శీలం సమ్మయ్య గౌడు, కొత్తగూడెం మాజీ ఉర్దూ గర్ చైర్మన్ అన్వర్ పాషా, %ఎతీం% పార్టీ మహిళా జిల్లా నాయకురాలు సింధు తపస్వి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధికి మార్గం ఏది?

ప్రభుత్వం తరఫున వకాల్తా పుచ్చుకుని మాట్లాడేవారంతా–అటు కన్సల్టెన్సీ సంస్థల మొదలు ఇటు ఆర్థిక వ్యవహారాల మీద రాసే పత్రికల వరకూ–అందరూ ఇప్పుడు ఒకటే పాట అందుకున్నారు. దిగజారిపోతున్న భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు మళ్ళీ పుంజుకోవాలంటే దేశీయంగా వినిమయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలంటూ వారంతా ఘోషిస్తున్నారు. ఈ బృందంతో తాజాగా ఇప్పుడు రిజర్వు బ్యాంకు కూడా గొంతు కలిపింది. పారిశ్రామికవేత్తల 'వేటాడే జంతు ప్రవృత్తి'ని మళ్ళీ ప్రేరేపించాలంటే తక్షణమే దేశీయ వినిమయాన్ని పెంచాల్సిందేనంటూ తాజా బులెటిన్‌లో ఆర్‌బిఐ పేర్కొంది. వాళ్ళందరూ చెప్తున్నట్టు 2024–25లో మన దేశ ఆర్థిక వృద్ధిరేటు ముందు అనుకున్న 7 శాతం బదులు 0.5 శాతం తగ్గి 6.5 శాతంగా ఉండబోతోందన్నదే వాస్తవమైతే ఇంత ఆందోళన పడిపోవడం దేనికి? 6.5 శాతం వృద్ధి రేటు గనుక ఉండేట్టయితే అదేమీ అంత దిగజారిపోవడం కాదు. అర్జెంటుగా 'వేటాడే జంతు ప్రవృత్తి'ని ప్రేరేపించాల్సిన అగత్యమూ లేదు. ఐనా వాళ్ళంతా ఇంత ఆందోళన పడుతున్నారంటేవాళ్ళు చెప్తున్న జిడిపి లెక్కలన్నీ తప్పుల తడకలన్న మాట. అతి అంచనాలు వేసి మనకు చూపిస్తూ వచ్చారన్నమాట. ఇక ఆర్‌బిఐ మాట్లాడుతున్న 'దేశీయ వినియోగం' అనేది శ్రామిక ప్రజల వినియోగం కాదు. కేవలం పట్టణ మధ్య తరగతి వినియోగం మాత్రమే. ఒకవేళ శ్రామికవర్గ పేదల వినియోగాన్ని పెంచాలని అనుకుంటే అందరికీ వేతనాల స్థాయిని పెంచితే సరిపోతుంది. చట్ట ప్రకారం చెల్లించవలసిన కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయిస్తే చాలు. కాని ఎల్ అండ్ టి చైర్మన్ వారానికి 90 గంటలు పని ఉండేలా పెంచాలని డిమాండ్ చేశాడు. తక్కిన ఏ పరిశ్రమాధిపతీ అతనితో విభేదించలేదు. అతను కోరినదే గనుక అమలైతే అప్పుడు మన ఫ్యాక్టరీలన్నీ జర్మన్ నాజీ నిర్బంధ శిబిరాలుగా మారుతాయి. వాటిలోకి వెళ్ళినవాళ్ళు మళ్ళీ తిరిగి రావడం అంటే శవాలుగానే! ఇళ్ళల్లో భార్యల కళ్ళల్లోకి చూసుకుంటూ కాలాన్ని వృధా చేసేకన్నా ఆ సమయాన్ని డ్యూటీలో వెచ్చించడం మంచిదని ఆ ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యానించాడు! జర్మనీ లోని ఆశ్విజ్ కాన్సెంట్రేషన్ క్యాంప్ దగ్గర "పని చేయడం ద్వారానే స్వేచ్ఛ పొందుతారు" అన్న బోర్డు ఉండేది. ఇతగాడు చెప్పినది చూస్తే ఆ బోర్డు గుర్తుకొస్తోంది. ఏదేమైనా, యజమానులు పని గంటలు పెంచాలంటున్నారే తప్ప వినిమయ శక్తి పెంచుతాం అని, లేదా వేతనాలను పెంచుతాం అని చెప్పడం లేదు. మరి పట్టణ మధ్య తరగతి ప్రజల వినిమయ శక్తిని పెంచడానికి ఏం చేయాలని సూచిస్తున్నారు? ఆహార వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సూచిస్తున్నారు. అలా చేస్తే ఇతర వినిమయ వస్తువుల కొనుగోళ్ళు పెరుగుతాయని అంటున్నారు. ఆహార వస్తువుల ధరల నియంత్రణ చేయవలసిందే. కాని దానివలన పట్టణ మధ్య తరగతి ప్రజల వినియోగం కొత్తగా పెరిగిపోయేది ఎంత? వారి ఆదాయాల్లో ఇప్పుడు ఆహార వస్తువుల కొనుగోలు కోసం ఎంత శాతం ఖర్చు చేస్తున్నారు? శ్రామిక వర్గం అయితే తమ ఆదాయంలో అత్యధిక శాతం ఆహార వస్తువుల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. వాటి ధరలు పెరిగితే వాటి వినియోగం పడిపోతుంది. బడా పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకుల ప్రధాన వినియోగదారులు పట్టణ మధ్యతరగతి ప్రజలు. ఆహార వస్తువుల ధరలను నియంత్రించినంత మాత్రాన ఆ సరుకుల డిమాండ్ పెరిగేది పెద్దగా ఏమీ ఉండదు. వాణిజ్యాన్ని పూర్తిగా సరళతరం చేశాక నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థికవృద్ధి వేగం పుంజుకోవాలంటే ఎగుమతులు పెరిగితేనే సాధ్యపడుతుంది. దేశీయంగా తాత్కాలికంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకున్నప్పుడు అది కూడా వృద్ధికి తోడ్పడవచ్చు. కాని అది నిలకడగా ఉండేది కాదు. ఎగుమతుల మార్కెట్ విస్తరిస్తేనే వృద్ధి వేగం పెరుగుతంది. ఇంతవరకూ ప్రభుత్వం కూడా ఎగుమతులను పెంచడం ద్వారా వృద్ధి జరగాలనే చెప్తూ వస్తోంది. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆ విషయాన్ని వదలిపెట్టి దేశీయ డిమాండ్‌ను పెంచుకోవాలని ఎందుకంటున్నారు? నయా ఉదారవాద వ్యవస్థ పరిధి లోపల వాళ్ళు కోరుతున్నట్టు దేశీయ డిమాండ్‌ను పెంచుకోవడం సాధ్యపడేదేనా? రుణాలను మరింత ఎక్కువ మొత్తంలో అందించడమో, లేక రుణాల మంజూరును మరింత సరళతరం చేయడమో పరిష్కారం కాదు. దాని వలన పట్టణ మధ్య తరగతి కూడా తమ విని యోగాన్ని పెంచు కుంటారని భావించలేము. తాత్కాలికంగా అప్పులు తీసుకుని సరుకులు కొన్నా, ఆ అప్పుల వాయిదాలు కట్టడానికి ఆ వెంటనే ఎక్కువ మొత్తాన్ని ఆదాయం నుంచి కేటాయించాల్సి వస్తుంది. అప్పుడు మళ్ళీ డిమాండ్ పడిపోతుంది. అందుచేత పట్టణ మధ్య తరగతి మరింత ఎక్కువ అప్పు కావాలని కోరుకోరు. ఆహార వస్తువుల ధరలను తగ్గించినా అది కూడా తాత్కాలికంగా వినిమయాన్ని పెంచుతుందే తప్ప వినిమయం నిరంతరాయంగా పెరుగుతూ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు. వినిమయం పెరిగితే అప్పుడు ఆదాయాలు కూడా పెరుగుతాయి. అలా ఆదాయాలు పెరగడం మళ్ళీ వినిమయం పెరగడానికి దారితీస్తుంది. ఇలా వినిమయమూ, ఆదాయాలు ఒకదాని వెంట మరొకటి పెరుగుతూ పోతాయి కదా అని వాదించవచ్చు. కాని ఏ కారణంగానైనా ఒకానొక కాలంలో వినిమయం పడిపోతే అప్పుడు ఆదాయాలు పడిపోవడం కూడా మొదలౌతుంది. ఈ క్రమాన్ని కూడా ఎవరూ ఆపలేరు. అంటే వినిమయాన్ని పెంచడం ద్వారా సాధించే వృద్ధిని పడిపోకుండా నిలబెట్టాలంటే వెలుపలి నుండి ఒక దన్ను ఉండాలి. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా వచ్చే అదనపు ధనాన్ని వినియోగదారులకు అందించగలిగితే అప్పుడు వినిమయం పడిపోకుండా నిలబెట్టడం సాధ్యపడుతుంది. ఇది జరగాలంటే ప్రభుత్వ వ్యయాన్ని ఒక్కసారిగా పెంచాల్సి వుంది. అవసరం అయితే నేరుగా వినియోగదారులకు నగదును కూడా బదిలీ చేయవచ్చు. కాని ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేయాలంటే అందుకోసం అప్పులు చేసైనా ఖర్చు చేయాలి (దాన్నే ద్రవ్య లోటు పెంచడం అని కూడా అంటారు). లేదా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించి అలా సమకూరిన సొమ్మునైనా ఖర్చు చేయాలి. పేదవాళ్ళ మీద పన్నులు విధిస్తే ప్రయోజనం ఉండదు. పేదవారిమీద రూ.100 పన్ను అదనంగా విధిస్తే ఆ మేరకు వారి వినియోగం పడిపోతుంది. ఆ సొమ్మును మళ్ళీ ప్రభుత్వం ఖర్చు చేస్తే మహా అయితే ఆ రూ.100 వరకే పేదలు మళ్ళీ ఖర్చు చేయగలుగుతారు. మొత్తం మీద వినిమయం పెరిగేది ఏమీ ఉండదు. అందుచేత సంపన్నుల మీద అదనపు పన్నులు విధించడమో లేక ద్రవ్యలోటును పెంచడమో ఏదో ఒకటి గాని రెండూ గాని ప్రభుత్వం చేయాలి. కాని నయా ఉదారవాద వ్యవస్థ ఇందుకు అంగీకరించదు. ఎఫ్ఆర్‌బిఎం చట్టం ప్రభుత్వ వ్యయం మీద ఒక పరిమితిని విధించింది. ఇక సంపన్నుల మీద అదనపు పన్నుల విధిస్తే వాళ్ళు తమ పెట్టుబడులను ఈ దేశాన్నుంచి ఇతర దేశాలకు తరలించుకుపోతారు. అప్పుడు వృద్ధి రేటు పెరగకపోగా పడిపోతుంది. దేశాన్ని విడిచిపెట్టి క్షణాల మీద బైటకు జారుకునే పెట్టుబడిలో ద్రవ్య పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కన్నా ముందే ఉంటుంది. దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరీ చిక్కుల్లో పడుతుంది. వ్యవసాయదారుల ఆదాయాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటే అప్పుడు వారి వినిమయం పెరిగి ఆర్థిక వృద్ధి వేగం పెరుగుతుంది.

## మారు పేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసు సమస్యలు

# సింగరేణి యాజమాన్యం పరిష్కరించాలి

### - ప్రభుత్వం ప్రకటించిన హామీని వెంటనే అమలు చేయాలి

### -ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ జిల్లా నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి హెడ్ ఆఫీస్ నందు సింగరేణి సంస్థలో 30 సంవత్సరాలుగా, సర్వీసు పూర్తి చేసి అనారోగ్య కారణాల వలన కార్పొరేట్ మెడికల్ బోర్డు వారిచే మెడికల్ ఇన్వాలిడేట్ అయి, డిపెండెంట్ ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకుంటే మారు పేర్లపై ఉద్యోగం చేసినారని రెండు పేర్లు ఉన్నాయని కారణంతో ఉద్యోగాన్ని నిరాకరించారు,అని 15 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు తమ నిరసనను వ్యక్తం చేశారు. సకాలంలో ఉద్యోగం లేక, ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారమై తమకు న్యాయం జరగాలని ఆవేదన, నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తమ హామీలపై నిలబడకపోగా తమ కష్టాన్ని, నిరంతర పోరాటాన్ని చూసి, అనేక నివేదికలు అందజేసిన స్పందించకపోవడం బాధాకరమని రామగుండం వివిధ ప్రాంతాల నుంచి కొత్తగూడెం వరకు పాదయాత్ర ద్వారా చేరుకుని తమ నిరసనను తెలియజేయడానికి వస్తే అధికారులు లేకపోవడంతో కన్నీరు మున్నీరయ్యారు. కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు నేలపై పడుకుని, తమ రోదనను ప్రచార సాధనాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేసారు. అనంతరం ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అప్పటి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంతో మారుపేర్లతో పని చేపించుకొని, తదుపరి మారుపేరు నేరన్నీ చూపోతూ ఉద్యోగాన్ని నిరాకరించడం సింగరేణి యాజమాన్యానికి తగదని బాధితులతో కలిసి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు విజ్ఞప్తి పత్రాన్ని సింగరేణి ఉన్నత అధికారికి అందజేశారు. గతంలో లక్షల ఉద్యోగ అవకాశాలకు, ఉపాధికీ కేంద్రంగా ఉన్న సింగరేణి నేడు ఉపాధి రూపుమాపుతూ 40వేల కార్మికులకు కుదించడం, ఉపాధిని విస్మరించి కేవలం బొగ్గు ఉత్పత్తి కోసమే పని చేయడం, చిన్న కారణాలతో మరికొందరిని ఇలా బాధ పెట్టడం, కోట్ల రూపాయల ఖర్చు యంత్రాల వాడకంతో విపరీతంగా ఓపెన్ కాస్టు పెంచి, ప్రకృతి నియమాలను ఉల్లంఘిస్తూ, భూగర్భ జలాలను భూస్థాపితం, వ్యవసాయ రంగానికి నీటి కొరతతో కారణమవుతూ, అవసరానికి మించి ఉత్పత్తి చేస్తూ ప్రామాణికత లేకుండా ప్రవర్తిస్తున్న సింగరేణి యాజమాన్య నిర్లక్ష్యాన్ని, నిరంకుశత్వాన్ని వీడి శ్రామిక వర్గాల పట్ల దాతృత్వాన్ని చాటుకోవాలని, ప్రజలందరికీ అందాల్సిన ప్రభుత్వ ఖనిజ లవణాల ఉత్పత్తి ఫలాలను ప్రైవేట్ యాజమాన్యాలకు అప్పగించే కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాలను తీవ్రంగా ఖండిస్తూ, బాధితులకు తక్షణమే న్యాయం జరగాలని, ఆ దిశగా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వీటన్నిటిపై సమగ్ర చర్చలతో పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ కొత్తగూడెం నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ డిమాండ్ చేశారు.

## కొత్తపల్లిలో విద్యార్థులకు

# సైబర్ క్రైమ్ పై షీటీం సిబ్బంది అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏ ఎస్సై కే శ్రీనివాస్ రెడ్డి సైబర్ క్రైమ్ మరియు షీ టీం సిబ్బంది విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది సాయి కిరణ్, శిరీష లు మాట్లాడుతూ సమాజంలోని భారతీయ యువత ఏ రకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. ఎవరైనా సైబర్ ఫ్రాడు కి గురైనట్లయితే కేవలం గంటలోపే 1930 కి కాల్ చేసినట్లయితే నష్టం జరగకుండా జరిగిన నష్టాన్ని తిరిగి రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. విద్యార్థులు ఆన్లైన్ బెట్టింగులు, ఆన్లైన్ గేమ్ లకు పాల్పడి మోసపోవద్దని కోరారు. మహిళలు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉన్న పక్షంలో తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అత్యవసర పరిస్థితులలో సమస్య ఎదురైతే షీ టీం నెంబర్ 8712656425 కు కాల్ చేయాలని పేర్కొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతి నిధులకు వరవృక్షం

### - సమాచార హక్కు 2005 చట్ట ప్రకారం సమాచారం అడగగా తప్పుల తడకగా. చూపిస్తున్నారు.-రికార్డ్ వెరిఫికేషన్ చేయగా అంతా అధికారుల నిర్లక్ష్యమే కనపడుతుంది



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక): కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో చేసినటువంటి అభివృద్ధి పనుల వివరాలు సంబంధిత అధికారులను అడగగా వారు 8 నెలలు టైం తీసుకుని ఇదిగో ఇస్తాం, అదిగో ఇస్తామంటూ పక్కకు జరుపుకుంటూ వచ్చారే తప్ప పక్కా సమాచారం ఇవ్వలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, బానోత్ దుర్గాప్రసాద్, అధికారుల చుట్టూ ప్రదర్శనలు చేయగా ఒకరోజు రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోండి అంటూ నోటి మాటగా చెప్పారు సంబంధిత అధికారులు నేను కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలోకి,వెళ్లి మొదటిసారి వెరిఫికేషన్ చేయగా అంతా తప్పులు తప్పులుగా కొన్ని వాటికి బిల్లులు లేకుండా పేరు లేకుండా పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు చెయ్యకపోయినా చేసినట్లుగా చెప్పి లక్షల డబ్బులు కాజేశారు గత ఐదు సంవత్సరాల నుండి బ్లీచింగ్ పౌడర్ చల్లలేదు సైడ్ డ్రైనేజీ కూడికలు తీయలేదు పిచ్చి మొక్కలు తొలగించలేదు మొక్కలు నాటలేదు వాటికి నీరు పోయలేదు అయినా కానీ అవి పనులు చేశామంటూ లక్షల డబ్బులు బిల్లులు చేసుకొని ఉన్నటువంటి పరిస్థితి కనపడగా నేను ఆ రోజే అధికారులను ప్రశ్నించగా సంబంధిత అధికారి నాకు ఏమీ తెలియదు నేను కొత్తగా వచ్చాను అంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు మరలా ఒక రోజు రండి పూర్తి సమాచారం అందిస్తామంటూ తెలపగా నాడు నేను మరలా వెళ్లి రికార్డులు వెరిఫికేషన్ చేయగా అవి కూడా మొత్తం తప్పుల తడాఖా ఉంది ఒక్క బిల్లు కూడా లేనటువంటి పరిస్థితి అదే విధంగా ఓచర్ల కూడా లేనటువంటి పరిస్థితి ఎంబి బిల్స్ కూడా మెయింటైన్ చేయనటువంటి పరిస్థితి పంచాయతీ కార్యాలయంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మరి అమాయకమైన గిరిజనులు,నివసించేటటువంటి కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో ఎన్నో లక్షల పెట్టి అభివృద్ధి పనులు చేశామంటూ చెప్పుకొచ్చారు అలాంటి అభివృద్ధి పనుల వివరాలు అడిగితే చెప్పనటువంటి పరిస్థితి కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉందని ఆయన అన్నారు,ఏది ఏమైనా ఈ తప్పుల వివరాలన్నిటినీ గౌరవ కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి నిర్లక్ష్యం వహించినటువంటి సంబంధిత అధికారులపై అదేవిధంగా మాజీ ప్రజాప్రతినిధులపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని, కోరుతానని ఆయన తెలియపరిచారు,అక్కడ కూడా న్యాయం జరగకుంటే గౌరవ కోర్టు దాకా వెళ్లి నిర్లక్ష్యం వహించినటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని, కోరతారని వారు తెలియజేశారు.

# నవోదయ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:జవహర్ నవోదయ విద్యాలయం వచ్చే విద్యా సంవత్సరానికి 9 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ నవోదయ విద్యాలయం లో 9వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి రేపు ( 8-2-2025) జరుగనున్న ఎంట్రెన్స్ పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇంటర్మీడియట్ కోర్సుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు, తొమ్మిదవ తరగతి కోర్సుకు ఉదయం గం.11-15 నుండి గం.1-45 నీ. వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ ఎంట్రెన్స్ నిర్వహణకు 14 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, 13 కేంద్రాలు కామారెడ్డి లో, ఒక కేంద్రం నిజాం సాగర్ లో ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఇందుకు 9వ తరగతి పరీక్షకు 1739 మంది, ఇంటర్మీడియట్ కు 2103 మంది విద్యార్థులకు హాజరు కానున్నారని తెలిపారు. ఆయా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కేంద్రాల వద్ద 144 ( 163BNS) సెక్షన్ విధించాలని, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బందిని అవసరమైన మందులతో నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ని ఆదేశించారు. ఆయా కేంద్రాల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు తెలిపారు. పరీక్ష సమయంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.చంద్ర శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ జనార్ధన్, కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెనకబడిన వర్గాల నుండి ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన డిఎస్పీ



ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక) కరీంనగర్ పట్టణం:పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా విఆర్ఎస్ డిఎస్పి మధనం గంగాధర్ కరీంనగర్ లో భారీ సంఖ్యలో మద్దతుదారులు పట్టభద్రులు తరలిరాగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి గంగాధర్ మాట్లాడుతూ నిరుద్యోగుల పట్టభద్రుల గొంతు శాసనమండలిలో వినిపిస్తానని తన గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు. మధనం గంగాధర్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తన గెలుపుకు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నుండి మధనం గంగాధర్ మద్దతు దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



కుకునూరుపల్లి, ఫిబ్రవరి 07,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ తూమ్ మహేందర్ గృహప్రవేశ వేడుకల్లో శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియచేసారు. నర్సారెడ్డినీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కొంతం కర్ణాకర్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూమ్ శ్రీకాంత్ రెడ్డి, కోల ఉపేందర్, రెడ్డమైన రవీందర్,తాడూరి రమేష్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలి

### - సిద్దిపేట రూరల్ ఏడి శ్రీనివాస్

సిద్దిపేట/ చిన్నకోడూరు, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక): మండల పరిధిలోని విట్లాపూర్ సబ్స్టేషన్ లో శనివారం 33 కేవీ లైన్ కు అంతరాయం జరుగుతుందని రూరల్ ఏడి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న రైల్వే లైన్ పనుల్లో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు, చేయడంతో పాటు లైన్ నిర్మిస్తున్నామన్నారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విట్టలపూర్ , రంగాయిపల్లీ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. గ్రామాల్లోని రైతులు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగల వేణిలో ఆకస్మిక తనిఖీ



పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలో, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. ప్రమీల రావు, హెచ్ ఈ. గీత లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తీగలవేణి నీ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా లేబర్ రూమ్, ఐ ఎల్ ఆర్ ను పరిశీలించారు. తదానంతరం అన్ని జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఓర రాంబాబు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి ఆకస్మిక తనిఖీలు

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు అలాగే రిసెప్షన్ సందర్శించి పలు రికార్డుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైలులో దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఆయన వెంట రైల్వే సిఐ ఏ. శ్రీనివాస్, ఎస్సై సాయి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# సాయి ఎక్స్ లెంట్ స్కూల్ లో యోగా శిక్షణ





కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):జూలూరుపాడు పాపకొల్లు రోడ్ లోగల సాయి ఎక్స్ లెంట్ స్కూల్ నందు శుక్రవారం ఆయుష్ వారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ యోగ ట్రైనర్ ప్రమీల మాట్లాడుతూ పిల్లలు మరియు పెద్దలు ప్రతిరోజు యోగా చేయడం వల్ల మెరుగైన ఏకాగ్రత ఏర్పడుతుందని అన్నారు. ధ్యానం వలన మానసిక ఒత్తిడి తగ్గటంతో పాటు ప్రశాంతంగా ఉండడానికి సహాయ పడుతుందని తెలిపారు. అదే విధంగా మానసిక దృఢత్వానికి, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా రోజువారి యోగా వలన మెదడు పనితీరు మెరుగుపడుతుందని, రక్త రక్తపోటు తగ్గటం, ఊపిరితిత్తులు సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. యోగా మానసిక ఆందోళనను తగ్గించడంతోపాటు దీర్ఘకాలిక వెన్నునొప్పిని తగ్గిస్తుందని, మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెరను తగ్గిస్తుందని తెలిపారు. బరువు తగ్గడం, గుండెజబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేటి తరానికి యోగా ఎంతో అవసరం అన్నారు. యాంత్రిక జీవితంలాగా ప్రతి విద్యార్థిపై చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తూ వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, దీంతో చిన్నతనం నుంచే గ్యాస్ ట్రబుల్, అనారోగ్య సమస్యలకు ఎక్కువ గురవుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని యోగా కార్యక్రమాలు సాయి ఎక్స్ లెంట్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీని ఆదరించండి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7:జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీని ప్రజలు ఆదరించి పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలిపించాలని కోరారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా అవకాశం ఉన్నచోట్ల సర్పంచ్ స్థానాల్లో, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల్లో సిపిఎం పోటీ ఉంటుందని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం ను ప్రజలు గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లాలో పేద, మధ్యతర గతి ప్రజలకు , కార్మికులకు, రైతు కూలీలకు రైతులకు భూమి పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని , పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా యువతకు ఉపాధి కల్పించాలని అనేక సమ స్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించామని గుర్తు చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం ని గెలిపించాల్సిన అవసరం పేద మధ్యతరగతి ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, రైతాంగానికి ఉన్నదని అన్నారు. రాను ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల్లో సిపిఎం పార్టీని గెలిపించడానికి కార్యకర్తలు సైతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మోతిరం నాయక్ , కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు ముదం అరుణ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి ల పేరుతో ఘరానా మోసం

## 20 కోట్ల రూపాయలతో పారిపోయిన. హనుమంతు వెంకటరమణ



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని బూడిద గడ్డ ప్రాంతంలో నివసిస్తూ తాటిపల్లి అపార్ట్మెంట్స్ కు చెందిన, హనుమంతు వెంకటరమణ( దిశ పేపర్ టౌన్ రిపోర్టర్ ) చీటీల పేరుతో పేద మధ్య తరగతి ప్రజలను మోసం, చేసి 20 కోట్ల రూపాయలతో,ఫ్యామిలీతో పారిపోయినాడు,వీడి వలన వందల కుటుంబాలు రోడ్డున పడ్డాయి, ఇంత భారీ స్కాం జరిగినా బాధిత కుటుంబాలకి ఎలాంటి న్యాయం జరగట్లేదు,వీడు ప్రముఖ దినపత్రిక దిశ టౌన్ రిపోర్టర్, కావడం వలన మీడియా చానల్స్ లలో వీడి పేరు రా కుండా చూసుకుంటున్నాడు,ఇప్పటివరకు ఏ ఛానల్ కూడా వీడి కోసం లైవ్ టెలికాస్ట్ చేయలేదు, విడి పారిపోయి 16 రోజులు అవుతున్న ఇప్పటివరకు పట్టించుకున్న నాధుడే లేదు, వీడి ఆచూకీ చెప్పినవారికి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలోనూ లేదా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించ గలరు, వాడిని పట్టించిన వారికి తగు బహుమతి కూడా ఇవ్వబడును, ( 12 లక్షల క్యాష్ ప్రైస్ ) వాడిని పట్టించి వందల కుటుంబాలకు మేలు చేసిన వారవుతారు. దయచేసి ఈ మెసేజ్ ని ఈ ఫోటోని అన్ని వాట్సప్ గ్రూపులకు షేర్ చేయండి, వాడు పేపర్ రిపోర్టర్ కావటం వల్ల అనేక రకాల బెదిరింపు చర్యలకు పాల్పడి కూడా డబ్బులు వసూలు చేశాడు.

# బేగంపేటలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

## - ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 07 :రాజపేట మండలం బేగంపేట గ్రామంలో మహిళ యువతకు టైలరింగ్ నేర్చుకోవడానికి కుట్టు శిక్షణ కేంద్రం శుక్రవారం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఆరుట్ల కమలాదేవి కోడలు సుశీ లమ్మ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా యువతులు ఈ కుట్టు శిక్షణ కేంద్రం నేర్చుకుని సక్రమమైన పద్ధతిలో ఉపయోగించుకుంటే స్వామి రామానంద ట్రస్టు ద్వారా శిక్షణ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామంలోని వృద్ధులకు ఆసరాగా చేతి కర్రలకు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ ఆరుట్ల రామచంద్రారెడ్డి తో పని చేసిన చరిత్ర బేగంపేట గ్రామానికి ఉన్నదని అన్నారు. ఆనాడు భూ పంపకం చేయడంలో వ్యక్తీ తొలగించడంలో బద్దం నరసింహారెడ్డి మూల బాలయ్య బలిజ వీరయ్య జిట్ట రామచంద్రారెడ్డి చిగురుల మల్లయ్య వీరందరూ ఆరుట్ల రామచంద్రారెడ్డి స్థలంలో పనిచేసినటువంటి చరిత్ర ఈ గ్రామానికి ఉన్నదని అన్నారుఇటువంటి సేవా దృక్పథం ఉన్నందుకు ఆరుట్ల ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఈ గ్రామ కార్యదర్శి మూల హరినాథ్ బాబుపేట వెంకటయ్య మూల పోచయ్య వెంకటయ్య రైతు సంఘం మండల నాయకుడు ఉగ్గు కరుణాకరు పాల్గొని గ్రామస్తుల తోటి నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ సుశీలమ్మ ని సన్మానించారు. అనంతరం జంగం పగడాల శివప్రసాద్ వైద్య కార్యక్రమంలో పాల్గొని ఇంట్లో భోజన సదుపాయం కల్పించి భాగస్తులై గ్రామా నికి సేవ చేసినందుకు సుశీలమ్మ కి సన్మానం చేసారు. జంగం శ్రీశైలం శివప్రసాద్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేశంలోనే చారిత్రకాత్మక నిర్ణయం కులగణన స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్

## - బిజెపి బిఆర్ఎస్ పార్టీలు అంకెల గారడి చేస్తున్నాయి -ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 6 (తెలంగాణ పత్రిక ): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, విద్య, ఆర్థిక , ఉపాధి , రాజకీయ కులగణన దేశంలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయం అని , బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేయటం ఆనందదాయకమని, సర్వే నివేదికను పూర్తి చట్టబద్ధత కల్పించాలని కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి అమల్లోకి తెచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు . బీసీ లందరికీ సమాజంలో సముచితమైన స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిన ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు . దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో బీసీలు కుల గణన చేయాలని ప్రభుత్వాలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించలేదని , రాహుల్ గాంధీ చూసిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి దేశానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు . రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలతో పాటు ,మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు . విద్యా , ఉపాధి , రాజకీయాలు అనే తేడా లేకుండా అన్ని రంగాలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ల ను స్వాగతిస్తున్నామని ఆయన అంటూ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు . ఓబీసీ జిల్లా కార్యదర్శి సాయి , కొత్తగూడెం ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్ , నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్ , యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉస్మాన్ , పాల్వంచ మండల అధ్యక్షులు కట్టా సోమయ్య , జూలూరుపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ , చంద్రుగొండ మండల అధ్యక్షులు వై. శివ , ఓబీసీ నాయకులు మెంతులు కృష్ణ , ఓరు గంటి శీను , బీరెల్లి భద్రం , సంగు యాలాద్రి , దావతు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష అమానుషం

## -రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక): 78 ఏళ్ళ స్వాతంత్ర్య పాలనలో కుల వివక్ష కొనసాగడం అమానుషమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సతీమణి అమ్మ రమాబాయి 127వ జయంతిని సిద్దిపేట ఉపాధ్యాయు భవన్ లో సామాజిక, ప్రజా సంఘాల అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రమాబాయి చిత్ర పటానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ళవుతున్న నేటికి దేశంలో కుల దురంహాకార హత్యలు జరగడం క్షమించరానిదన్నారు. నగరంలో దళితులకు ఇంటి అద్దె ఇవ్వకుండా ఇప్పటికీ కుల వివక్ష పాటిస్తున్నారన్నారు. అంబేద్కర్ రమాబాయి లు కొవ్వొత్తిలాగ కరిగిపోయి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు నింపారన్నారు. తన పిల్లలు అనారో గ్యాలకు గురై మరణిస్తున్న కూడా తల్లి రమాబాయి అంబేద్కర్ చదువులకు డబ్బులు ఇచ్చి అంబేద్కర్ ను మహోన్నతంగా నిలబెట్టిన మహాత్యాగి రమాబాయి అని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నేత ఆస లక్ష్మణ్, డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, కవి గాయకులు భీమ సేన, సామాజిక వేత్త పొచబోయిన శ్రీహరి యాదవ్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, మాలమహానాడు నాయకులు పోతుల మోహన్, ఆస బాబు, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటి పిహెచ్డి స్కాలర్ డాక్టర్ నర్సింలు, జర్నలిస్టు పోతరాజు శంకర్,రాజయ్య,ఎల్లయ్య, రాజు, రాధాకృష్ణ ,రాము తదితరులు పాల్గొన్నారు.

# అగ్గి తెగులుకి నివారణ చర్యలు చేపట్టాలి



సారంగాపూర్– ప్రతినిధి, ఫిబ్రవరి 7, (తెలంగాణ పత్రిక):సారంగాపూర్ మండలంలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడీ వ్యవసాయ పొలాలను పరిశీలించారు. శుక్రవారం పంట పొలాలలు పరిశీలించి పలు సూచనలు చేశారు. నవంబర్ 15 కంటే ముందు నారుమడి వేసుకోవడం వల్ల వాతావరణంలో మార్పుల వలన ఇలా జరిగిందని, ప్రస్తుతం మూడో దఫా ఎకరానికి ఒక బస్తా చొప్పున యూరియాతో పాటుగా ఎకరానికి 25 కిలోల పొటాష్ కూడా వేసుకోవాలని సూచించారు. పొలంలో అగ్గి తెగులు గమనించడం జరిగింది. ఈ దశలో అగ్గి తెగులు నివారించకపోతే మెడ విరుపు తెగులుగా మారి, పూర్తి కంకి విరిగిపోయి, పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లె అవకాశం ఉంది. రైతులందరూ ముందస్తుగా అగ్గి తెగులుకి నివారణ చర్యలు అయిన ఐసోప్రోథయోలిన్ 300 ఎంఎల్ లేదా కాసుగామైసిన్ 500 ఎంఎల్ లేదా టేబ్యు కొనజోల్ ం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 80 గ్రాములు లేదా అజోక్సి స్ట్రోబిన్ ప్లస్ డైఫనో కొనజోల్ 200 ఎంఎల్ లేదా ట్రోఫికోనజోల్ ం ట్రై సైక్లజోల్ 280 ఎంఎల్ లను ఎకరానికి పిచికారి చేయాలని, సూచించారు. మొగిపురుగు, ఆకుచుట్ట పురుగును కూడా గమనించడం జరిగింది. దీని నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60 ఎంఎల్ పిచికారి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి ఏ.ఈ.ఓ వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం కొండాయిల్ పల్లె గ్రామానికి చెందిన ఎద్దు కళ్యాణి – హరి మోహన్ దంపతుల కుమారులు ఎద్దు సాయికిరణ్ రిత్విక్ ల పంచె కట్టించుట ఫంక్షన్ కి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై చిన్నారు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామ్ చందర్ రెడ్డి నల్లబెల్లి మండల అధ్యక్షులు తడక వినయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఖానాపూర్ మండలాధ్యక్షులు రాధారపు అశోక్,బీజేపీ మండల నాయకులు గుర్రపు నరేష్,గుగులోత్ తిరుపతి,సుధాగాని ప్రమోద్,బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్,యువ మోర్చా జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు,నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, పల్లకొండ శ్రీనివాస్,కార్తీక్, బన్నీ, అశోక్, భారతీయ జనతా పార్టీ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలను తొలగించాలన్న ఉప్పల్ జిహెచ్ఎంసి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక )పాఠశాల విద్యార్థులకు, పాదచారులకు అసౌకర్యం కలిగించే విధంగా ఫుట్‌పాత్/రోడ్డుపై శాశ్వతంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని జీహెచ్ఎంసీ ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు దుకాణాల యజమానులు, వీధి వ్యాపారులకు తెలియజేస్తున్నారు. జీహెచ్ఎంసీ ఉప్పల్‌లో రోడ్డు ఆక్రమణలపై అన్ని శాఖల సమన్వయంతో మరికొన్ని రోజుల్లో ప్రత్యేక డ్రైవర్లను నియమించనున్నారు.

# మహేందర్ అన్న.. బాగున్నావా కేటీఆర్...

## కేకేను ఆప్యాయంగా పలకరించి అలింగణం చేసుకున్న కేటీఆర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గణపతి ధ్వజయుక్త శ్రీ మహాకాళి అమ్మవారి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు అదే సమయంలో కేకే మహేందర్రెడ్డి వెదురుపడగా దాంతో ఇద్దరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఒకరినొకరు

అలింగనం చేసుకున్నారు నిత్యం ఒకరినొకరు విమర్శించుకునే వీరు ఆప్యాయం గా పలకరించుకొని ఇద్దరూ చేతిలో చేయి వేసుకొని అలింగణం చేసుకున్న సంఘటన అక్కడున్న వారందరిని ఒక్కసా రిగా ఆశ్చర్యానికి గురిచేసాయి కానీ రాజకీయాలకు దేవాలయాలు వేదిక కాదని వీరిద్దరూ చూస్తే అర్థమవుతుంది అక్కడున్నవారు మాట్లాడుకున్నారు

# జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం



07 ఫిబ్రవరి కొత్తగూడెం తెలంగాణ దినపత్రిక : ఈ రోజు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలోఈ రోజు PCPNDT జిల్లా అడ్వైసరి కమిటీ సమావేశము జరిగినది. ప్రతి స్కాన్ సెంటరులో ప్రతి నెల 10 ఫార్మ్–F ఆడిట్ నిర్వహించాలని, అదే విధంగా క్షేత్రస్థాయిలో హెల్త్ ఎద్యుకేటర్ల ద్వారా ఆడిట్ నిర్వహించాలని DMHO కోరారు. జిల్లా స్థాయిలోఒక వర్క్ షాప్ నిర్వహించాలని మరియు వాల్ పెయింట్లు చేయించాలనిపేర్కొన్నారు. ఆశాలు అందరిక PCPNDT ఆక్ట్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీసమావేశములోసెక్స్ రేషియో, అబార్షన్ రేటుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో DMHO Dr.L భాస్కర్, ఫైజ్ మొహిఉద్దిన్, Dy.DEMO, DPRO అస్గర్ హుస్సేన్, అనుష లక్ష్మి, Dr. కోర శ్రీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాకదికారి భద్రాద్రి కొత్తగుడెం జిల్లా.. వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలోఈ రోజు PCPNDT జిల్లా అడ్వైసరి కమిటీ సమావేశము జరిగినది. ప్రతి స్కాన్ సెంటరులో ప్రతి నెల 10 ఫార్మ్–F ఆడిట్ నిర్వహించాలని, అదే విధంగా క్షేత్రస్థాయిలో హెల్త్ ఎద్యుకేటర్ల ద్వారా ఆడిట్ నిర్వహించాలని DMHO గారు కోరారు. జిల్లా స్థాయిలోఒక వర్క్ షాప్ నిర్వహించాలని మరియు వాల్ పెయింట్లు చేయించాలనిపేర్కొన్నారు. ఆశాలు అందరికి PCPNDT ఆక్ట్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీసమావేశములోసెక్స్ రేషియో, అబార్షన్ రేటుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలోDMHO డాక్టర్లు . భాస్కర్, ఫైజ్ మొహిఉద్దిన్, Dy.DEMO డీపీరోఓ అస్గర్ హుస్సేన్, డాక్టర్ అనుష లక్ష్మి, డాక్టర్ . కోర శ్రీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ విలేకరి కొండ్లే కృష్ణయ్య జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, జర్నలిస్టులు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07:సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ విలేకరి,ఆర్యవైశ్య సంఘం ప్రముఖ నాయకులు, నీలగిరి వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కొండ్లే కృష్ణయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు,కృష్ణయ్య స్నేహితులు భారీ కేక్ ను కట్ చేసి శాలువాలు పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ నమ్ముకున్న వృత్తికి న్యాయం చేస్తూ జీవితంలో ముందుకు సాగుతున్న కృష్ణయ్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో తుల తుగాలని ఆకాంక్షించారు. నిజాలను నిర్భయంగా వెల్లడిస్తూ వాస్తవాలను ప్రజలకు అందించడంలో కృష్ణయ్య ముందుండాలని అందరి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మడూరి బ్రహ్మచారి, బంటు కృష్ణ,కొండ శ్రీనివాస్ రావు, కందుల నాగరాజు,దేవరగట్ల సతీష్,మామిడి శ్రవణ్ కుమార్,మామిడి శంకర్,పడిసిరి వెంకట్ లతో కృష్ణయ్య స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెసిఆర్ అసమర్ధ పాలన వలన

# తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్ప చేసింది

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7 :సూర్యాపేట లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ముందుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చెప్పారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా నాశనం చేశారని ఆరోపించారు. కెసిఆర్ అసమర్ధ పాలన వలన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంలో అనేక హామిలను అమలు చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేసి ప్రజా రంజకంగా ప్రజా పాలన నడుస్తుందన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో 55 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. కులగణను, ఆర్థిక సామాజిక సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు. బిసిల జనాభాను, వారి ఆర్థిక స్థితిగతులను సర్వే చేయడం ద్వారా వారికి రాజ్యాంగ ఫలాలు అందడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ముందడుగు వేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణన, ఆర్థిక సర్వేను చేపట్టి, సంక్షేమ ఫలాలు, అభివృద్ధి అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా పనిచేస్తుందని వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను ప్రారంభించిందని ఆయన అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు ప్రారంభించారని వివరించారు. ఎకరం పొలం వున్న రైతులకు రైతు భరోసా డబ్బులు వారి బ్యాంకు ఖాతాలలో జమ అయినాయని చెప్పారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి పాలన చేతకాదని విమర్శలు చేయడాన్ని రమేష్ రెడ్డి తప్పుపట్టారు. బీ ఆర్ఎస్ వారి పాలనలో నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయినారని ధ్వజమెత్తారు. ఏనాడు సచివాలయానికి నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కెసిఆర్ ఏనాడు అధికారులతో గాని మంత్రులతో గాని సమీక్ష చేయలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కి 135 ఏళ్ల చరిత్ర వుందని, జగదీష్ రెడ్డి తండ్రి కి, తాతకు కాంగ్రెస్ పాలన తెలుసని అన్నారు. దేశంలో సంస్కరణలు తీసుకుని వచ్చింది ఇందిరాగాంధీ అని, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కాంగ్రెస్ నాయకులని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, నరేడ్ల సోమయ్య, ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో అనంతరావుపల్లిలో

# దళిత యువరైతు ఆత్మహత్య..!



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 07, (తెలంగాణ పత్రిక):ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉన్నకొద్ది భూమిలో పంటసరిగా పండక, తెచ్చిన అప్పులు పెరిగిపోయి ఇచ్చిన వారికి ఏమిచెప్పాలో తెలియక, నిత్యం మానసికంగా కుమిలిపోతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తన వ్యవసాయ భూమివద్ద చెట్టుకు ఊరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో జరిగింది. మృతుడు దార నాగరాజు(38)కు ఇద్దరు కొడుకులు పవణ్ కల్యాణ్(15), రాజు(12), భార్య రాజమణి (34)తో పాటు వృద్ధ తల్లి పెంటవ్వ(75) ఉన్నారు. తనకున్న 30 గుంటల వ్యవసాయ భూమిలో పంటవేయటం వలన అప్పులు అధికమైతే సగం భూమిని అమ్మినా అప్పులు తీరే పరిస్థితి కానరాక పోవడంతో ఉన్న ఇద్దరు పిల్లల చదువులు ఎట్లా అనుకుంటూ ఇళ్ళులేకపోతే ఈ మధ్యనే కొత్త ఇళ్ళు కట్టుకున్నాడు. ఆ ఇళ్ళుకు ప్రభుత్వ పరంగా ఎటువంటి సహాయం అందలేదు. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు ఈ అప్పు ఉన్న అప్పుకు మరింతతోడై అధిక అప్పు కావడంతో ఉన్న భూమిలో వ్యవసాయం చేసు కుంటూ గజ్వేల్‌లో అడ్డాకూలీగా మారాడు. కానీ రెక్కల కష్టం మీద కుటుంబం నడవటం తలకు మించి న బారమైంది. ఇకఅప్పులు తీర్చేమార్గం కనుచూపు మేరలో కుడా కనిపించకపోవ డంతో ఏమిచేయాలో తెలువక మనసులో కొండంత బాధను దిగమింగు కుంటూ అందరు నిద్రపోతున్న సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఊరేసుకొని తనవు చాలించాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరిగొండ స్వామి విజ్ఞప్తి చేశారు.

## నాణ్యమైన వస్తువులను విక్రయించి

# వినియోగదారుల మన్ననలను పొందాలి

## పేటలో శ్రీ శ్రీనివాస ఫర్నిచర్ ను ప్రారంభించిన ఆంధ్రప్రభ జనరల్ మేనేజర్ పసునూరి భాస్కర్, ప్రముఖ వైద్యులు యర్రంశెట్టి నంద కిశోర్





సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07:ప్రతి ఇంట్లో నిత్యం ఉపయోగంలో ఉండే ఫర్నిచర్ వస్తువులను నాణ్యమైనవి విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రభ దినపత్రిక జనరల్ మేనేజర్ పసునూరి భాస్కర్, హైదరాబాద్ గమన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ యర్రంశెట్టి నందకిషోర్ లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీనివాస ఫర్నిచర్ దుకాణాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. శ్రీ శ్రీనివాస ఫర్నిచర్ దుకాణంలో లభించే అత్యాధునిక ఫర్ని చర్ ను పట్టణ ప్రజలు వీక్షించి దుకాణ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దుకాణ నిర్వాహకులు రంగ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రముఖంగా నీల్ కమల్ కంపెనీతో పాటు ఇతర కంపెనీలకు చెందిన అన్ని రకాల ఫర్నిచర్ వస్తువులు తమ వద్ద లభిస్తాయన్నారు. ప్రారంభం సందర్భంగా ఫర్నిచర్ వస్తువులపై 20 శాతం డిస్కౌంట్ ఇవ్వడంతో పాటు ప్రతి కొనుగోలుపై పిల్లోస్ ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారుపసునూరి రమేష్, రంగా రవితేజఉన్నారు.

# మెదక్ జిల్లా లో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం

## బిజెపి పార్టీకి కార్యకర్తలే సైనికులు వారికి అండగా ఉంటా

### - నర్సాపూర్ అడవిలో డంపు యాడ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఉద్యమం చేస్తాం-

### బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు వాల్టాస్ రాధా మల్లేష్ గౌడ్



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 07 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లాలోని బిజెపి పార్టీని బలోపేతం చేస్తూ. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని మెదక్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు వాల్టాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు శుక్రవారం మాసాయిపేటలో విలేకరులతో మాట్లాడారు బిఆర్ఎస్ పది ఎళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకుందని మండిపడ్డారు దొరలపాలనలో నలిగిపోయినప్రజలకు మాయమాటలుచెప్పి అధికారంలోకి వచ్చినకాంగ్రెస్ పార్టీ ఆరంభంలోనే సూరంభం అన్నట్లుగా ప్రజాసమస్యలను గాలివదిలేసి ప్రభుత్వ పథకాలను విస్మరించి ప్రజలను నట్టేట ముంచిందన న్నారుప్రజా సమస్యలుతీర్చడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు దొందుదొందేఅన్నారు. బిఆర్ఎస్ పాలనలోదళిత బిసి బందులు ఇతరపథకాలు తమ కార్యకర్తలకు ఒకే గ్రామానికి అప్పగించి చేతులు దులుపుకుందని అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందని ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందజేయకుండా ఒకే గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంచుకొని అనరుగులకు తమ పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు అందజేయడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రెండు ప్రభుత్వాల పనితీరును ఒకేలాగా ఉన్నాయని పాత సీసాలో కొత్త సారాలగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు మెతుకు సీమలాగా పేరున్న మెదక్ జిల్లాను కాలుష్య జిల్లాగా మార్చేందుకు రేవంత్ సర్కార్ పని కట్టుకొని జిల్లాలోనినర్సాపూర్ అటవీ ప్రాంతంలోహైదరాబాదులోని వ్యర్థ పదార్థాలను తీసుకువచ్చి డంపు యాడు ఏర్పాటు చేయడం సరైనది కాదని ఈ ఏర్పాటును బిజెపి పార్టీపక్షానవ్యతిరేకిస్తున్నామని డంపు యాడు ఏర్పాటు చేయకుండా నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ పక్షాన అత్యధికంగా సర్పంచులను ఎంపిటిసిలనుగెలిపించుకుం టామని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్టాస్ మల్లేష్ గౌడ్ అన్నారు

## కర్వీరాల గ్రామంలో ప్రత్యేక పూజలు

# నిర్వహించిన ధ్వజస్తంభ దాతలు సంకినేని బ్రదర్స్



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : ఫిబ్ర వరి 7:తుంగతుర్తి మండలం: కర్వీరాల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి సపరివార సమేత విగ్రహ, ధ్వజస్థంభ, శ్రీశ్రీశ్రీ గ్రామ దేవత నాభిశిల (బొడ్రాయి, మరియు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల ప్రతిష్టా మహోత్సవానికి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి ధ్వజస్థంభ దాతలు గా సహకరించిన సంకినేని బ్రదర్స్ ఈ రోజు ద్వజస్థంభ ప్రతిష్టాపనకి బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించిన సందర్భంగా వారికి ప్రత్యేక స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆలయ అర్చకులు వారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, వెలుగు సైదులు, యాటకారి సైదులు, వెంకన్న, కర్ణాకర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు . తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ముగిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు



కొత్తగూడెం ప్రతినిధి 07ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక )భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు స్థానిక పాల్వంచ పట్టణ కేంద్రంలో రెండు రోజుల పాటు సాగిన ఈ మహాసభలు విద్యార్థులలో చైతన్య వాతావరణాన్ని నింపాయి. స్వాతంత్ర్యం , ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై సైద్ధాంతికంగా సుధీర్ఘ చర్చలు జరిపి విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి ఖమ్మ జిల్లాలో అలాగే జిల్లాలు విడిపోయిన తరువాత కూడా ప్రభుత్వ విద్యారంగ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనేక పోరాటాలను చేయడంలో ఎస్ఎఫ్ఐ ముందంజలో ఉంది. ఈ మహాసభలో ప్రతినిధులు విద్యారంగ సమస్యలపైన అనేక తీర్మానాలను రూపొందించారు. మహాసభల అనంతరం అధ్యక్ష , కార్యదర్శులుగా మందా. నాగకృష్ణ , భయ్య. అభిమన్యు ని ఎన్నుకోవడం జరిగింది. 7మంది ఆఫీస్ బేరర్లతో మొత్తం 21 మంది జిల్లా కమిటీ ఎన్నిక అవ్వడం జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహించిన మహాసభల సమావేశాలు వారిలో పోరాట పటిమను నింపింది. స్వాతంత్రోద్యమ వీరుల స్ఫూర్తిని నింపుకొని రాబోయే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో వచ్చిన ప్రముఖుల ఆలోచనలను పంచుకున్నారు. జిల్లాలో ఉన్న మండలాలన్నింటి నుండి వచ్చిన ప్రతినిధులు నూతనోత్సాహంతో తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు గారు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ గారు , ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మాజీ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం , రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్య, భద్రాచలం మాజీ డివిజన్ కార్యదర్శి సంద్ర భూపేందర్ , జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, పాల్వంచ మండలం నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలు లేని జిల్లాగా నల్లగొండ జిల్లాను తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




తెలంగాణ పత్రిక నల్గొండ ఫిబ్రవరి 7:మాతా శిశుమరణాలను తగ్గించడాన్ని సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాలలో మనిషి ముందుకెళుతున్నప్పటికీ అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా ఇంకా అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రసవం సందర్భంగా,ప్రసవానంతరం మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు.ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని,ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని చెప్పారు.ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యం తో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు.గత రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను ఆమె వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ ...మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దాలని ఆమె కోరారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు ,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టే విధంగా చూడడంతో పాటు, గర్భిణి స్త్రీ సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన తర్వాత గ్రామాలలోని ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారికి అరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.ప్రసవం కష్టం అయ్యే కేసులు, కవల పిల్లలు ,హై రిస్క్ కేసులను మాత్రమే జి జి హెచ్,ఏరియా ఆసుపత్రులకు పంపించాలని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్ష నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# చరిత్ర కలిగిన ఆలయ పునర్నిర్మాణం

## ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన





నర్సంపేట ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణ యందు ఈరోజు భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నర్సంపేట యందు ఆలయ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పునః నిర్మాణ శంకుస్థాపన ఏర్పాటు చేయగా అర్చకులు ముడుంబై వంశస్థులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు గ్రానైట్ కళశంతో కలుషాభిషేకంలో జ్యోతి ప్రశ్నలు వెలిగిస్తూ పసుపు కుంకుమ పువ్వులు పాలు పెరుగు నెయ్యి చక్ర కనక అభిషేకా పలు అభిషేకాలు చేయగా పూర్వ గర్భ గుడి ఎదురుగా 9 ఫీట్ల భూగర్భంలో తాంత్రిక పూజా విధానంలో అలంకరించిన వెండి ప్లేటు పలు యంత్రాలతో సిబ్బందించగా భూ సమర్పణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ1979 లో నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవస్థానము పునర్నిర్మాణం ముడుంబై రంగాచార్యులు పుర ప్రముఖులు డాక్టర్ ఉపేందర్ రావుకమిటీ బృందం చేత 1979 లో పునః ప్రతిష్ట చేశారు అప్పటినుండి ఆలయము దినదిన ప్రవర్తమానముగా స్వామివారికి అన్ని రకాలుగా కార్యక్రమాలు జరుగుతూ అధ్యయన బ్రహ్మోత్సవాలు చేస్తూ నిత్య కళ్యాణం పచ్చతరణంగా నాలుగు దశబ్దలపై ముడుంబై వంశస్థులు దేవాలయాన్ని కనుల పండుగగా అర్చకత్వం చేస్తూ కానీ కాకరమైన దేవాలయం పక్కన ఉన్నటువంటి వీధుల కంటే లోపటికి అవడం వలన ఆలయం కూడా జీర్ణం అవడం వలన తిరిగి ఆలయాన్ని పునర్నిర్మానం చేయాలని సంకల్పం చేసుకున్నాము నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కృషితో ప్రభుత్వ నిధులు కేటాయించగా ఒక్కరోజు పది లక్షల నగదు రూపలతో దాతలు సహకరించగా మూడు కోట్ల రూపాయల నిధితో 07 ఫిబ్రవరి 2025 శుక్రవారం రోజున దివ్య ముహూ ర్తం ఉదయం 11 26 నిమిషాలకి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన ముహూర్తమును ఆలయం కిక్కిరిసిపోగా భక్తుల సమూహంలో వెంకటేశ్వర స్వామి కీర్తనలతో ఘనంగా జరపడం జరిగింది ఈరోజు శంకుస్థాపన సందర్భంగా కమిటీ సభ్యులు 2010 నుండి చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి వారి బృందం సంపత్ ముడుంబై వంశస్థులు అనువంశిక అర్చకులు కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని వేద పండితులైన శ్రీధర్ ఆచార్యులు సంతోష్ కుమార్ ఆచార్యులు వేదమంత్ర పట్టణముతో ఈ కార్యక్రమాన్ని మహా వైభవముగా శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు దీనిలో భాగంగా ఈరోజు ఆలయ నిర్మాణంలో దాతలుగా ముందుకు వచ్చారు స్వామి వారి ఆలయపున నిర్మాణ లో భాగంగా పూర్వ ప్రముఖులు భక్తులు ఆలయానికి స్థలదాతలుగా ఆలయ నిర్మాణానికి ద్రవ్య దాతలుగా నిలిచి వారి యొక్క సంకల్పాన్ని చెప్పి భగవంతుని కృపకు పాత్రులవుతున్నారు వారందరికీ కూడా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు ఆ తర్వాత కార్యక్రమంలో మహా అన్నప్రసాదం వితరణ జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి దుబ్బా రమేష్ వేమిశెట్టి శ్రీనివాస్ వీరమనేని వెంకటేశ్వరరావుబండారి దామోదర్ దంపతులుగా మరియు శింగిరికొండ కొండ రవీందర్ చింతల నిరంజన్ రామగొని సుధాకర్ బాల్నేసర్వేశం రేమిడి కట్టయ్య అర్చకులు ముడుంబై కృష్ణమాచార్యులు వెంకటాచార్యులు మాధవాచార్యులు రామానుజాచార్యులు పాలాయి శ్రీనివాస్ ఎర్ర యాకోబు రెడ్డి నల్ల మనోహర్ రెడ్డి తక్కలపల్లి రవీందర్రావు వేముల సాంబయ్య గౌడ్ ఓర్స్ తిరుపతి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరివార బృందాలు డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అయ్యప్ప దేవాలయ, శివాంజనేయ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి ద్వారక పేట ఆలయాల చైర్మన్లు శింగిరికొండ కొండ మాధవశంకర్ గుప్తా నల్ల మనోహర్ రెడ్డి గంధం నరేందర్ గుప్తా సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి చెకులం కృష్ణమూర్తి ఇరుకుల్ల వీరలింగం బృందం భక్తులు మహిళలు వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు ప్రముఖ వ్యాపారవేత్తలు పలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## ఫుట్ పాత్ లపై జిహెచ్ఎంసి అధికారుల కొరడా

## ఆక్రమణలు తొలగిస్తుండగా పెట్రోల్ బాటిల్ తో మహిళ హల్చల్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక):ఉప్పల్ జిహెచ్ఎంసి పరిధిలోని చిలుకానగర్ ప్రాంతంలో ఫుట్ పాత్ లపై అధికారుల కొరడా జులిపించారు, ఫుట్ ఫాత్ పై ఉన్నా ఆక్రమనలు తొలగిస్తున్న క్రమంలో బత్తిని రాధిక అనే మహిళా తన 20 ఏళ్లుగా నడిపిస్తున్నా పాల బూత్ ను అధికారులు అన్యాయంగా కూల్చివేస్తున్నారని పెట్రోల్ బాటిల్ తో ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది, జిహెచ్ఎంసి వాహనాలకు,జెసిపికి అడ్డుగా కూర్చొని నిరసన తెలిపింది, కళ్యాణపురి పార్క్ దగ్గర గత 20 సంవత్సరాల నుండి పాల బూతు నడిపిస్తున్నా,ట్రేడింగ్ లైసెన్స్ ఉంది,18 సంవత్సరాల నుండి ప్రతి నెల కరెంట్ బిల్లు కడుతున్నా నాకు ఇద్దరు పిల్లలు ,భర్త చనిపోయాడు ,పాల భూత్ మీదనే బ్రతుకుతున్నా, ఇక్కడనే నివాసం ఉంటున్నాను, కొందరు బిల్డర్లు షెటర్లు వేసుకోవాలని స్వార్ధంతో బెదిరించినా కూడా బెదరలేదు, శుక్రవారం అధికారులు అధికారులు అన్యాయంగా నా పాలభూతును కూల్చివేశారు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా నా పాలాభుత్ ను కుల్చివేయడమే ఉన్న ఫ్రిడ్జ్,పాలట్రేయ్ లు,ఇతర సామానులుతో జిహెచ్ఎంసి వాహనంలో వేశారు, నాకు న్యాయం జరగకపోతే పెట్రోల్ పోసుకొని చనిపోతానని జిహెచ్ఎంసి వాహనాలకు అడ్డుగా పెట్రోల్ డబ్బాతో కూర్చొని తెలియజేసింది. ప్రతిరోజు ఇల్లు ఇల్లుకు తిరిగి పాల ప్యాకెట్లు వేసుకుంట్టు జీవనం కొనసాగిస్తున్నా,నాకు జీవనోపాధి లేకుండా చేశారని నా జీవితాన్ని రోడ్డుపాలు చేశారని నాకు న్యాయం చేయాలని బాధితురాలు కన్నీటి పర్యంతమయ్యారు.

## సహచర్యానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి

### - డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండస్వామి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 07, (తెలంగాణ పత్రిక): మాతా రమాబాయి బాబాసాహేబ్ డా. అంబేద్కర్ భార్యగా కేవలం కొం దరికే తెలుసు కాని ఒక మహోన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దిన మహోపాధ్యాయురాలు. చదువుకోక పోయిన విద్య యొక్క విలువను ఔపాసన చేసిన మహిళ మాత రమాబాయి 127 వ జయంతిని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అద్వర్యంలో శుక్రవారం గజ్వేల్ ఎస్టీ హస్టల్ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహింవి నివాళ్ళలర్పించారు. ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ మాత రమాబాయి ఏప్రిల్ 4, 1906 లో డా.అంబేద్కర్ తో వివాహం చేసుకొని 9 ఏళ్ళ వయస్సు నుండే ఈ దేశ తలరాతను మార్చే మహనుబావుడికి చేరువయ్యారన్నారు. ఆమెను డా. అంబేద్కర్ ను గౌరవంగా సాహెబ్ అని, అతడు ఆమెను ఆప్యాయంగా రాము అని పిలిచేవాడన్నారు. ఆమెకు ఐదుగురు సంతానం.. యశ్వంత్, గంగాధర్, ఇందు(కూతురు), రాజరత్న యశ్వంత్ 1977 వరకూ జీవించి ఉండగా మిగిలిన ముగ్గురూ చిన్న వయసులోనే చనిపోవడానికి ప్రధాన కారణం- పేదరికం, ఆకలి, అనారోగ్యమని అన్నారు. డా. అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి భారత్ తిరిగి వచ్చిన తరువాతే వారి ఆర్థిక పరిస్థితి కుదుటపడిందన్నారు. ఆమె అనారోగ్యంతో సతమతం అవుతున్న డా.అంబేద్కర్ దాదాపు 10 సంవత్సరాలు ఆమెను చూసే తీరిక లేనంత పని, అంతా తన అణగారిన ప్రజల కోసం వారిని మేల్కొలపడం కోసం దేశం కోసం ఆమెను నిర్లక్ష్యం చేయక తప్పలేదన్నారు. చనిపోయే ముందు సుమారు 6 నెలలు ఆమె మంచం మీదే గడిపి చనిపోయిన ముందు రోజు రాత్రి డా. అంబేద్కర్ ప్రక్కనే ఉండి ఓదార్చే ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదన్నారు. బిడ్డలను అర్థాకలితో ఉంచుతూ, ఆమె ఆకలి పడుతున్న రాత్రులు లెక్కలేనన్ని ఉన్నాయని, బిడ్డలు ఒక్కొక్కరూ అనారోగ్యంతో, పౌష్టికాహారం లోపంతో ప్రాణాలు కోల్పోతున్నా ఆమే మొక్కవోని దీక్షతో ఆమెను ఆమె ఓదార్చుకుంటూ, బాబాలాహెబ్ ను ఓదారుస్తూ అతడి ఉన్నత విద్యకు, సామాజిక ఉద్యమాలకు, రాజకీయ ఉద్యమానికి అందించిన సహకారం అనన్య సామాన్యం, అప్పుడప్పుడు ఆమె కష్టపడి సంపాదించిన సొమ్మును డా. అంబేద్కర్ కు పంపుతూ అతడి ఆశయ సాధనకు ఆటంకం రాకుండా చూసుకోవడం లోనే ఆమె త్యాగం ఉందన్నారు. సాహచర్యానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి, కలిసి ఉండ లేకపోయినా కలిసి కట్టుగా దేశాన్ని ముందుకు నడిపించిడంలో ఇద్దరిదీ ఒకే రకమైన పాత్ర, అతడి వెనుక ఉన్న ఏకైక అండ ఆమె, డా. అంబేద్కర్ ఏమి సాధించాలని పట్టుదలతో అన్ని త్యాగాలు చేసారో, అన్ని త్యాగాలకూ ఆమె సమిధగా ఆహుతి అయింది, అతడి త్యాగ ఫలితాలకు సహకరించింది. పేడ పిడకలను చేసి అమ్మి పిల్లలను సాకింది , వంట కూడా పిడకలతోనే చేసేదన్నారు. డా. అంబేద్కర్ 1940లో (1935లో రమాబాయి చనిపోయారు)రాసిన థాట్స్ ఆన్ పాకిస్తాన్ మాతా రమాబాయికి అంకితమిచ్చి ఆమె పట్ల తన ప్రేమను చాటుకున్నాడు. సహృదయరాలని, పరిపక్వత కలిగిన మహోన్నతరాలని, స్వచ్ఛమైన మనస్కురాలని ఆమెను ప్రస్తావించాడు. ఆమె ప్రతీ త్యాగం బాబాసాహెబ్ ద్వారా దేశానికి అంకితమైనది. భారత్ దేశం మదర్ ఇండియాగా కలకాలం గుర్తుండిపోయే వ్యక్తిత్వం మన అమ్మ రమాబాయిదన్నారు.హస్టల్ వార్డన్, పిల్లలు పాల్గొన్నారు.

## సూపర్ సక్కర్ తో ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులు

### - రూ.8 కోట్లతో జరుగుతున్న పనులు-

### పరిశీలించిన సిజీఎం సుజాత కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక ):ఉప్పల్ సర్కిల్ లో జరుగుతున్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను మెట్రో వాటర్ వర్క్స్ సిజిఎం సుజాత ,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. రామంతాపూర్ కాలనీల నుంచి ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని ఎస్టీపీకి వచ్చే ట్రంక్ లైన్ ను క్లీనింగ్ చేయకపోవడంతో ఇక్కడి కాలనీవాసులకు శాపంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ట్రంకు లైన్ క్లీనింగ్ కోసం రూ. 8 కోట్ల నిధులను మంజూరు చేయించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ ట్రంకు లైన్లో సూపర్ సక్కర్ అనే మిషన్ తో క్లీన్ చేస్తున్నారు. వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి సూచన మేరకు సిజియం సుజాత శుక్రవారం ఉప్పల్లో సర్కిల్లో జరుగుతున్న ట్రంక్ లైన్ క్లీనింగ్ పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఉప్పల్ సర్కిల్ లో పనులు వేగంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా సుజాత తెలిపారు. ఇదే తరహాలో నగరంలో మిగతా ప్రాంతాల్లోనూ పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు.కార్యక్రమంలో జిఎం సంతోష్ . డీజీఎం రజినీకాంత్ రెడ్డి. పాసాల లూకాస్ ,నాగేశ్వరరావు ,సల్ల ప్రభాకర్ రెడ్డి, మధుబాబు ,సందీప్ ,భాస్కర్ ,సురేందర్ రెడ్డి బ్రహ్మచారి ,సుధాకర్, అశోక్ గౌడ్, నారాయణ శేఖర్ మేస్త్రి శంకరయ్య రమణారెడ్డి విజయ్ అచ్చిరెడ్డి యాదగిరి మీసాల రాములు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ

# నాయకులు సిద్ధంగా ఉండాలి

### పార్టీ లైన్ లోనే అందరూ పని చేయాలి- నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలి-మంత్రి దనసరి అనసూయ సీతక్క



మంగపేట,ఫిబ్రవరి,07(తెలంగాణ పత్రిక):మంగపేట మండల కేంద్రములో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి పార్టీ లైన్ లోనే ప్రతి ఒక్కరూ పని చేయాలని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా ద్రుష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు .కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుంది అని రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యుక్త వయస్సు బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు

## ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణించాలి

### గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 07:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో యుక్త వయసులో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష విచ్చేసి మాట్లాడుతూ యుక్త వయసులో బాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, ముందస్తు జాగ్రత్తల గురించి చక్కగా వివరించారు. విద్యార్థినులు అడిగిన పలు సందేహాలకు వారికి అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ సందర్బంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువులో రాణించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జయప్రద మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వాటి పరిష్కారాలను తెలుసుకోడానికి తమ ఉపాధ్యాయుల సహకారంతో ఉచిత అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీషకు కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, ఆర్ విజయ, షబానా, మాధవి, కరుణ,అపర్ణ జీవన,రామనరసమ్మ, కమలమ్మ, విజయలక్ష్మి ,జానీ బేగం,వనజ,పీడీ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజపల్లి నాగమల్లు కు జాతీయ పురస్కారం





తుంగతుర్తి నియోజకవర్గం: ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 7.నిజయితీపరులను గౌరవించాలనే లక్ష్యం తొ పనిచేసే "అవే" సంస్థ హైదరాబాద్ లోని రవీంద్రభారతి నిర్వహించిన కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, చిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపల్లి నాగమల్లు హైదరాబాద్ లో ట్రాఫిక్ విభాగం లో ఇన్స్పెక్టర్ కి రవీంద్రభారతి లో రమణ గారు భారత సుప్రీం కోర్ట్ మాజీ చీఫ్ జస్టిస్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది, అంజపల్లి నాగమల్లు గారు హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం లో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు, గత 15 సంవత్సరాలుగా పోలీస్ విభాగలో పనిచేస్తూ అవినీతికి దూరంగా, లంచం తీసుకోకుండా, ప్రజలకొరకు పనిచేసే వారికీ అవే సంస్థ అవార్డులు అందించి వారిని అభినదిస్తునదని అవే సంస్థ వ్యవస్థాపకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరీ తెలిపారు, అందుకే నాగమల్లు గారికి అవినీతి లేని వ్యక్తిగా ఈ అవార్డు అందించారు,ఈ అవార్డు ప్రధానోత్సవం లో శ్రీ. చిన్నా రెడ్డి గారు వైస్చైర్మన్ ప్లానింగ్ కమిషన్ , మండలి బుద్ధప్రసాద్ మాజీ స్పీకర్, మండాది కృష్ణారావు పాండిచేరీ మాజీ మంత్రి,ఎం. నాగేశ్వరావు ఈనాడు జర్నలిజం ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు, భారతదేశం లో అత్యుత్తమ పౌరులకి అందించే అవినీతి రహిత అవార్డు అందుకోవడం పట్ల, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేసారు

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక)బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని



పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. మాట్లాడుతూ తన జన్మదినాన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని శుక్రవారం తిరుమలకి రావడం జరిగిందని తెలుపుతూ ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కేసీఆర్ ,కేటీఆర్, బండారి లక్ష్మారెడ్డి పై తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ముఖ్యం గా ఉప్పల్ నియోజకవర్గం ప్రజల పై ఉండాలని కోరానని తెలిపారు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బన్నాల కుటుంబ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ,సోదరి వాణి, వారి కుమారులు సాయిరామకృష్ణ సాయి అక్షయ్ పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం లయోలా స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి

### -ఎం ఆర్ పి ఎస్ యాచారం మండలం ఉపాధ్యక్షులు మంద లింగం మాదిగ



యాచారం ఫిబ్రవరి 07(తెలంగాణ పత్రిక ):-ఇబ్రహీంపట్నంలో లయోలా స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలి అని యాచారం మండలం ఎం ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు మంద లింగం అన్నారు.శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చదువు చెప్పి విద్యాబుద్ధులు నేర్పాల్సిన వాడే కామాంధుడుగా మారాడని సమాజంలో మంచి చెడులు చెప్పాల్సిన టీచర్ కామంతో విద్యార్థినిపై అత్యాచార యత్యానికి పాల్పడ్డండం దారుణమని అన్నారు.గతంలోనూ అతనిపై పలు ఆరోపణలు ఉన్నాయి,అని విద్యార్థినిలను లోబర్చుకొని అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయని అన్నారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు దినావణరావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా యాచారం మండలం ఎం ఆర్ పి ఎస్ ఉపాధ్యక్షులు మంద లింగం అన్నారు.

## పిడిఎస్ రైస్ గోధుమలను పట్టుకున్న ఉప్పల్ పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక):శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో ఐడిఏ ఉప్పల్లోని జెర్సీ కంపెనీ ఎదురుగా గల పార్కింగ్ ప్లేస్ లో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎఫ్ రైస్ గోధుమ లను ఉప్పల్ పోలీసు వారు పట్టుకున్నారు దాదాపు 140 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పది క్వింటాళ్ల గోధుమలను పట్టుకున్నారు వాటితోపాటు ఒక డీసీఎం రెండు అశోక్ లేలాండ్ ట్రక్కులను అదేవిధంగా డ్రైవర్ వెంకటరెడ్డి నీ అరెస్ట్ చేసిన పోలీసులు మొత్తం సీజ్ చేసిన 150 క్వింటాళ్ల రైస్, గోధుమలు డ్రైవరు వెంకటరెడ్డిని, మూడు వాహనాలు పోలీస్ స్టేషన్కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు పరార్ లో ఉన్న నిందితుడు అబ్బు %=/శీ% అంబర్పేట్ కొరకు గాలిస్తున్నారు

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి07 రాయికోడ్ మండల పరిధిలోని రాయిపల్లి గ్రామ మాజీ సర్పంచు నర్సమ్మ అడివయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో అందొల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవేళ్ళ విఠల్ వీరభద్రేశ్వర టెంపుల్ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్ మండల యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కాశీ బస్వరాజ్ పాటిల్ మాజీ ఎంపిటిసి విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి మండల బీఆర్ఎస్ యువ నాయకులు జైపాల్ రెడ్డినరేష్ నాగేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వనపర్తిలో రైతులు సంబరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తూడిమేఘరెడ్డికి పాలాభిషేకం

### -సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్



వనపర్తి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డు మహిళా నాయకురాలు గంధం చిట్టెమ్మ వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు ఒక్క ఎకరా లోపు ఉన్న రైతులందరికీ రైతు భరోసా పథకం కింద ఒక్క ఎకరాకు 12,000 వేల రూపాయలు రైతుల అకౌంట్లో వేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ప్రజలందరూ భయపడవలసిన అవసరం లేదు కాంగ్రెస్ పెట్టిన పథకాలు అందరికీ అమలు చేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు రెండు లక్షల రుణమాఫీ 500 కే గ్యాస్ సిలిండర్ ఒక్క ఎకరా ఉన్న రైతులందరికీ రైతు భరోసా ఇప్పటికే అమలు చేయడం జరిగింది మిగిలిన పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుంది ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది కావున రేపు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ అండగా ఉండాలని ప్రసంగించడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ బిల్లు ను అసెంబ్లీలో ఆమోదించినందుకు గాను తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మన ప్రియతమ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారికి దళిత సామాజిక వర్గం తరపు నుండి నుండి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రాములు కళావతి భారతమ్మ భూషమ్మ సునీత బంకలి స్వప్న ఆగు పోగు బాలమ్మ ఆగు పోగు సుశీల ఆగు పోగు లక్ష్మి గొర్ల జానమ్మ గోర్ల రాములు గంధం శేషమ్మ గంధం పద్మ గౌరమ్మ ఉషనమ్మ భాగ్యలక్ష్మి సుగుణమ్మ గంధం ఆశమ్మ ద్యారపోగు ఈశ్వరమ్మ నరసమ్మ కొమ్ము చిన్నమ్మ కొమ్ము నరసమ్మ గొర్ల మన్నెమ్మ గంధం మన్యం కృష్ణమ్మ జి అనిల్ ఎం ఆశన్న గంధం దానయ్య ద్యారపోగు కిష్టమ్మ ద్యారపోగు లక్ష్మమ్మ చిన్నమ్మ శకుంతల బంకలి నరసమ్మ కాకులవరం గట్టమ్మ ఆగు పోగు నాగమ్మ పామిరెడ్డిపల్లి బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కులగణన చరిత్రత్మకం

### కాంగ్రెస్ పార్టీ కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 7: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగనన చరిత్రత్మకమని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేసు బుచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కుల గణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయం గా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, సామా జిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటారని అన్నారు.

## మార్పు సాధ్యమేనారెండు రోడ్లను మూసిన ఆర్టీసీ -యాజమాన్యం ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు

తెలంగాణ పత్రిక ఖమ్మం/వైరా ఫిబ్రవరి 7: గత రెండు వారం క్రితం ఆర్టిసి ఆర్ఎం , తోపాటు మధిర డీఎం వైరా బస్టాండ్ ను పరిశీలించారు. తల్లాడ వైపు ఉన్న రెండు మార్గాలను మూసివేయడానికి చేపట్టనున్నారు. ఈ రెండు మార్గాలను మూసివేయడంతో మార్పు సాధ్యమేనా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. జిల్లాలో నాలుగు మార్గాలు ఉన్నా బస్ స్టాండ్ వైరా లోనే ఉంది. అలాంటి నాలుగు బస్టాండ్ మార్గాలు ఉన్న. వైరాలో రెండు మార్గాల ఉన్నాయ ప్రయత్నం ఫలించిన అనే కోణంలో ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. బస్టాండ్లో బస్సులకు ఇబ్బందులకు ప్రైవేటు వాహనాలతో పాటు బైకులు అడ్డదిడ్డంగా నడపడం వలన బస్సులకు ప్రమాదాలు సంభవిస్తాయి ముందుగా భావించి, ఈ రెండు మార్గాలను మూసివేస్తున్నామని ఎస్ఎ%శీ% తెలిపారు. ఏది ఏమైనప్పటికీ ఈ రెండు మార్గాలను మూసివేయడంతో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రమాదాలు సంభవించకుండా సూపర్వైజర్లు ప్రతిక్షణం బస్సు వెనుక భాగంలో ప్రయాణికులు పడకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మార్కెట్ చైర్మన్ గిరిదర్ రెడ్డి



నూతనకల్,ఫిబ్రవరి 7,(తెలంగాణ పత్రిక )నూతనకల్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలి అని,ఆయన ఆశయ సాధనకోసం అందరం పనిచేయాలి.మహనీయుని పోరాట స్ఫూర్తి ని మనం అలవర్చుకోవాలి. సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ పోరాట చరిత్రను,వారసత్వాన్ని ముందు తరాలకు, అందించే ప్రయత్నం చేయాలి అని చైర్మన్ అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బండపల్లి శ్రీను,మొగుళ్ళ శ్రీరాములు, మారగాని వెంకటాచలం, బూడిద మల్లయ్య, మద్దెల సురేందర్ బండపల్లి బుచ్చి రాములు, బండపల్లి సాయిలు,బండపల్లి లింగయ్య(పోస్ట్) కనుకటి యాదగిరి,మారగని వెంకన్న గౌడ్ బండపల్లి యాదగిరి,బండపల్లి సాగర్, మొగుళ్ల రవి , మొగుళ్ళ వెంకన్న, పూజల కోటయ్య,కొత్వలా ఉప్పలయ్య,ముత్యం ప్రసాద్,బత్తిని లింగయ్య, బత్తిని నారాయణ, భూపతి వెంకన్న అండెం శ్రీరాములు బత్తిని లక్ష్మయ్య, బూడిద శ్రీనివాస్,బండపల్లి మహేష్ , బండపల్లి చంద్రు, బండపల్లి సంపత్, బూడిద శ్రీకాంత్, బండపల్లి జలంధర్ మారగని రమేష్,బండి మహేష్, బండి అనిల్,బత్తిని కళ్యాణ్,గౌడ సంఘం సభ్యులు, యూత్ సభ్యులు, మహిళాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో 5వ రోజు 13 మంది అభ్యర్థులు 16 సెట్లు నామినేషన్ దాఖలు



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 7:వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం 13 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు.శుక్రవారం నామినేషన్లు వేసిన వారిలో భారతీయ జనతా పార్టీ నుండి పులి సరోత్తమ్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. తక్కిన 12 మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని ఆమె పేర్కొన్నారు.వారిలో ఏలే చంద్రమోహన్, ఎస్. సుందర రాజ్, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తం రెడ్డి ,డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న, జంగిటి కైలాసం, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు ఒక్కో నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.పింగిలి శ్రీపాల్ 2 సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్లను స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారని ఆమె వెల్లడించారు.నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు ఉన్నారు.

## కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కొత్తగూడెంఎమ్మెల్యే కూనం నేనీ సాంబశివరావు



చుంచుపల్లి మండలం ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి నందు కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో కురుమ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, అడుసుమిల్లి సాయిబాబా, విసంశెట్టి పూర్ణచంద్రరావు,శ్రీనివాస్, పాల్వంచ కురుమ సంఘం అధ్యక్షులు కాకర్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి సుంకం ప్రవీణ్, కొల్లే సాయికుమార్,ప్రేరం కుమార్,మిస లింగయ్య, కురుమ సంఘం వారు పాల్గొన్నారులి.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 07,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజ్ షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 91 మందికి 91,92,465/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని ప్రజలందరూ కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఇంకా పేద ప్రజలకు న్యాయం చేకూరుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో శంషాబాద్మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజ్ ముదిరాజ్ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి , చంద్రా రెడ్డి,వెంకటేష్ గౌడ్,, మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీసీలంతా కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం: జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల శ్రీనివాస్.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 7. దేశంలో ఎక్కడా లేనివిధంగా జనాభా ప్రతిపాదక బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగనన చరిత్రత్మకమని,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ,తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కుల గణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని.ప్రజలకు సంక్షేమ అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తూ దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడినారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న బీసీ లంత రాజకీయంగా ఎదగడానికి అవకాశం లభిస్తుందని, రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలంతా రుణపడి ఉంటామని అన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు గౌ. శ్రీ. గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 7. తుంగతుర్తి మండలం : కర్వీరాల గ్రామంలో వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి సపరివార సమేత విగ్ర సాంబ శ్రీ శ్రీ గ్రామ దేవత నా బొడ్రాయి మరియు అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వాళ్ళ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు గౌ. శ్రీ. గాదరి కిషోర్ కుమార్ ఈ నూతన దేవాలయం దర్శనం చేసుకున్నారు వారికి ఆహ్వానం పలికిన గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, గోవింద స్వాములు, తదితర భక్తులు పాల్గొన్నారు.



## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7దమ్మపేట మండల కేంద్రంలోని జీడిగింజలు గోడౌన్ సెంటర్ నందు న్యాయవాదులు తిరునాటి సంజయ్ కుమార్, లక్కినేని నరేంద్ర గారి అడ్వకేట్ లీగల్కన్సల్టెన్సీనూతనకార్యాలయంప్రారంభోత్సవంపట్వారిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీవిశ్వేశ్వర స్వామి మరియు వేదమాత శ్రీ గాయత్రీ అమ్మవారు, సృష్టికర్త విరాట్ విశ్వకర్మ భగవానుడు, నవగ్రహ, సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుచిన్నశెట్టి అప్పారావు గారి నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారుమందలపల్లి గ్రామంలో తనగాల వారి వివాహ వేడుకలో పాల్గొని తనగాల తిరుపతిరావు - పద్మ దంపతులకు కుమారుడు ప్రవీణ్ కుమార్ - మాధవి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు



## పశువైద్య శిబిరాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేమెచ్చా

దమ్మపేటతెలంగాపత్రిఫిబ్రవరి7అశ్వారావుపేట(నియోజకవర్గం),దవ ్మపేట(మండలం), తాటిసుబ్బన్నగూడెం((గ్రామంలో)పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ లిఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లి పరిశీలించారు.. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు మందులు అందుబాటులో ఉంచాలని వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల అధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ పై శిక్షణ కార్యక్రమం

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 7 ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణ కార్యక్రమం" గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల యందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో %ణతీ్రా%. నాగిని మాట్లాడారు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1నుండి 19 సంత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఏలిక పాములు ప్రేగుల లో చేరి పిల్లల లో రక్త హీనత,పోషకాలు లోపం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి,వికారం, బలహీనత, బరువు తగ్గడ%శీ% వంటి లక్షణాలు కనబడును. నులి పురుగులు సంక్రమించకుండా భోజనానికి ముందు,టాయిలెట్ ఉపయోగించిన తరువాత ప్రతి సారి చేతులు శు భ్రముగా కడుక్కోవాలి.నులి పురుగులు నివారణ కోరకు 1నుండి 2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర,2నుండి 19సంత్సరాల పిల్లలకు



ఒక అల్బెండ జోల్ 400 %ఎస్ర% మాత్రఅన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సల్వాది.శ్రీనివాస్ %జనూ, ఖ%.ధనమ్మ సూపర్ వైజర్ %+. వీ%.నర్సయ్య హెల్త్ అసిస్టెంట్ ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా శ్రీశైలం ముదిరాజ్ ను గెలిపించుకుందాం..

**-చొక్కాల రాము,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక) పార్టీలకు అతీతంగా ముదిరాజ్ నాయకులు శ్రీశైలం ముదిరాజ్ ను గెలిపించుకుంటామని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కల రాము అన్నారు. శుక్రవారం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శ్రీశైలం ముదిరాజ్ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కల రాముతో పాటు నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సీట్ల కేటాయింపు విషయంలో ముదిరాజులకు అన్యాయం చేశాయని ఆరోపించారు. కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న శ్రీశైలం ముదిరాజ్ కు పార్టీలకు అతీతంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బిసి సామాజిక వర్గానికి చెందిన అందరూ మద్దతు ప్రకటించాలని కోరారు.శ్రీశైలం ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత విద్య వైద్యం కోసం పనిచేస్తానని అన్నారు. సమావేశంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 07) చాపల సంగీత రవి దంపతులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పులిమామిడి రాజు సదాశివపేట పట్టణంలోని %+ు=% వెంచర్లో క్రీ. శే. చాపల కిష్టయ్య కుమారుని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు సదాశివపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ నాయక్, రాంచందర్ రావ్, చాపల హన్మంతు, సాతాని నరేందర్, రాగం అనిల్, తాలెల్మ



రాము, సోమ శంకర్, అఖిల్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జన గణనతో పాటు కుల గణన జరగాలి.

**- పంతం రవి, బీసీ హక్కుల సాధన సమితి.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక) దేశంలో జన గణనతో పాటు కుల గణన జరిగేలా చూడాలని కోరుతూ బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పంతం రవి మాట్లాడుతూ సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే దేశంలో జన గణనతో పాటు కుల గణన జరపాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించారని అధికారులకు ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, అజ్జు వేణు



తదితరులు పాల్గొన్నారు.

## ఈషా అగ్రి సీడ్స్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో మిర్చి పంట పై అవగాహన సదస్సు....

ఏటూరునాగారం(రామన్నగూడెం) ఫిబ్రవరి7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రామన్నగూడం ( గ్రామం) ఏటూరునాగారం ( మండలం) ములుగు జిల్లా ఇట్టెం నవీన్ వ్యవసాయ క్షేత్రం లో ఈషా కంపెనీ ఆధ్వర్యంలో హైబ్రిడ్ వంగడం ఈషా గోల్డ్ మిర్చి పంట పై అధిక దిగుబడి రాబడి మెలుకువలు చేపడం జరిగింది. ఇందులో కంపెనీ ప్రతినిధులు (ఆర్ ఎమ్) నరేష్ కుమార్(ఎస్ఓ)నాగేశ్వర్రావు ఎండివో, తిరుపతి, మరియు డిస్ట్రిబ్యూటర్ సరస్వతి ఆగ్రో ఏజెన్సీ రమేష్ సార్ 15 గ్రమలోంచి (200) మంది రైతులు పాల్గొన్నారు.ైతు నవీన్ తన అనుభవాలను మిగతా రైతులతో చెబుతూ గత ఏడాది ఈషా గోల్డ్ మిర్చి రకం 32 క్వింటన్ల దిగుబడి వచ్చింది అని వినీ ఈ సంవత్సరం సాగు చేయడం జరిగింది. సెప్టెంబర్ నెలలో లేట్ గా నాటడం జరిగింది అయినా కూడా ప్రస్తుతం వాతావరణం లో మార్పులు తట్టుకోని



మిరపకాయ కాసిందని తోటి రైతులుహర్షంవ్యక్తంచేశారు.ఈషా గోల్డ్ మిర్చి రకం అన్నీ అకాల వర్షాల నుండి వాతావరణం లో ఎన్నీ మార్పులు వచ్చిన కూడా ఇంకా కొత్త తోట మాదిరిగా ఉంది అని రైతులు ఆనందం వ్యక్త పరిచారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 07రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో అనంతపల్లి గ్రామానికి చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు బోయినిపల్లి మండలం కార్యదర్శి అల్వాల ధర్మయ్య, తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ప్రతినిధి జాగిరి వెంకటేష్, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. దీనిపై గ్రామస్తులు, లబ్ధిదారులు.. స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మున్సిపల్ కార్మికులకు ప్రొఫెషనల్ టాక్స్ (వృత్తి పన్ను) రద్దు చేయాలి...

**-బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక)మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాల్లో కోత పెడుతున్న ప్రొఫెషనల్ టాక్స్ రద్దు చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ రోజు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (బి ఆర్ టి యు అనుబంధ) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపల్ ఆర్ ఐ సంపత్ కుమార్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ మున్సిపాలిటీలలో దళిత బహుజన బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనులు చేస్తున్నారని వారి దగ్గర నుండి ప్రొఫెషనల్ టాక్స్ వసూలు చేయడం ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని అన్నారు 15 వేల నుండి 20 వేల మధ్య వేతనం తీసుకునే కార్మికుడు దగ్గర



నుండి నెలకు 150 రూపాయలు, 20వేల పైగా తీసుకునే కార్మికుల దగ్గర నుండి నెలకు 200 రూపాయలు చొప్పున వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, కార్మికులు గజ్జెల మహేందర్, అలువాల రాజు, మాదాసి ప్రవీణ్, పుట్టపాక రవీందర్, కొల్లూరి రంజిత్, గౌతం, పుష్ప ,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ డిటిసీ ఇంట్లో ఎసిబి ఐటీ సోదాలు

ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంహనుమకొండ డీటీసీ పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో ఈరోజు ఏసీబీ అధికారుల సోదాలు జరిపారు ఆదాయాన్ని మించి ఆస్తులు ఉన్నాయని ఆరోపణ ల నేపథ్యంలో సోదాలు నిర్వహించారు. అయితే లెక్కకు మించిన ఆస్తులున్నట్లు ఏసీబీ సోదాల్లో వెల్లడయినట్లు తెలిసింది. 50 కోట్ల రూపాయల మేరకు పైగా ఆస్తులను శ్రీనివాస్ కూడబెట్టినట్లు ఏసీబీ విచారణలో వెల్లడయింది. హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల శ్రీనివాస్ బంధువుల ఇళ్లల్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. పక్కా సమాచారంతో సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులకు విస్తుపోయే విషయాలు తెలిసాయి. సోదాల సందర్భంగా నగదుతో పాటు బంగారం, వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి



ఉంది.

## బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ వాలీబాల్ రన్నింగ్ షెడ్యూల్ పోటీల నిర్వహణ

**-నెహ్రు యువ కేంద్ర %డ% మై భారత్ శివసేన యూత్ ఆధ్వర్యంలో**

వేములవాడ(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 07)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో నెహ్రూ యువ కేంద్ర %డ% మై భారత్ మరియు శివసేన యూత్ క్లబ్



ఆధ్వర్యంలో తేదీ ఫిబ్రవరి 10 సోమవారం మరియు 11 మంగళవారం రోజున వేములవాడ పరిధిలోని బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్ షెటిల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. వాలీబాల్ మరియు కబడ్డీ మొదటి బహుమతి వారికి 4వేలరూపాయలక్రీడాసామాగ్రినిమరియమెడల్సర్టిఫికెట్అందించబడ ంను. సెకండ్విన్నర్కిట్రోఫీమెడల్సర్టిఫికెట్స్అందించబడును. అదేవిధంగ ా కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. ఆసక్తి గల క్రీడాకారులు %+%స్వామికుమార్8121459893,మరియు గంగరాజు 84648 36032 లను సంప్రదించగలరని మనవి.స్థలం:- వేములవాడ బైపాస్ రోడ్డు చెన్నమనేని గెస్ట్ హౌస్ పక్కనలి

## సాంకేతిక పరిజ్ఞానం-అదనపు పని గంటలు

అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించే పరిస్థితి లేకపోవడంతో పెట్టుబడిదారీ వర్గం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయించింది. భారత్ సహా వర్ధమాన దేశాలన్నింటా కార్మిక హక్కులను పరిరక్షించేందుకు ఉద్దేశించిన సంస్థాగత రక్షణలు బలహీనంగా ఉండడం,అవి కూడా మెజారిటీ కార్మిక వర్గానికి వర్తించే పరిస్థితి లేకపోవడంతో ఉమ్మడి బేరసారాల శక్తి బలహీనంగా ఉండడం మూలంగా కార్మిక వర్గానికి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ గంటలు పని చేయించుకునే వెసులుబాటు పెట్టుబడిదారులకు దక్కింది.

# శంషాబాద్ లో హైడ్రా....





**-అక్రమంగా వెలసిన హెూల్డింగ్ బోర్డుల తొలగింపు.**

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 07, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన 39 హెూర్డింగ్ లను తొలగించడమే కాకుండా యజమానుల పైన కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హెూర్డింగ్ లను శుక్రవారం ఉదయం నుండి హైడ్రాధికారులు తొలగించడం ప్రారంభించారు.ఈ క్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ సందర్శించారు.శంషాబాద్ మున్సిపాలిటీలో చెరువులు కుంటలు కూడా కబ్జాలైనట్లు తన దృష్టికి వచ్చిందని వాటి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# మహకాళి అమ్మవారి సేవ లొ కాంగ్రెస్ పార్టీ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రములో రెడ్డి సేవా సంక్షేమ సంఘం గణపతి ధ్వజయుక్త శ్రీ మహకాళి దేవాలయం ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజునశ్రీ మహకాళి అమ్మవారి ఆలయం లొ అమ్మవారి విగ్రహంతో పాటు గరుడ స్తంభం ప్రతిష్టించారు అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య మండల అధ్యక్షులు యండి హమీద్ జిల్లా ఉపాధ్యక్షులు కొమిశెట్టి తిరుపతి బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్స హన్మండ్లు పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్ పార్టీ సోషల్ మీడియా శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి తోపాటు డైరెక్టర్లు పలు గ్రామ శాఖ



అధ్యక్షులు వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి కులస్తులు ఆలయ కమిటీ పెద్దలు, పండితులు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నైనాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్..





**-డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ రవీంద్ర నాయక్ తనిఖి.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 7: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పీహెచ్సీ పరిధిలోని నైనాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను రాష్ట్ర ఆరోగ్య డైరెక్టర్ బి.రవీంద్ర నాయక్ జిల్లా ఆరోగ్య అధికారి జి.మురళీధర్ తో కలిసి శుక్రవారం ఆకస్మిక విసిట్ చేశారు.ఈ సందర్భంగారికార్డులుపరిశీలించారు.12 ప్యాకేజీల సేవల పై ఆరా తీశారు. దీర్ఘకాలిక బిపి,షుగర్ తదితర వ్యాధిగ్రస్తులు ఎంతమంది ఉన్నారని,వారికం దుతున్న సర్వీస్ లపై స్థానిక వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డి.హెచ్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ..మందిర్ లో స్టాప్, రోగులకు అవసరమైన మెడిసిన్ సరిగా లేనిపక్షంలో సంబంధిత జిల్లా వైద్యాధికారి ద్వారాతనకుసమాచారమందించాలన్నారు.సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్స్ డా.శారద, డా.రమ్య,సిహెచ్ఓ శాంతమ్మ,హెచ్ ఇ ఓ యాకయ్య,పి హెచ్ ఎన్ రజిని,సూపర్వైజర్లు వసంతకుమారి,షాహిన్ సుల్తాన,ఎంఎల్ హెచ్ పి వినీత్,ఏఎన్ఎం రమ,ఆశా వర్కర్లు మహేశ్వరి, శారద పాల్గొన్నారు.

# కరేగాంలో ఉచిత వైద్య శిబిరం

**-నరహరి రవి ఆధ్వర్యంలో...**

పోతంగల్ (తెలంగాణ పత్రిక) పీబ్రవరి 7. పోతంగల్ మండలంలోని కారేగాం గ్రామంలో హెల్త్ ప్లస్ ఫార్మసీ అండ్ మెడికల్ యజమాని నరహరి రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరంలో డాక్టర్ ఇంతియాజ్ బేగం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరం సందర్భంగా నరహరి రవి మాట్లాడుతూ....కోటగిరి సంజీవని ఆసుపత్రి ఫార్మసీ వారి సహకారంతో కారేగాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 2వందల మంది వైద్య పరీక్షలు చేసుకోవడం జరిగిందన్నారు ఈ శిబిరంలో గ్రామపంచాయతీ కార్యదర్శి క్యాకప్ప కారోబారి బాలు కోటగిరి బర్ల మధుకర్ డాక్టర్ ఇంతియాజ్ బేగం సంజీవని



ఆసుపత్రి సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు సాధించిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

**- పోలీసు క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 7. 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ గురువారం జిల్లా కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు.కరీంనగర్లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 క్రీడాల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 02 బంగారు పతకాలు, 05 -రజత మరియు 03-కాంస్యం పతకం సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు



ముందుగా క్రీడాకారులకు అభినందనలు లియజేసి బహుమాతులను అందజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పథకాలు సాధించిన వారిలో తిరుపతి, బాలరాజ్ కె అంకుష్ ఎన్ హరిచంద్ రాజేష్ పి ప్రవీణ్ ప్రభు తదితరులున్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్, కృష్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేషెంట్లకు వైద్యాధికారులు,సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలి






**-జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 07హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు,సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం రోజు భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ ను పరిశీలించి టి ఎస్ విలియమ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ (గ్రేడ్-2) విధులకు హాజరు కాకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య అధికారులు సమయపాలన పాటించాలని,లేనిచోచర్యలుతప్పవనివాచ్చరించారు.మందులకొరతలేకుండాచూడాలన్నారు.అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు..ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండాలని ఆదేశించారు.ఓ .పి రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ జనవరి నెలలో 23 , ఈడీలు ఉండగా 07 డెలివరీలు మాత్రమే చేశారని ,ఫిబ్రవరి లో 32 ఈ డి డి లు ఉండగా వాటిలో 01 డెలివరీ మాత్రమే చేశారని, వాటి సంఖ్య పెంచాలన్నారు.కలెక్టర్ స్వయంగా ఓ. పి రిజిస్టర్ లో గల నమోదు అయిన పేషంట్ కు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మంచిగా అందిస్తున్నారు ,సేవలు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గం గ్రేస్ బల్ తో సీఎం కప్ టర్నమెంట్ -2025

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి:07( తెలంగాణ దినపత్రిక ) నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.గ్రేస్ బల్ తో సీఎం కప్ టర్నమెంట్ -2025 ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా 26 జనవరి 2025 నా ప్రారంభించి 9 ఫిబ్రవరి 2025 తో ముగుస్తుంది.ఈ టర్నమెంట్ కీ 24 టీమ్ లతో మ్యాచ్ విజయవంతంగా జరుగుతుంది.సీఎం కప్ నిర్వాహకులు నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు.గుర్రాల మల్లేశం. నర్సాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జ్యోతి సురేష్. మాజీ ఎంపీపీ నర్సాపూర్ అంజినేయులు గౌడ్. టౌన్ ప్రెసిడెంట్ నర్సాపూర్ రిజ్వన్ భాయ్. బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నర్సాపూర్ రషీద్ భాయ్.బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సాపూర్ అజ్మట్ భాయ్. మైనారిటీ ప్రెసిడెంట్ నర్సాపూర్ మండలం.సాగర్. కాంగ్రెస్ నాయకులు అశోక్ కాంగ్రెస్ నాయకులు రవి శంకర్. కాంగ్రెస్ నాయకులు మన్సుర్. కాంగ్రెస్ నాయకులు.ఆధ్వర్యంలో



దిగ్విజయంగా జరుగుతుంది.ఈ కార్యక్రమానికి 7 జనవరి నా సెమీ ఫైనల్ మ్యాచ్ కీ మాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇవ్వటానికి మరియు టాస్ వెయ్యటానికి మెదక్ జిల్లా టీపీసీసీ సోషల్ మీడియా కోర్డినేటర్స్ కోలని మల్లేశం, ఎంవీస్ చక్రవర్తి, పుట్టి మల్లేశం ఆహ్వానించటం జరిగింది.

# వాలిబాల్ నెట్ బహుకరణ

పాలకుర్తి ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక):శుక్రవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పాలకుర్తి ఎస్సై మేకల లింగారెడ్డి విద్యార్థినులకు ఆడుకోవడానికి వాలీబాల్ మరియు నెట్టును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మేకల లింగారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా ముందుండాలని ఈ విధంగా ఉన్నప్పుడే శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ నవీన మాట్లాడుతూ ఎస్సై మేకల లింగారెడ్డి మంచి మనసుతో విద్యార్థినిలు ఆడుకోవడానికి నెట్టును, వాలీబాల్ అందించినారని వారిని కొనియాడారు,ఇట్టి కార్యక్రమంలో, పోలీస్ సిబ్బంది



మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# అనాధలుగా మారిన అక్కాచెల్లెళ్ళు

**-కాంగ్రెస్ నాయకులు అత్తరు ఇవ్వడానికి నిరాకరణ**
**-పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ కూడా రాలేదు**
**-మాజీ సర్పంచ్ కుమారుడు రథసారధిగా అంత్యక్రియలు చేశారు**
**-భాగ్య భార్గవిలకు దిక్కెవరు**

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07 కేరూర్ గ్రామంలో విషాదం నెలకొంది తల్లి మరణించడం తో ఇద్దరుఅక్కాచెల్లెళ్లు అనాథలు అయ్యారు. గ్రామంలో ఒక ఒంటరి మహిళా గత కొంతకాలంగా కేరూర్ గ్రామంలో నివాసం ఉంటోంది ఆవిడకు వెనక ముందు ఎవ్వరు లేక పొగ గత కొన్ని రోజులుగా బురగల్ల భేదేమ్మ అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం చనిపోయింది ఆమెకు ఎవరు లేరు కాబట్టి అనాధగా ఉంటుంది ఆమె అంత్యక్రియలు జరపడానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు నిరకరించారని గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ఆ శవాన్ని తీసుకెళ్లడానికి



వద్దు అని డ్రైవర్ కు చెప్పడం తో ట్రాక్టర్ డ్రైవర్ కూడా రాకపోవడం తో. కేరూర్ గ్రామ మాజీ సర్పంచ్ (కుమారుడు) ప్రభాకర్ మరియు గ్రామ యువకులు తన సొంత ఖర్చులతో , అంత్యక్రియలు చేశారు అంతేకాకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కు మాజీ సర్పంచ్ కుమారుడు ప్రభాకర్ రథసారధిగా వ్యవహరించి అట్టి అనాధ శవానికి అంత్యక్రియల నిర్వహించారు

# గౌడ సంఘం అధ్యక్షులుగా సుమన్ గౌడ్.

**-ఏకగ్రీవంగా చిన్న ముప్పారం కమిటీ ఎన్నిక..**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 7: మండలం లోని చిన్న ముప్పారం గ్రామ గౌడ సంఘం కమిటీని గౌడ కులస్తుల సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కారుపోతుల సుమన్ గౌడ్, ఉపాధ్యక్షులు గుండ్ల రామచంద్రు,ప్రధాన కార్యదర్శిగా కదిర అశోక్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా గాడి పెల్లి బుచ్చయ్య,కారుపోతుల విటల్,కారుపోతుల రాకేష్,సుదగాని వెంకట రాములు,రథం ముత్తయ్య,చిర్ర మల్లికార్జున్ సుదగాని రాజు,కొండ సంపత్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుమన్ గౌడ్ మాట్లాడుతూ..గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు,కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ నాయకులు భూక్య జంపన్న




మంగపేట(ములుగు)ఫిబ్రవరి,07 (తెలంగాణ పత్రిక) గోవిందరావుపేట మండలం పుడ్ ఫారం గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న మినీ మేడారం సమ్మక్క సారమ్మల జాతరకు ముఖ్యఅతిథిగా హాజరైన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజు గౌడ్ బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న పూజారి దేవుడు సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా కన్నుల పండుగ మినీ మేడారం సూట్ ఫారం సమ్మక్క సారలమ్మ జాతర ఈ కార్యక్రమం లో .లకావత్ నరసింహ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పూర్ణచందర్ చల్వాయి అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ సీనియర్, బొడిగా రఘువీర్, ఏనుగులసాంబశివరావు, టి రాజు,గుండారపు రాజు, విక్రమ్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ హెచ్ మహేందర్ జి కోరారు

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్-ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ, ఏపిఓ ల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం జారీ చేసిన పిఓ హ్యాండ్ బుక్ ను బాగా చదవాలని చెప్పారు. పిఓ, ఏపీవో వారికి కేటాయించిన విధుల ప్రకారం పోలింగ్ నిర్వహించాలన్నారు. పీవో పోలింగ్ కేంద్రంలో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రదర్శింప చేయడం, అభ్యర్థుల ఏజెంట్ల జాబితా పరిశీలన, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం వంటి అన్ని అంశాల పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక బ్యాలెట్ బాక్సులు ముందే తనిఖీ చేసుకోవాలని, పోలింగ్ కు ముందే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు తెరిచి చూపించాలని, అప్పుడే




ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలుస్తుందని అన్నారు. డిక్లరేషన్ అలాగే పోల్ ప్రారంభం వంటి వాటి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో శాంతిభద్రతలు, అలాగే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడే వారి వివరాలు అన్నింటి పట్ల పిఓ, ఏపిఓ లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రాధాన్యత క్రమంలో ఓటర్లు ఓటు వేయవలసి ఉంటుందని, ఇందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించిన వైలెట్ కలర్ స్కెచ్ పెన్ మాత్రమే వాడాలని ఈ విషయం ముందే ఓటర్లకు తెలియజేయాలని చెప్పారు. ఎన్నికలలో ఫారం -16 అత్యంత కీలకమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా తీసుకున్న బ్యాలెట్లు, ఓటింగ్ తర్వాత అప్పజెప్పే బ్యాలేట్ పేపర్ల విషయంలో తేడాలు లేకుండా చూసుకోవాలని, వినియోగించిన బ్యాలెట్లను సైతం సీరియల్ నంబర్ తో సహా వేసుకొని సమర్పించాలన్నారు. ఎన్నికలలో పిఓ డైరీ అత్యంత కీలకమని ఆయన తెలిపారు. అలాగే స్టాట్యూరీ నాన్ స్టాట్యూరీ కవర్లు వీటన్నిటి పట్ల అవగాహన కలిగి ఉండాలని, మరోసారి ఎన్నికలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పూర్తి జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ (ఏఆర్ఓ) వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సూపరిండెంట్ శివ కుమార్, ఎన్నికల శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.


# నాయికోటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు



తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 07)సదాశివపేట పట్టణంలోని స్థానిక బసవేశ్వర మందిరంలో జరిగినటువంటి నాయికోటి ఉమా దేవి, దయాకర్ ల ప్రథమ పుత్రిక వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వధువు లావణ్య వరుడు ప్రశాంత్ లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో చెల్మెడ అంజన్న, నాయికోటి వీరేశం, బోడగామా నాగభూషణం,ఉమేష్, కోల్కుందే వీరన్న, తాలెల్మ రాము, సోమ శంకర్ మరియు పి ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సిరిసిల్ల, ఫిబ్రవరి07,(తెలంగాణ పత్రిక)డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ లెవెల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు వీలుగా అవకాశం ఉన్న 2,3 ఉత్పత్తులను గుర్తించి వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నాబార్డ్, ఎం.ఎస్.ఎం.ఈ లు, జాతీయ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు తో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు, సిరిసిల్ల బ్రాండ్ తో వస్త్రాలు తయారు చేసే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.వీటికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్ గా ఉన్న ఎఫ్.పి.ఓ లకు ఎక్కువ మార్కెటింగ్ అందేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న వస్త్ర పరిశ్రమ నుంచి ఎగుమతులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు.టెక్స్ టైల్ రంగంలో ప్రపంచంలో ఎక్కడ ఎంత మేర డిమాండ్ ఉంది, ఎటువంటి వస్త్ర ఉత్పత్తులు ఎగుమతి చేయవచ్చు వంటి వివరాలను



పరిశీలించాలని, చేనేత కార్మికులతో రెగ్యులర్ గా సమావేశాలు, ట్రైనింగ్ లు నిర్వహిస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. మన దగ్గర యూనిక్ సేలింగ్ పాయింట్ ఉండాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న బి.ఎం.సి పూర్తి స్థాయిలో నడిచేలా చూడాలని, దీనికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పాడి రైతులతో సంప్రదింపులు జరిపి మన దగ్గర పాలు పోసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో కే.వి.ఎస్. శైలజా, పర్సనల్ ప్రైవేట్ సెక్రటరీ,%ూ/శీ% అదనపు



డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్స్, కామర్స్ %డ% ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, సాగర్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ %డ% టెక్స్టైల్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్,లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్.మల్లి ఖార్జున్, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు టి.హనమంతు,ఎం.ఏ. భారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 07, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని ప్రేజ్ఞాపూర్ ఔటర్ రింగ్ రోడ్ వద్ద శుక్రవారం ఉదయం ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. గోదావరిఖని ప్రాంతానికి చెందిన నలుగురు పనినిమిత్తం కారులో హైద్రాబాద్ వెళ్తున్న క్రమంలో ప్రేజ్ఞాపూర్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న లింగం (48), మహేష్ (44) లు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు,108 కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఒకరి పరిస్తితి విశమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్ కు తరలించారు. ఈ ఘటనపై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# నేడు జవహర్ నవోదయ విద్యాలయ (ప్రవేశ) ఎంట్రెన్స్ పరీక్ష

## -సిద్దిపేట జిల్లాలో ఉన్న పది కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు-లి డాక్టర్ అనురాధ, పోలీస్ కమిషనర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్గజ్వేల్ నియోజకవర్గం

ప్రతినిధి, ఫిబ్రవరి 07, (తెలంగాణ పత్రిక):ఈ నెల 8 న జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షను సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పది పరీక్ష కేంద్రాల వద్ద సిఆర్పిసి 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ డాక్టర్ అనురాధ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తేది 08-02-2024 న ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష జరుగు సమయములో పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని,




పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పరీక్ష సమయంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి అనురాధ మాట్లాడుతూ పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారులి గజ్వేల్ నియోజకవర్గంలో పరీక్షా కేంద్రాలు..1. గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.2. జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ప్రజ్ఞాపూర్.3. సాయి జిడిఆర్ హైస్కూల్ గజ్వేల్. 4. సెంట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్.5. సెంట్ పీటర్స్ హై స్కూల్ తూప్రాన్ రోడ్ గజ్వేల్.6. జవహర్ నవోదయ విద్యాలయం వర్గల్.7. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.8. జడ్పీహెచ్ఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్.9. తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్ల్స్ ముట్రాజ్ పల్లి, కేజీబీవీజీ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్. 10. సెంట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్. పై కేంద్రాలలో ప్రవేశ పరీక్షలు జరుగుతాయని డాక్టర్ అనురాధ పేర్కొన్నారు.

# మందకృష్ణ మాదిగ వాక్యలు సరైనవి కావు

## -పంబాల కుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు రౌతు హరికృష్ణ..

నర్సంపేట ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక)మరుగునపడిన పంబాల కులమును కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో గుర్తించి ఏ కేటగిరిలో చేర్చినందున మందకృష్ణ మాదిగ జీర్ణించుకోలేక పోతున్నారని వరంగల్ జిల్లా పంబాల కుల సంఘం అధ్యక్షుడు రౌతు హరికృష్ణ గురువారం దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పంబాలకులాన్ని ఏ కేటగిరిలో చేర్పించడం ఏమిటంటూ, పంబాల కులాన్ని ఉద్దేశించి మందకృష్ణ మాదిగ చేసిన తప్పుడు వాఖ్యలను పంబాల కులస్తుల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. అసెంబ్లీలో బిళ్ళును ఆమోదించి మూడు గ్రూపులుగా విభజించగా, ఏ గ్రూపులో నమోదైనటువంటి పంబాల కులంను ఇంకా మరుగునపడేసేలా విశ్వ ప్రయత్నాలు చేస్తూ, ఏ కేటగిరినుంచి పంబాల కులాన్ని లాగిపడేసే విధంగా మందకృష్ణ మాదిగ అబద్ధాల వ్యాఖ్యలు చేస్తున్నాడని పంబాల కుల సంఘం అధ్యక్షుడు రౌతు హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పంబాల కులంను ఏ గ్రూపులో తీసుకురావడంలో కుట్ర జరిగిందని కాంగ్రెస్



ప్రభుత్వాన్ని నిందించడం ఏమాత్రం సరైనది కాదని ఆయన అన్నారు. గంట చక్రపాణి ఒక ప్రొఫెసర్ స్థాయికి ఎదిగిన వ్యక్తి, ఆయనది పంబాల కులం ఆకులం ఏ గ్రూపులో ఎలా వస్తుందని మందకృష్ణ మాదిగ మాట్లాడిన మాటలు అవాస్తవమని ఆయన అన్నారు. అసలు గంట చక్రపాణి పంబాల కులమని ఏరోజు చెప్పుకోలేదని పంబాల కులం ఉద్యమాలలో ఎన్నడూ కూడా పాల్గొనలేదని, ఒక గంట చక్రపాణి ఎదిగినంత మాత్రాన పంబాల కులంలో ఉన్న వారందరూ ఎదిగినట్లుకాదని ఆయన అన్నారు. 2011 లెక్కల ప్రకారంగా వర్గీకరణ చేయవద్దని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినాము అయినా కూడా 2011 లెక్కల ప్రకారంగానే వర్గీకరణ చేసి మాయొక్క వెనుకబడిన కులాలకు అన్యాయం జరిగింది, మేము పంబాల కులం వారము దాదాపుగా లక్ష జనాభా కలిగి ఉన్నాము, మందకృష్ణ మాదిగ ఫ్రస్టేషన్లో పంబాల కులం మీద పడి మాట్లాడితే పంబాన కులస్తులు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. నేతకాని కులంవారు అత్యంత వెనుకబడిపోయి ఉన్నారని అతను అన్నారు,మరి నేతకాని కులములో గతంలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నారు, అంటే గంట చక్రపాణి పంబాల కులం నుండి ఒక ఉద్యోగిగా ఉంటే నేతకాని కులం నుండి చట్టసభల్లో ఉండడంపై సమాధానం చెప్పాల్సిన అవసరం మందకృష్ణ మాదిగకు ఉంది. బీజేపీ ఎజెండాతో కులాల మధ్య కొట్లాట పెట్టి రాజ్యాంగాన్ని తీసివేయాలనే కుట్రలో మందకృష్ణ మాదిగ పావుగా మారాడనేది స్పష్టమఫ్రస్టేషన్లో పంబాల కులం మీద పడి మాట్లాడితే పంబాన కులస్తులు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

నేతకాని కులంవారు అత్యంత వెనుకబడిపోయి ఉన్నారని అతను అన్నారు,మరి నేతకాని కులములో గతంలో ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నారు, అంటే గంట చక్రపాణి పంబాల కులం నుండి ఒక ఉద్యోగిగా ఉంటే నేతకాని కులం నుండి చట్టసభల్లో ఉండడంపై సమాధానం చెప్పాల్సిన అవసరం మందకృష్ణ మాదిగకు ఉంది. బీజేపీ ఎజెండాతో కులాల మధ్య కొట్లాట పెట్టి రాజ్యాంగాన్ని తీసివేయాలనే కుట్రలో మందకృష్ణ మాదిగ పావుగా మారాడనేది స్పష్టమవుతోందని ఆయన అన్నారు. కేవలం పంబాలకులం వారిని టార్గెట్ చేయడం అతనికి తగదని ఆయన మాట్లాడారు. ఏదేమైనా పంబాల కులం మీద మందకృష్ణ మాదిగతో పాటుగా మాజీ ఎంపీ వెంకటేష్ నేత చేసిన వ్యాఖ్యలను పంబల సంఘం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని రౌతు హరికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పంబాల కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజయ్య, జిల్లా గౌరవ సలహాదారులు గడ్డం మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ లింగమూర్తి, ప్రచార కార్యదర్శి మేదరి సురేష్, పంబాల నాయకులు బోడ దిలీప్, బోడ కిరణ్, బోడ రాజయ్య, మేదరి వీరమల్లు, మేదరి విజయ్, గడ్డం నరేందర్, బోడ చిన్న తిరుపతి, బోడ రాజనర్స్, బోడ రాజీరు, తదితరులు, పాల్గొన్నారు.

## ఇంకా ఇంకా పని చెయ్యి !

ఉద్యోగులు, కార్మికులు వారానికి 70 గంటలు పని చెయ్యాలని గత ఏడాది ఇన్ఫోసిస్ అధిపతి నారాయణ మూర్తి ఒక ప్రతిపాదన చేశారు. తాడిని తన్నే వాడుంటే వాడి తలను తన్నేవాడుంటాడు అంటారు కదా. అలానే ఇప్పుడు ఉద్యోగులు, కార్మికులు వారానికి 90 గంటలు పని చెయ్యాలని ఎల్ అండ్ టి కంపెనీ చైర్మన్ పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి సాధించి ప్రపంచంలోనే మన దేశం అగ్రగామిగా నిలవాలంటే ఆదివారాలు కూడా పనిచెయ్యాలని మరీ సెలవిచ్చారు. ప్రపంచంలోనే ఆర్థిక అసమానతలు అతి తీవ్రంగా ఉన్న దేశాల సరసన మనమూ ఉన్నాం. అయినా పెట్టుబడిదారులు మాత్రం కార్మికులు, ఉద్యోగులు ఎక్కువెక్కువ గంటలు పని చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారే తప్ప జీతాల పెంపుదల గురించి మాత్రం మౌనం వహిస్తున్నారు. అదనపు విలువలో కార్మికుల వాటా గత మూడు దశాబ్దాలుగా వేగంగా పడిపోతూ వస్తున్నది. కార్మికుల నిజ వేతనాలు స్థంభించిపోయాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సరిచూస్తే కొన్ని సందర్భాలలో ఈ నిజ వేతనాలు తగ్గు ముఖం పట్టాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో ఈ తరుగుదల పెరిగింది. ఇదే కాలంలో పెట్టుబడిదారులు ఆర్జించిన లాభాలు స్థూల జాతీయోత్పత్తితో పోలిస్తే ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. శత కోటీశ్వరుల సంఖ్య పెరిగింది. వీరి జీవనశైలి అగ్రగామి ధనిక దేశాల శత కోటీశ్వరుల జీవనశైలి స్థాయికి చేరుకున్నది. అంటే పెట్టుబడిదారులు ఈ స్థాయిలో సంపద పోగేసుకోవడానికి ప్రజలు, ముఖ్యంగా కార్మికులు, కష్టజీవులు త్యాగాలు చేసి పేదరికంలోకి దిగజారిపోవాలన్నమాట.ఏ సమాజంలో అయినా అదనపు విలువ సృష్టించేది శ్రామికులే. కానీ ఉత్పత్తి క్రమంలో కార్మికులు పడే కష్టంలో వెయ్యవ వంతు శ్రమ కూడా చెయ్యని వాళ్లు ఈ అదనపు విలువలో సింహ భాగాన్ని మింగేస్తున్నారు. ఈ అవకాశాన్ని దక్కించుకోవడానికి వాళ్లకి ఏవో అపారమైన తెలివితేటలు ఉన్నాయనుకోవడానికి లేదు. పోనీ ఏమన్నా 'రిస్క్' తీసుకుంటున్నారా అనుకోవడానికి%ౌ% అలాంటి రిస్క్ పర్యవసానాలను సామాజికం చేసే ఆర్థిక వ్యవస్థ ఉండనే ఉన్నది. మరయితే వాళ్లకి ఆ శక్తి ఎక్కడ నుండి వచ్చింది అంటే ఉత్పత్తి సాధనాల మీద వాళ్లకి ఉన్న హక్కుతోనే ఇది సాధ్యపడుతున్నదిఉత్పత్తి సాధనాల నుండి కార్మికులు పరాయీకరించ బడుతున్నారు. కష్టం అంతా వాళ్లే చెయ్యాలి. కానీ ఫలితం మాత్రం వాళ్లకి దక్కదు. అయినాగానీ పెట్టుబడిదారులు మరిన్ని లాభాలు ఆర్జించడానికి కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని మరీ మరింత కష్టం చెయ్యాలని కోరుకుంటున్నారు. నిజంగానే ఎక్కువ శ్రమించాల్సిన అవసరం, పని ఉంటే మన దేశంలో నిరుద్యోగులకు కొదవా? వాళ్లలో కొంతమందికైనా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించవచ్చుగా. కానీ యజమానులు, పెట్టుబడిదారులు ఆ పని మాత్రం చెయ్యరు. ఎక్కువమందిని పనిలో పెట్టుకుంటే జీతాల వ్యయం పెరిగి వాళ్ల లాభాలు తగ్గుతాయి. పైపెచ్చు కార్మికుల సంఖ్య పెరిగిన కొద్దీ వాళ్లు సంఘటితపడి యూనియన్‌లు పెట్టుకుని తమ బేరసారాల శక్తిని పెంచుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే వాళ్లు ఉన్న ఉద్యోగులు, కార్మికుల నుండే మరింతగా శ్రమ పిండుకోవాలని చూస్తారు. దాని కోసం పని గంటలు ఎక్కువ చెయ్యాలని చూస్తారు తప్ప దేశాభివృద్ధి, ఆర్థిక ప్రగతి, ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టడం వంటి మాటలు అన్నీ మెరమెచ్చుల కోసమే. నిజంగానే వాళ్లు మన దేశం ప్రగతి సాధించాలని కోరుకునే వాళ్ళయితే మరింత మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించి తమ నిజాయితీ నిరూపించుకోవాలి.కార్మికులపై అధిక పని గంటల భారంకార్పొరేట్ అధినేతలు కాస్త కళ్ళు తెరచి వాస్తవాలు ఏమిటో గ్రహించాలి. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ.యల్.ఓ) వెలువరించిన 2024 గణాంక నివేదికలను బట్టి చూస్తే మన దేశంలో కార్మికులు వారానికి సగటున 46.74 గంటలు పని చేస్తూ మొత్తం 170 దేశాలలో అత్యధిక గంటలు శ్రమ చేసే కార్మికులుగా 17వ స్థానంలో ఉన్నారు. మన తర్వాత స్థానంలో ఉన్న దేశాలు బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు. అత్యధిక పని గంటలు ఉన్నది భూటాన్ దేశంలో (వారానికి 54.44 గంటలు). ఆ తర్వాతి స్థానంలో ఉన్నది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (వారానికి 50.93 గంటలు). చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, మలేషియా, వియత్నాం, శ్రీలంక, క్యూబా, థారులాండ్, కొరియా వంటి అభివృద్ధి చెంతున్న దేశాలలో కార్మికులు భారతీయ కార్మికుల కన్నా తక్కువ గంటలు పనిచేస్తూ ఉన్నారు. అదే కెనడాలలో 32.24 గంటలు, నెదర్లాండ్స్‌లో 31.55 గంటలు, జర్మనీలో 34.24 గంటలు, బ్రిటన్‌లో 35.85 గంటలు ఫ్రాన్స్‌లో 35.9 గంటలు, అమెరికాలో 37.96 గంటలు పని చేస్తున్నారు. వారానికి 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం మొత్తం కార్మిక వర్గ సంఖ్య తేల్చి చూస్తే అత్యధికంగా ఉన్న మొత్తం 170 దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉన్నది. 49 గంటలు అంతకు మించి పని చేస్తున్న కార్మికుల శాతం భూటాన్‌లో 61.3 శాతంగా ఉంది. రెండవ స్థానంలో ఉన్న మన దేశంలో ఇది 51.4 శాతంగా ఉన్నది. కాబట్టి ప్రపంచంలోనే 49 గంటలకు మించి శ్రమ చేసే కార్మికులు అత్యధికంగా మన దేశంలో ఉన్నందుకు%ౌ%అదుపు లేకుండా వారి శ్రమను ఈ రకంగా దోచుకునేందుకు అవకాశం దక్కినందుకు కార్పొరేట్ యజమానులు, పెట్టుబడిదారులు పండుగ చేస్కోవాలి.కార్మికులు, ఉద్యోగులతో ఎక్కువ పని చేయించుకుని తక్కువ వేతనాలు ఇవ్వడంలో భారతీయ పెట్టుబడిదారులు అంతర్జాతీయంగా పోటీ ఇచ్చే స్థాయిలో ఉన్నారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గించుకోవడానికి అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి బదులు కార్మికుల మీద చేసే వ్యయాన్ని తెగ్గోసే దగ్గరి మార్గాన్ని ఎంచుకున్నారు. పెట్టుబడిదారీ విధానం తొలి దశలో పెట్టుబడిదారీ వర్గం ఎంచుకున్న మార్గం ఇది. అదనపు విలువ పోగేసుకోవడానికి కార్మికులతో ఎక్కువ గంటలు పని చేయించుకునేవారు. ఈ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పంతొమ్మిదవ శతాబ్దం అంతా యూరప్, అమెరికా దేశాల్లో కార్మికవర్గం సమరశీల ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా రోజుకి 8 గంటల పని దినం అమలులోకి వచ్చింది. దీనితో పెట్టుబడిదారులు నికర అదనపు విలువకు బదులు సాపేక్ష అదనపు విలువ గడించడం మీద దృష్టి పెట్టారు. అంటే కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి ఉత్పాదక శక్తిని పెంచే మార్గాన్ని ఎంచుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికుల ఉత్పాదకత రెట్టింపు అయ్యేలా చూశారు. జీతాలు, పని గంటలు పెంచకుండా కార్మికుల నుండి అదనపు ఉత్పత్తిని దోచుకోవడం మొదలు పెట్టారు.

# త్వరలో గౌరమ్మ కుంట సర్వే..!

**- ప్రభుత్వ భూముల పరిరక్షణలో కఠినంగా వ్యవహరిస్తాం**
**- చెరువు శిఖాలలో నిర్మాణాలుచేయడం చట్టరీత్యా నేరం**
**- కుకునూరుపల్లి మండల తహసిల్దార్ సుజాత**

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 07,(తెలంగాణ పత్రిక):చెరువు శిఖాలలో నిర్మాణాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కుకునూరుపల్లి తహసిల్దార్ సుజాత అన్నారు. తెలంగాణ పత్రికలో ప్రచురితమైన ఈ నిర్మాణం సక్రమమేనా..!? అనే శీర్షికపై వచ్చిన ప్రత్యేక కథనానికి స్పందించిన తహసిల్దార్ సుజాత ఆ నిర్మాణాల పట్ల సర్వే జరిపి చట్టబద్ధం కాకుంటే తొలగిస్తామని స్పష్టం చేశారు. చెరువు శికాలలో చెరువు కట్టలపై గదులను నిర్మాణం చేసుకున్న వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించబోమని ఆమె అన్నారు. గౌరమ్మ కుంటలో ఉన్న నిర్మాణం ప్రభుత్వ భూమిలో ఉందా..!? లేక ప్రైవేటు భూమిలో


నూతన తహసీల్దార్ సుజాతకు పరీక్ష..!?
- చెరువుల పరిరక్షణలో తహసీల్దార్ పాత్ర ఎలా ఉండనుంది..!?
- తహసీల్దార్ బదిలీతో నిలిచిన గౌరమ్మ కుంట సర్వే..!?
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతున్న ప్రజలు..!?
- సర్వత్రా ఆసక్తిగా మారిన గౌరమ్మ కుంట సర్వే..!?

ఉందా..!? అనే విషయం పట్ల సర్వే జరిపి త్వరలోనే నిజాలను నిగ్గు తెలుస్తామన్నారు. ప్రభుత్వ అధికారులుగా ప్రజలకు వచ్చినా అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత తమపై ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా భవిష్యత్తులో తమ చర్యలు ఉండనున్నాయన్నారు. సమాజంలో జరిగే విషయాలు తమ దృష్టికి రావాలంటే పత్రికలే శరణ్యం అని ఆమె అన్నారు. ప్రభుత్వ



భూములలో జరిగే నిర్మాణాలను తమ దృష్టికి తీసుకురావడంలో పత్రికలు చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె అన్నారు. త్వరలోనే గౌరమ్మకుంటలో సర్వే జరిపి అక్కడ చేపట్టిన నిర్మాణం అక్రమం అని తేలితే దానిని తొలగించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. చట్టానికి ఎవరు కూడా అతీతం కాదని ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని ఆమె సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా....

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి**
**- కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో వంగ మహేందర్ రెడ్డి అర్చనలు**
**- సెంటిమెంట్ దేవాలయంలో పి ఆర్ టి యు టిఎస్ నామ పత్రాలకు ప్రత్యేక పూజలు**

నంగునూరు/సిద్దిపేట, ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలికి (ఎమ్మెల్సీగా) పీ ఆర్ టీ యూ అధికారిక అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగ మహేందర్ రెడ్డి, కవిత దంపతులు సిద్దిపేట నియోజక వర్గంలోని చారిత్రక, (నంగునూరు మండలం కోనాయిపల్లి) సెంటిమెంట్ ఆలయం అయిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నామ పత్రాలను స్వామివారి పాదాల వద్ద పెట్టి అర్చనలు చేశారు. స్వామి సన్నిధిలో నామ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి మహేందర్ రెడ్డిని ఆశీర్వదించారు. ప్రత్యేక పూజల అనంతరం పి ఆర్ టి యు కార్యకర్తలతో కలిసి వెళ్ళి సిద్దిపేటలోని రంగధాంపల్లి చౌరస్తాలో అమరవీరుల స్థూపానికి నివాళులు



ర్పించారు. ఇక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి సిద్దిపేట పాత బస్టాండ్ చౌరస్తాలోని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవకే తన జీవితం అంకితం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటివరకు ఎమ్మెల్సీలు పని చేసిన వారు వారి కోటా కింద మంజూరైన ఎమ్మెల్సీ అభివృద్ధి నిధులను విద్యారంగానికి కాకుండా ఇతర రంగాలకు కేటాయించారని తెలిపారు. తాను ఎమ్మెల్సీగా విజయం సాధిస్తే ఎమ్మెల్సీ కోటా కింద మంజూరయ్యే నిధులను ప్రభుత్వ పాఠశాలల కోసమే ఖర్చు చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు వీఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు వివిధ సౌకర్యాలు కల్పించానని చెప్పారు. ఎమ్మెల్సీగా గెలిస్తే




జీవితాంతం విద్యారంగ, ఉపాధ్యాయ, సమాజ సేవకు పునరంకితం అవుతానని అన్నారు. తన అభ్యర్థిత్వానికి మ్యాండేట్ ఇచ్చిన పి ఆర్ టి యు నాయకత్వానికి కార్యకర్తలకు, అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్న ఇతర ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిఆర్టియు, ఇతర అధ్యాపక సంఘాల కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కరీంనగర్ వెళ్లి నామ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లం దామోదర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లు గారి ఇంద్రసేనా రెడ్డి, ఆదరాసుపల్లి శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కురవి మండలంలోని ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 7, శుక్రవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని, కురవి మండలం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు, చేసి పిల్లలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా రుచి చూచారు,ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని పరిశుభ్రంగా అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని వంటచేసే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు వండిన వంటలను స్వయంగా తిని పరిశీలించారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం



విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు



నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపాల్ ,ఆర్సిఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు.

# బినెట్ విస్తరణ, రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

**- కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనన్న రేవంత్ రెడ్డి**
**- మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్న ముఖ్యమంత్రి**
**- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదన్న రేవంత్ రెడ్డి**

ాలంగాణ కేబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. తాను మాత్రం ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదన్నారు.ప్రతిపక్ష నేతలపై కేసుల విషయమై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. కేసుల విషయంలో చట్ట ప్రకారం వెళతామన్నారు. ప్రతిపక్ష నేతలను త్వరగా అరెస్ట్ చేసి జైల్లో వేయాలనే ఆలోచన తమకు లేదన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తాము పని చేస్తున్నామని ఆయన అన్నారు.అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తాము కుల గణన సర్వే చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. కుల గణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లవుతుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగినట్లు తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, రెండ్రోజుల్లో ప్రకటన ఉంటుందని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదుతాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌ను కోరలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాహుల్ గాంధీతో తన అనుబంధంపై తెలియని వాళ్లు మాట్లాడితే తనకేం సంబంధమన్నారు.



ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయని ఆయన తెలిపారు.పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే తాను ముందుకు సాగుతానన్నారు. వ్యక్తిగత నిర్ణయాలు ఉండవన్నారు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. తనకు పని చేసుకుంటూ వెళ్లడమే తెలుసునని, ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

# బతికిన సర్కారు బడి..

## పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు - కంప్యూటర్ ల్యాబ్,లైబ్రరీ - ఆదర్శంగా నిలుస్తున్న సర్కారు బడి



సర్కారు బడి

**తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మక కథనం.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక) దేశ భవిష్యత్తు తరగతి గదిలోని రూపుదిద్దు కుంటుంది అంటారు పెద్దలు. అలాంటి ఓ సర్కారు బడి మూసివేతకు సిద్ధమవుతున్న క్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడి సంకల్పం సర్కారు బడి రూపురేఖల్ని మార్చేసింది. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందిస్తూ సర్కార్ బడిఎందరికో ఆదర్శం అవుతుంది. కార్పొరేట్ స్థాయిలో కాకపో యినా ఉన్నంతలో విద్యార్థులకు కావలసిన సౌకర్యా లను సమకూర్చుతూ 60కి పడిపోయిన విద్యార్థుల సంఖ్యను 302 కు పెంచి సర్కారు బడి బతికించిన నేపథ్యంపై "తెలంగాణ పత్రిక' విశ్లేషణాత్మక కథనం..

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఒకనాడు జిల్లాలోనే ప్రత్యేకమైనది. ఒకనాటి సిరిసిల్ల పాత తాలూకా పరిధిలోని మొదటి పాఠశాలగా గుర్తింపు పొందిన సర్కారు బడి కాలక్రమంలో వస్తున్న మార్పులకు లోనైయింది. 2018 పాఠశాలలో చదువుతు న్న విద్యార్థుల సంఖ్య 60కి పడిపోయింది. ఓ ప్రధానోపా ధ్యాయుడీ సంకల్పం పూర్వ విద్యార్థుల సహకారం పూర్తిగా బడి రూపురేఖల్ని మార్చేసింది. ప్రధానంగా సిరిసిల్ల కార్మిక క్షేత్రంలో ఎక్కువగా నేత కుటుంబాలు ఉంటాయన్న విషయం తెలిసిందే. ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు అందేలా ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ప్రస్తుత పోటీ ప్రపంచంలో సర్కారు బడి విద్యార్థులు కూడా పోటీ పడగలరన్న నమ్మకాన్ని ఆత్మవిశ్వాసాన్ని ఇప్పుడు సర్కార్ బడి అందిస్తుంది. సిరిసిల్ల పట్టణంలోని పద్మా నగర్, అంబిక నగర్,బివైనగర్ ,తారక రామా నగర్, గణేష్ నగర్ తో పాటు ఇప్పుడు బడిలో 302 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారు.

బడిలో పిల్లలతో మాట్లాడిన ప్పుడు అనేక అంశాలపై అనర్గళంగా మాట్లాడారు. బడిలో చేరేందుకు ఇక్కడ బోధన అందిస్తున్న పద్ధతులు తమను ఆకర్షించాయంటూ చెబుతున్నారు.

**కంప్యూటర్ ల్యాబ్...**

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ పై పరిజ్ఞానం కల్పించాలన్న సంకల్పంతో పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేసి ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నారు. కేవలం ఈ బడిలో చదువు తున్న విద్యార్థులకే కాకుండా ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా అవకాశం కల్పిస్తున్నారు.

**లైబ్రరీ...**

విద్యార్థులకు కేవలం చదువు పట్ల మాత్రమే కాకుండా సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలో ఏర్పాటు చేసిన లైబ్రరీ ఎంతో దోహదం చేస్తున్నట్లు విద్యార్థులు "తెలంగాణ పత్రిక"తో తెలిపారు. పుస్తకాలకి, కంప్యూటర్ విద్యకి పరిమితం కాకుండా క్రీడల్లో కూడా తగిన ప్రోత్సాహం లభిస్తుందని పలువూరు విద్యార్థులు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేకంగా నిలుస్తుంది. జిల్లాలోని అనేక మండలాల్లో ఉన్న అనేక పాఠశాలలో విద్యార్థుల శాతం పడిపోతున్న క్రమంలో జిల్లా కేంద్రంలోని సర్కార్ బడి 80% హాజరుతో కళకళలాడు తుంది. పెరుగుతున్న విద్యార్థులతో "సర్కారు బడి 'ఆదర్శంగా నిలుస్తుంది. క్యాజువల్ సెలవులు కూడా వాడుకోకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసమే తపన పడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మిగిలిన పాఠశాలలకు ఆదర్శం కావాల్సిందే.




కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు

## పేద విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచాలనే..

**- చకినాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు.**

సర్కారు బడిలో చదువుకునేది నిరుపేద విద్యార్థులే. టెక్నో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు ప్రభుత్వం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసాం. ఉపాధ్యాయుల శ్రమకు ప్రతిఫలంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పేద విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగాలని ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నా..



## తరచూ వాల్‌నట్స్ తింటే ఆ క్యాన్సర్‌లు మీ దరిదాపుల్లోకే రావు..

బాగా ఖరీదైన వాల్ నట్స్‌ను ఒకప్పుడు బాగా డబ్బులు ఉన్నవారు మాత్రమే తినేవారు. అందుకే ఖరీదైన పంట కావడం, డిమాండ్ తక్కువగా ఉండటం కారణంగా చాలా తక్కువగా వాల్ నట్స్‌ను సాగుచేసే వారు. అయితే వాల్ నట్స్‌తో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిసిన తర్వాత వీటికి డిమాండ్ పెరిగింది. మధ్యతరగతి ప్రజలు కూడా వాల్‌నట్స్‌ను తమ ఆహారంలో బాగం చేసుకుంటున్నారు. దాంతో విదేశాల్లో ఉత్పత్తి అయ్యే టాప్-10 వ్యవసాయ ఉత్పత్తుల్లో వాల్‌నట్స్ కూడా చేరాయి. మరి వాల్‌నట్స్‌తో ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..

**గుండెకు:** వాల్‌నట్స్‌లో ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడం లో కీలకంగా పనిచేస్తాయి. నిజానికి ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే గింజల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వీటిలో ఉండే ప్రత్యేక గుణాలు గుండెజబ్బుల నుంచి రక్షణనిస్తాయి.

**మెదడుకు:** వాల్‌నట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని వృద్ధాప్యంతో వచ్చే మానసిక క్షీణతను నెమ్మదించేలా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవి మీ జ్ఞాపకశక్తిని పెంచడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయి.



**గట్ ఆరోగ్యం:** మీపేగులు, పేగులలోని బ్యాక్టీరియా సూక్ష్మజీవులు కూడా మీరు ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో అవసరం. వాల్‌నట్‌లు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. క్లినికల్ ట్రయల్స్‌లోనూ ఇదే విషయం వెల్లడైంది. ప్రతిరోజూ వాల్‌నట్స్‌ను తినేవారు ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియా ను కలిగి ఉన్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి.

**క్యాన్సర్ నివారణ:** మీ గట్‌లోని సూక్ష్మజీవులు వాల్‌నట్‌లలో ఉండే సమ్మేళనాలను తీసుకుంటాయి. తర్వాత యురోలిథిన్ సమ్మేళ నాలను ఉత్పత్తి చేస్తాయి. ఈయురోలిథిన్ సమ్మేళనాలు కొన్ని క్యాన్సర్‌ల ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయి.

## నారీ నారీ నడుమ మురారి



హీరో శర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రానికి 'నారీనారీ నడుమ మురారి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. శర్వానంద్ నటిస్తున్న 37వ చిత్రమిది. సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను అగ్ర నటులు బాలకృష్ణ, రామ్‌చరణ్ విడుదల చేశారు. 'ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. ఆద్యంతం వినోదాత్మకంగా సాగు తుంది. శర్వానంద్ పాత్ర గత చిత్రాలకు భిన్నంగా ఉంటుంది. అత్యున్న తసాంకేతిక ప్రమాణాలతోతెరకెక్కించబోతున్నాం' అని మేకర్స్ తెలిపారు. సాక్షి వైద్య, సంయుక్త కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జ్ఞానశేఖర్, కథ: భానుభోగవరపు,సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణ సంస్థలు: ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు.

## తమిళ, కన్నడలో అవకాశాలు...

'బేబీ' చిత్రం కథానాయిక వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపుతిప్పింది. ఈ సినిమాలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు వరించింది. ప్రస్తుతం సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటూ కథాబలమున్న చిత్రాలనే అంగీకరిస్తున్నది వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఈ భామ తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ సరసన 'జాక్' చిత్రంలో నటిస్తున్నది. మరికొన్ని పెద్ద చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సొగసరికి తమిళం, కన్నడ ఇండస్ట్రీల నుంచి కూడా భారీ ఆఫర్లొస్తున్నట్లు తెలిసింది. అక్కడ రెండు చిత్రాలకు ఆమె సైన్ చేశారని సమాచారం. ఈ ఏడాది తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో కూడా మంచి విజయాలను సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తున్నది వైష్ణవి చైతన్య. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకుంటుంది వైష్ణవి చైతన్య. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ కొత్త ఏడాది నటిగా తనను మరో మెట్టెక్కిస్తుందనే నమ్మకంతో ఉంది వైష్ణవి చైతన్య.

## అవమానాలే పెట్టుబడిగా..

కలలు కనడం చాలా సులభం. వాటిని నెరవేర్చుకోవడమే కష్టం. కానీ ఎంతోమంది తమ కలలని సాకారం చేసుకుంటారు. ప్రగతిబాటలో నడుస్తారు. అలాంటి వారిలో ఒకరే కేరళకి చెందిన మహ్మద్ యాసిన్. 29 ఏళ్ల ఈ యువకుడు ఇటీవల కేరళ జ్యుడిషియల్ సర్వీస్ ఎగ్జామ్‌లో రెండో ర్యాంకు సాధించాడు. మెజిస్ట్రేట్‌గా నియమితుడయ్యారు. ఈ లక్ష్యం సాధించడం వెనుక ఆయన ఎన్నో అవరోధాలు అధిగమించారు. అవమానాలు భరించారు. అతని గురించి చెప్పుకోవాలంటే 'విలయూర్ పేపర్ బాయ్'గా అతని జీవితం మొదలైన దగ్గర నుండి తెలుసుకోవాలి. యాసిన్ తండ్రి యాసిన్‌కి మూడేళ్లప్పుడు కుటుంబం నుండి దూరంగా వెళ్లిపోయాడు. తమ్ముడిని, తనని ఆశా వర్కర్ అయిన తల్లే పెంచి, పోషించింది. ఒంటరి తల్లి పెంపకంలో సమాజం అతన్ని చిన్నచూపు చూసింది. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు. తల్లి కష్టం చూడలేని యాసిన్ కుటుంబం కోసం ఏడేళ్ల నుండే పనులకు వెళ్లేవాడు. సౌకర్యాలు పొందడం, లగ్జరీగా ఉండడం చిన్నారి యాసిన్‌కి అస్సలు తెలియదు. పేపర్ బారుగా, పాలబ్బాయిగా, నిర్మాణరంగ కూలీగా, పెయింటర్‌గా, ఫుడ్ డెలివరీ బారుగా ఏ పని ఉంటే ఆపనికి వెళ్లడం అతని దినచర్యగా ఉండేది.'అమ్మ మమ్మల్ని చాలా కష్టాలు పడి పెంచింది. కానీ అందరూ మమ్మల్ని చులకనగా చూసేవారు. సరిగ్గా పెరగడం లేదని అవమానించేవారు. మా ప్రతి కదలికను ఎగతాళి చేసేవారు. అవమానాలే నా పెట్టుబడి. పేదరికం కారణంగా స్కూల్లో కూడా అవమానాలు ఎదుర్కొన్నాను. సరిగ్గా చదవడం లేదని చాలాసార్లు తరగతి గది నుండి బయటికి పంపేశారు. నా వ్యక్తిగత పరిస్థితులు నా చుట్టూ ఎన్నో విషమపరిస్థితులను తీసుకొచ్చాయి' అంటారు యాసిన్. ప్రతి కూలతలనే సానుకూలతలుగా మలచుకుని యాసిన్ విద్యాభ్యాసం పూర్తిచేశారు. 2019లో ఎర్నాకులం లా కాలేజీలో డిగ్రీలో చేరారు. ఇక్కడ కూడా యాసిన్‌ని అతని పేదరికం వెంటాడింది. కాలేజీ ఫీజుల కోసం ఫుడ్ డెలివరీ బారుగా మారారు. పగలు కాలేజీకి వెళ్లడం, రాత్రుళ్లు కొచీలో డెలిరీ బారుగా విధులు నిర్వహించే వారు. మొదట్లో సాధారణ విద్యార్థి గా ఉన్న యాసిన్ నెమ్మదిగా చదువుపై దృష్టిపెట్టారు. లా మొదటి సంవత్సరం కంటే రెండో ఏడాది నుండి మెరుగైన ప్రతిభతో రాణించారు. యూనివర్శిటీ టాపర్లలో ఒకరిగా నిలిచారు. ఎల్ఎల్‌బి పూర్తిచేసిన తరువాత 2023 నుండి లాయర్‌గా అద్భుత ప్రదర్శన కనబరిచారు. 'అవుట్ స్టాండింగ్ లాయర్' అవార్డు అందుకునేంతగా ఆయన పనితీరు ఉండేది.

'నా ఉన్నత చదువంతా సెకండ్ హ్యాండ్ బుక్స్‌తోనే సాగింది. ఇతరులు వాడేసిన బట్టలనే కట్టుకునేవాడిని. మసీదు వాళ్లు దానం చేసిన బియ్యం, పప్పులతోనే మా రోజు గడిచేది. ఇలాంటి పరిస్థితుల్లో నాకు సాయంగా నిలబడిన ప్రతి ఒక్కరికీ నేను రుణపడి ఉంటాను. నాసీనియర్ అడ్వకేట్ సాహుల్ హమీద్ ఇచ్చిన ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోను. ఆయన తన ఆఫీసులో నాకుచోటిచ్చారు. ఆ వెసులుబాటు నాకుఎన్నో మెట్లు పైకి ఎదగడానికి సాయం చేసింది' అని తన ప్రయాణంలో చేయూతనిచ్చిన ప్రతిఒక్కరినీ యాసిన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. లాయర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టిన రెండో ఏడాదే మెజిస్ట్రేట్‌గా నియమితులవ్వడం సాధారణ విషయం కాదు. ఎంతో కఠోరదీక్ష కావాలి. ఈ కల చాలామందికి ఉంటుంది. కానీ యాసిన్ లాంటి వారు మాత్రమే దాన్ని చేరుకుంటారు. అయితే ఈ విజయం పట్ల యాసిన్ ఏమనుకుంటున్నారో ఆయన మాటల్లోనే తెలుసుకుందాం. 'ఇక్కడితో నా గమ్యం పూర్తవ్వలేదు. జీవితం ఎన్నో సవాళ్లని మన ముందుంచుతుంది. అయితే నేను బలంగా ఒక్కటి నమ్ముతాను. నిన్నటి కంటే ఈరోజు చాలా బాగుంటుంది'

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 7):జహీరాబాద్ పట్టణంలోని ఎస్.వి.కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ మరియు వాసవి ఫంక్షన్ హాల్ లో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## మహాకాళి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కేటీఆర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహాకాళి అమ్మవారి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిరిసిల్ల శాసనసభ్యులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు వారికి అర్చకులు వేదమంత్రాలతో స్వాగతం పలుకుతూ ఆశీర్వాదం అందించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రెడ్డి సేవ సంక్షేమ సంఘం కుల బాంధవులు గ్రామ ప్రజలు తోపాటు వివిధ గ్రామాల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు వారికి రెడ్డి సేవా సంక్షేమ సంఘం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు

## నిరుత్సవ పడవద్దు మాదిగ మాదిగ ఉప కులాలకువిజ్ఞప్తి




ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 7:ఎల్లారెడ్డిపేట మండలం తో పాటు వివిధ మండలాలలో గ్రామాలలోఎమ్మార్పీఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ మాదిగవేల గొంతకల్లు లక్షల డబ్బులతో శుక్రవారం రోజు ఏడు తారీఖున హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వాయిదా వేయడం జరిగినది మళ్లీ డేటు ప్రకటించేంతవరకు మాదిగ మాదిగ ఉప కులాలు పెద్ద మనసుతోటి అర్థం చేసుకొని నిరాశ పడవద్దు అని త్వరలోనే డేటు ఇస్తారుకాబట్టి అందరం సిద్ధంగా ఉండాలి అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలు కుల బంధువులు అందరూ సహకరించాలని తెలిపిన జరుగుతుంది మందకృష్ణ మాదిగ చేసే సూచనలు ఆదేశాలు మేరకు పనిచేయాలని అన్నారు ప్రతి గ్రామంలో ఐక్యంగా ఉంటూ దండోరా వేస్తూ త్వరలో జరగబోయే హైదరాబాద్ ప్రోగ్రాం విజయవంతం చేస్తారని ఆశిస్తున్నానుమనకు రావలసిన అంత వాటా రాలేదు కాబట్టి 11 శాతం మనకు రావాలి అందుకని మేధావుల తోటి మాట్లాడి ఆలోచన చేస్తున్నారు మీరందరూ అర్థం చేసుకుంటారని తెలిపారు

## డి టి ఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక




తుర్కపల్లి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండలంలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షునిగా సిహెచ్ మహేష్, ప్రధాన కార్యదర్శిగా కె శ్రీశైలం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోజు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయునిపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ పాఠశాలల మీద తల్లిదండ్రులకు నమ్మకం ఏర్పడుతుందని ఆ దిశగా ఉపాధ్యాయ సంఘం పని చేయాలని అన్నారు .నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు? ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నాల సత్తయ్య, బి అశోక్ ,డి ప్రవీణ్ ,ఎస్ ఎస్ పి చౌహన్ ,కె సుధారాణి, పి సరిత, పి దశరథ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ ఎంతో కీలకం..! సద్వినియోగం చేసుకుంటే బాగుపడతారు..

# దుర్వినియోగం చేసుకుంటే చెడిపోతారు..!

### - అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి-మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్ట ప్రకారం నేరం..!-గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 07, (తెలంగాణ పత్రిక):విద్యార్థి దశ ఎంతో కీలకమని, సద్వినియోగం చేసుకుంటే బాగుపడతారణు, దుర్విని యోగం చేసుకుంటే చెడిపోతారని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం చట్టప్రకారం నేరమని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళిలు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న మహతి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్ మరియు తదితర అంశాల గురించి మరియు ట్రాఫిక్ నిబంధనల గురించి గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, భరోసా సిబ్బంది గజ్వేల్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకం దీనిని సద్వినియోగం చేసుకున్న వారు బాగుపడతారు, దుర్వినియోగం చేసుకున్న వారు బాధపడతారని, అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరము మరియు చట్ట ప్రకారం నేరమని, సరదాకు మోటార్ సైకిల్ నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా శుక్రవారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి, గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి, అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, తదితర అంశాల గురించి, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667 435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని, రాంగ్ రూట్ లో వాహనాలు నడపవద్దని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకున్నారని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా ధరించాలని తెలిపారు.



ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఒక రోడ్డు ప్రమాదం మానసికంగా శారీరకంగా ఆర్థికంగా మనిషిని కృంగదీస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ షబానా ముంతాజ్, ఉపాధ్యాయులు గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య , కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం



పోతంగల్ తెలంగాణ పత్రిక పిబ్రవరి 7: పోతంగల్ మండల కేంద్రంలోని మంజీరా పాఠశాలలో పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రమేష్ తెలిపారు. ఈ శిక్షణ కేంద్రంలో మహిళలు పాల్గొని టైలరింగ్ శిక్షణ పొందాలని సూచించారు ఈ శిక్షణ నెల రోజులపాటు ఉచితంగా నేర్పబడుతుందని అన్నారు. మండల కేంద్రంలోని మహిళలు ఈ శిక్షణను సద్వినియోగపరుచుకోవాలని నిర్వాకులు రమేష్ కోరారు.

## తప్పుల తడకగా బిసి కులగనన ప్రభుత్వం మరో మారు కులగనని నిర్వహించాలి

### మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్

నల్లబెల్లి ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీల కులగణన తప్పుడు తడకలా ఉందని రాష్ట్ర ప్రభుత్వం మరో మారు పునరాలోచన చేసి మళ్లీ కూనగనన నిర్వహించి బీసీలకు గతంలో కంటే తగ్గిన 11 శాతాన్ని కలిపి పారదర్శకంగా కుల గణన నిర్వహించాలని మున్నూరు కాపు సంఘం నల్లబెల్లి మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమగ్ర సర్వేలో బయటపడిన బీసీల కులగణన శాతం ఎక్కువగా కనిపించినప్పటికీ నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనలో 11% బీసీ కులాలు తక్కువగా



ఉన్నట్లు చూపించడం బాధాకరమన్నారు. ఈ 11% తగ్గించి బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరిచిందనిచేశారు. ఈ తప్పుల తడకగా ఉన్న కుల గణనను అసెంబ్లీలో ప్రవేశపెట్టకుండా మరో మారు ప్రతిష్టాత్మకం గా పారదర్శకం గా బీసీల కులగనన ప్రభుత్వం నిర్వహించి రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న బీసీలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ సూచించిన విధంగా అన్ని వర్గాల బీసీలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ కులాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టి మా బీసీల హక్కులు సాధించుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించిన కలెక్టర్: పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07: నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్, మెదక్, ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని భీంగల్, వేల్పూర్, పెర్కిట్, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్ టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్ర వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేరువేరుగా ఎంపిక చేసిన పోలింగ్ స్టేషన్లలో లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా లేవా అని పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనము నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థిని విద్యార్థుల కోసం వండిన అన్నం, కూరలతోపాటు పాఠశాలలకు కేటాయించిన బియ్యం నిల్వలు, కూరగాయలు ఇతర సరుకులను పరిశీలించారు.

భీంగల్ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసిన దుప్పట్లు, కాస్మోటిక్ కిట్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కూడా వీటి పంపిణీ జరిగిందా అని ఆరా తీశారు. పలు తరగతి గదులకు వెళ్లి బోధన తీరును పరిశీలించిన కలెక్టర్, బాల బాలికలకు పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా ప్రణాళిక బద్ధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతిలో అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లతో విద్యార్థులం దరూ ఉత్తీర్ణత సాధించేలా వారిని అన్ని విధాలుగా సన్నదం చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్, స్థానిక అధికారులు ఉన్నారు.

## వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూసే చర్యలతో పాటు పంచాయతీల్లో ఇంటిపన్ను వసూలు వందశాతం పూర్తి చేయాలి-కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 7:– పంచాయితీలో వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇంటి పన్ను వసూలు, వన మహోత్సవం, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీలో ఇంటి పన్ను వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రానున్న వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, చేతి పంపులు, బోరు బావుల పనితీరును పర్యవేక్షించి, అవసరమైన చోట మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. తీవ్రమైన నీటి ఒత్తిడి గల మండలాలను గుర్తించి ఆయా మండలాల్లోని గ్రామాలలో నీటి సమస్యను అధిగమించేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పన్ను వసూలు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు గ్రామాల్లో వసూలు చేసిన ఇంటి పన్ను వసూలు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వసూలు చేసిన పన్నులకు చలానాలు కట్టి, సంబంధిత ఖాతాల్లో జమచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ని రకాల వ్యాపారస్తుల వాణిజ్య లైసెన్సులను




వంద శాతం పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి గ్రామాల్లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలన్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో తనిఖీ చేసి నివేదికలను పంపాలన్నారు. గ్రామాల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. మండలస్థాయి అధికారులకు గ్రామీణ స్థాయి అధికారులపై నియంత్రణ కలిగి ఉండాలన్నారు. అధికారులు, సిబ్బంది తమ విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీఓలు, ఎంపిఓలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి సిపిఐ కార్యదర్శి.



తుర్కపల్లి ,ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలివేరు దుర్గయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనిమీద ఆధారపడి జీవిస్తున్న కూలీలకు సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్య చూపి సకాలంలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలిలకిస్తున్న 600కూలి నుంచి 700 రూపాయలు పెంచాలని, పురుషులతో సమానంగా మహిళలకు కూడా వేతనాలు చెల్లించాలని కోరారు. గతంలో జరిగిన ఉపాధి హామీలో అవకతవకలపై విచారణ చేపట్టి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిహామీలో పనిచేయని వారికి కూడా జాబ్ కార్డులు ఇస్తున్నారని, ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## జనసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు టోర్నమెంట్

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 7:కోరుట్ల నియోజకవర్గం లోని వెంకటాపూర్ గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో జనసేన కోరుట్ల నియోజకవర్గ పార్టీ తరపు నుండి విజేతలకు కి మెమొంటోస్ అందజేయడం జరిగింది ఈ సందర్భంలో ఓడ్నాల రామారావు జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఇలా అన్నాడు ప్రతి గ్రామం నుండి చాలామంది యువత ఇలాంటి క్రీడల్లో రాణించాలని మరియు పిల్లలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలని కోరుతున్నాను ఈరోజే జనసేన పార్టీ గుర్తింపు వచ్చిన రోజు కారణంగా తెలంగాణలో జనసేన పార్టీ చాలా యాక్టివ్‌గా ముందుకు దూసుకు వెళ్తుందని స్థానిక ఎలక్షన్లో గ్రామ సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా మరియు మున్సిపాలిటీలో వార్డ్ మెంబర్ గా జనసేన పార్టీ నుండి గ్లాస్ గుర్తుపై పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసైనికులు అడ్లగట్ట సురేష్, మాసం విజయ్, చిలివేరి సాయికృష్ణ, కట్ట రంజిత్, మధుకర్, చారి, జంపయ్య రాజేందర్, ప్రేమ్ కుమార్, మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## డ్రోన్ సహాయంతో ఎయిమ్స్ కు షాంపిల్ల పంపిణీ



తుర్కపల్లి, ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో డాక్టర్ రుచిర ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా టీబి శాంపిల్ లను ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్ కి పంపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దయామని, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు మంగ, అంబికా, బుజ్జి సుజాత, జ్యోతి, లతా, అంగన్వాడీ ఆయమ్మ మాధవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల ఆటో బోల్తా.. పలువురికి గాయాలు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:– ఫిబ్రవరి 7:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది నేడుచెర్లలోని లారీల ఆఫీస్ ప్రాంగణంలో బస్సు ఆటో ఒకదానికొకరు ఢీకొని ఆటో బోల్తా పడింది. దీంతో పలువురికి తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలిపారు పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో ఆస్పత్రులు తరలించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు నూతన మున్సిపల్ కమిషనర్



పెబ్బేరు ఫిబ్రవరి07( తెలంగాణ పత్రిక):పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని వనపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు

## గడ్డివాము దగ్ధం 60వేల ఆస్తినష్టం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 07 :ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన హుజూర్ నగర్ పట్టణం చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సుందరయ్య నగర్ కాలనీ కూ చెందిన పర్వత వీరాస్వామి పశువుల కోసం గడ్డిని నిల్వచేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పంటించడంతో మంటలు అంటుకున్నాయి. ఈ విషయాన్ని హుజూర్ నగర్ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అయితే అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. దాదాపు రూ.60వేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వీరస్వామి వాపోయాడు. తనకు గిట్టని వ్యక్తులు మంటలు అంటించారని అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపాడు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాణోతూ సారంగపాణి

నల్లబెల్లి ఫీబ్రవరి 07 (తెలంగాణ పత్రిక): గుండ్లపహడ్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చింత కొమురెల్లి తండ్రి సమ్మయ్య(80) మృతి చెందగా పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు .బానోత్ సారంగపాణి.కొమురెల్లి తండ్రి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు .పరమార్శలో క్లస్టర్ భాద్యులు కొత్త పెల్లి కోటి లింగా చారి , గాంధే శ్రీను వాస్ గుప్తా, గూగు లోతు సారయ్య , మాజీ ఉప సర్పంచ్ కూస రాజి రెడ్డి, కొండొజు వెంకన్న , ఎర్ర రవి , తదితరులు పాల్గొన్నారు



# ఛలో వర్ని బహిరంగ సభ కాగడల ప్రదర్శన ర్యాలీ విజయవంతం చేయండి

## బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్....



కోటగిరి (తెలంగాణ పత్రిక) పిబ్రవరి 7:హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఛలో వర్ని కార్యక్రమాన్ని వేలాది మంది హిందువులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోటగిరి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ....హిందూ దేవాలయాలను ఎండోమెంట్ నుండి విముక్తి చేసేవరకు జరిగే పోరాటానికి హిందువులందరూ మద్దతు తెలుపేందుకు శనివారం సాయంత్రం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని అంబేత్కర్ చౌరస్తా నుండి రామాలయం వరకు నిర్వహించే కాకడాల ర్యాలీ బహిరంగ సభను వేలాది మంది హిందువులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లాలో ఉన్న ప్రముఖ దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నందున స్థలాలు కబ్జాకు గురౌతున్నందుకు జిల్లా కేంద్రంలోని శంభుని గుడి చుట్టూ స్థలాన్ని ఆక్రమించుకుని అన్యమతస్థులు ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేయడం జరుగుతుంద న్నారు. హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి వ్యవస్థాపకు డు, దేవాలయాల పరిరక్షణ కోసం రెండు రాష్ట్రలలో చారిత్రక పాద యాత్ర నిర్వహించి దేవాలయాల పరిరక్షణకు ఆజ్యం పోసిన మహనీయులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ వస్తుంన్నందున హిందువులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. మన దేవాలయాలను కాపాడుకునే బాధ్యత మనమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఛలో వర్ని కార్యక్రమానికి మద్దతిచ్చి కాకడాల ర్యాలీ,బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

# భూ నిర్వాసితులకు న్యాయం చెయ్యాలి

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్..



చిగురుమామిడి,ఫిబ్రవరి07 (తెలంగాణ పత్రిక):డీ -4 లింకు %ా% 21 కెనాల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామ భూ నిర్వాసితులు చేస్తున్న నిరాహార దీక్షలకు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ శుక్రవారం సంఘీభావం తెలిపారు.

శుక్రవారంతో రిలే నిరాహార దీక్షలు మూడు రోజులకు చేరుకున్నాయి. సందర్భంగా తాళ్ల నరేష్ మాట్లాడుతూ లింక్ కెనాల్ ద్వారా 31 మంది రైతులు సుమారు 7.5 ఎకరాల విలువైన భూమిని కోల్పోతున్నారని తెలిపారు.లింకు కాల్వను దారి మళ్లించాలని డిమాండ్ చేశారు.కెనాల్ ద్వారా ప్రయోజనం దేవుడెరుగు.. తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు.రైతులకు న్యాయం జరిగేంత వరకు ధర్మసమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో, కాల్వ తవ్వకం విషయంలో పునరాలోచిస్తామని అధికారులు తెలిపినట్లు రైతులు తెలిపారు.రిలే నిరా హార దీక్షలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఎనగందుల అనిల్ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులు బండి సందీప్, శంకర్ బాబు, మహేందర్, సిద్ధార్థ ,రవి తేజ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీ.యూ.డబ్ల్యూ.జె (ఐ.జె.యూ) లక్ష్యం



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 7: జర్నలిస్టులకు అండగా ఉంటూ, వారి సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీ.యూ.డబ్ల్యూ.జె) ( ఐ.జె.యూ అనుబంధం) పని చేస్తోందని సీనియర్ జర్నలిస్ట్, ఐ.జె.యూ కోరుట్ల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు బీవీ రంగారావు, ఐ.జె.యూ కోరుట్ల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు సకినవీటి సత్యారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కోణార్క్ గార్డెన్ లో యూనియన్ జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లె రాము ఇటీవల కోరుట్ల కోర్టు బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొంది కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించిన సందర్భంగా అల్లె రాము ను శాలువాతో సన్మానించారు. అలాగే ఐ.జె.యూలో నూతనంగా చేరిన సియాసత్ సీనియర్ రిపోర్టర్ సలీమ్ ఫారుఖీ కి నూతన సభ్యత్వం రసీదు అందజేశారు. అలాగే మహారాష్ట్రలో అవార్డు పొందిన సలీమ్ ఫారుఖీని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఎల్లవేళలా జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మహ్మద్ ముబీన్, మిట్టపల్లి వెంకటరమణ, కొండ్లెపు అర్జున్, వనతడుపుల నాగరాజు, కట్టెకోల సురేష్, కోడూరి ప్రేమ్ , బాలె అజయ్, మహ్మద్ అలీ, కోయల్కర్ ప్రవీణ్, అరిసెల్ల మనోహర్, సంగ మహేష్, కంచి రమేష్, మహ్మద్ మాజ్, రాచర్ల సుమన్, బాలె మహేష్, మహ్మద్ ఖైజర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండలంలో బెల్ట్ షాపుల దందా...?

## - అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల వినతి- జర భద్రంగా వ్యాపారం చేస్తా- నా ఇష్టం.... నన్ను అడిగేది ఎవరు ?- ఎక్సైజ్ శాఖ అండదండలతోటే రెచ్చిపోతున్న మద్యం సిండికేట్ గాళ్లు



పినపాక నియోజకవర్గప్రతినిధి,, పిబ్రవరి 07,,తెలంగాణ పత్రిక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో ప్రతి వీధిలో నాలుగు నుంచి ఐదు బెల్ట్ షాపులు అధికారికంగా నడుస్తున్నాయని సమాచారం అధికారులకు తెలిసినా కూడా వారు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. వైన్ షాపుల నుంచి





అధికారులకు నెలవారి వాటాలు “ భద్రం “గా ముడుపులు అందిస్తున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. బెల్ట్ షాపుల మూలంగా మందుబాబుల కుటుంబాలు రోడ్డున పడి లబోదిబోమంటున్నారు. అశ్వాపురం మండలంలో మద్యం వ్యాపారులు కొత్తదందాకు తెరలేపి సంవత్సరకాలం పూర్తయిందని రెండో సంవత్సరం మొదలైన సందర్భంగా కోటర్ కు 20 రూపాయల నుంచి 30 రూపాయలు పెంచుతూ నిబంధనలను తుంగలో తొక్కి మొండికుంట అశ్వాపురంలో సిండికేట్ పాయింట్లు ఏర్పాటు చేసి ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారు. మద్యం వ్యాపారులు కనుసన్నలోనే జోరుగా నడుస్తున్న రిటైల్ షాపుల్లో ఎమ్మార్పీకి మించి అమ్మకాలు జరుగుతున్నాయి. మండలం వ్యాప్తంగా ఒక్కొక్క వైన్ షాప్ పరిధిలో వంద నుంచి 500 బెల్ట్ షాపులు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ శాఖ అధికారులు అండదండలతోనే ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి ఒక్కో బాటిల్ కు 30నుంచి 50 రూపాయలు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అశ్వాపురం సిండికేట్ పై పత్రికల్లో కథనాలు వస్తున్నా కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో ఎదురు చూడాలి అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## మోడల్ స్కూల్ లో జాయినింగ్ కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పటి నరేష్ కుమార్



పెబ్బేరు ఫిబ్రవరి07 ( తెలంగాణ పత్రిక ):పెబ్బేరు ఆదర్శ పాఠశాలలోని 2025-26 విద్యా సం.గాను ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పెబ్బేరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పుంటి నరేష్ కుమార్ తెలిపారు. 6వ తరగతిలో 100సీట్లతో పాటు 7,8,9,10 తరగతుల్లో ఖాళీ ఉన్న సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## భద్రాచలం నియోజకవర్గం ఎస్సి సెల్ చైర్మన్ రావుల నరేంద్ర కుమార్(నాని )



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి. 7 భద్రాచలం నియోజకవర్గం ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో భద్రాచలం నియోజకవర్గం ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ గా నియా మితులైన రావుల నరేంద్ర కుమార్(నాని ) మాట్లాడుతూ. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగా పార్టీ నడవడికలతో క్రమశిక్షణతో ముందుకు వెళ్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని నా యొక్క ఈ నియామకానికి సహకరించినటువంటి నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క . మంత్రి వర్యులు సీతక్క .మంత్రివ ర్యులు తుమ్మల నాగేశ్వరరావు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగిరి ప్రీతం.మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య. ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవి కుమార్.లకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అలాగే వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



తెలంగాణ పత్రిక /, రంగారెడ్డి జిల్లా బ్యూరో :శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు, పోచమ్మ బస్తి వాసులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్. పుష్ప మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీర్ రాజ్, యువ నాయకులు తోకల మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.యువ నాయకుడు తోకల మురళీకృష్ణ లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప ఆశ్రయంగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సంక్షేమ పథకం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు మేలు జరుగుతోందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యారంగంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది

పెబ్బేరు ఫిబ్రవరి07 ( తెలంగాణ పత్రిక)బీజెపి పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల మహాసభను మండల కేంద్రంలోని స్వర్ణ భారతి కళాశాలలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని,విద్యరంగంపై ప్రభుత్వ శ్రద్ధ పెట్టాలని అన్నారు.విద్యాకమిషన్ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజులను పెంచాలని చేసిన నిర్ణయం పునారాలోచన చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం విద్యాఅభివృధికి రానున్న రాష్ట్ర బడ్జెట్లో మరిన్ని నిధులు కేటాయించి, సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశం ,రాష్ట్రంలో అనేక సవాళ్లు విద్యారంగం ఏదుర్కోంటుందని తెలిపారు. కేంద్రం ఉన్నత విద్యలో తీసుకుని రావాలని అనుకుంటున్న యూజిసి మార్గదర్శకాలు తక్షణమే ఉపసంహరణ చేయాలి.ఇప్పటికే కేంద్ర బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించి విద్య ప్రైవేటీకరణ,కార్పోరేటీకరణ కోసం బాటలు వేసింది.బిజెపి పాలనలో మరింత విధ్వంసానికి విద్యారంగం గురవుతుంది.బిజెపి విద్యావ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,కేశవర్ధన్,జ్యోతి, నవ్య, స్పందన,శైలజ,తదితరులు పాల్గొన్నారు.



## మంకీ గన్ వాడకం, వరిలో సమగ్ర సస్యరక్షణ పై అవగాహన



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 07 : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు కె . స్ఫూర్తి,జి.స్రవంతి,టి. నిషిత, నస్రానా బృందం శుక్రవారం రాజపేట మండలంలో కోతుల బెడదకు చెక్ పెట్టేలా మంకీ గన్ వాడకంపై రైతులకు ప్రజలకు అవగాహన కల్పిం చారు. వరిలో సమగ్ర సస్యరక్షణ పై అవగాహన కార్యక్రమం : ప్రస్తుత పరిస్థితులలో రైతులు ఎక్కువగా వరిని సాగు చేస్తున్న కారణంగా వ్యవసాయంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు కే.స్ఫూర్తి,జి.స్రవంతి,టి. నిషిత,నస్రానా వరిలో క్రిమి కీటకాలను నివారించుటకు వివిధ మార్గాలను రైతులకు తెలిపారు.వారి అనుమానాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ప్రజలు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే

### బీసీ నాయకురాలు చీకూరి లీల గౌడ్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి ఫిబ్రవరి 07 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ నాయకురాలు చికూరి లీలావతి అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణనలో బీసీ లు 56 శాతం పైగా గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే లో పారదర్శకత లేదని బీసీ జనాభాను దాదాపు 40లక్షలు జనాభాను తక్కువ చేసి చూపించారు బీసీ విద్యార్థులకు అన్యాయం జరిగే సర్వే రిపోర్ట్ ను తక్షణమే పక్కన పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. అదే విధంగా బీసీ లు 52 శాతం నుండి 46 శాతం తగ్గినట్లుగా చూపటం దారుణమని, తక్షణమే వాస్తవాలతో కూడిన సర్వేను చేసి రాహుల్ గాంధీ మాట ప్రకారం బీసీ కులాలకు న్యాయము చేయాలని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి 71 వ పురుషుల కబడ్డీ ఛాంపియన్స్ లో సూర్యాపేట ప్రథమ స్థానం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 7తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4 నుండి 7వ తారీకు వరకు ఆదిలాబాద్ జిల్లా లో జరిగిన సీనియర్స్ రాష్ట్ర స్థాయి 71వ పురుషుల కబడ్డీ చాంపియన్షిప్ లో సూర్యాపేట జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించిన క్రీడాకారులకు నేరేడుచర్ల మండలం కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి కార్యదర్శి పంగ సైదులు మరియు సీనియర్స్ క్రీడాకారులు అభినందనలు తెలియజేసారు....

## మానవత్వం చాటుకున్న బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07:నేషనల్ హైవే 65 రుద్రారం ప్రాంతంలో ఒక వ్యక్తి టూ వీలర్ పై వెళ్తూ డివైడర్ ను తగ్గిలి కింద పడటం తో తలకు చాలా గట్టిగా గాయం అవ్వడం తో, హైదరాబాద్ నుండి వస్తున్న జ్యోతి పండాల్ అంబులెన్స్ కి కాల్ చేసి ఆ వ్యక్తికి సహాయం చేయడం జరిగింది ప్రజలు టూ వీలర్ వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ నీ ధరించి డ్రైవింగ్ చేయాలని జ్యోతి పండాల్ అన్నారు



## బీసీలకు అన్యాయం చేస్తున్న

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడం ఖాయం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07:నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు... తెలంగాణ ప్రభుత్వం కులగణన గొప్పగా చేసాము, మా అంత గొప్ప పార్టీ,గొప్ప నాయకులు దేశంలో ఎవరు లేరన్నట్టు అసెంబ్లీ లో తీర్మానం పెడుతున్నాం అని బీసీ వర్గం ప్రజలను మోసం చేసే కుట్ర అసెంబ్లీలో జరిగిందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ సోదరి, సోదరిమనుల ఓట్ల కోసం కాంగ్రెస్ చేసిన పెద్ద డ్రామా అని గత ప్రభుత్వం లెక్కల ప్రకారం 1.85 కోట్ల పైగ అంటే 51% ఉంటే ఇప్పుడు కాంగ్రెస్ లెక్కల ప్రకారం 1.65 కోట్లు అంటే 46.25% నిర్ణయించిందని మరి దాదాపు 21 లక్షల బీసీలు ఏమైనారు అని ప్రశ్నించారు 10 ఏళ్ల నుండి బీసీలు ఏమైనా అంతరించిపోతున్న వర్గంగా ప్రభుత్వం భావిస్తుందా ప్రశ్నించారు.దీని వల్ల లక్షల బీసీ కుటుంబాలు తమ రిజర్వేషన్ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.అసలు ఈ బీసీ కులగనన పేరుతో కాంగ్రెస్ ఒక పెద్ద కుట్ర చేయబోతుందని అది అందరు గమనించాలన్నారు 10. 8% బీసీ ముస్లిం అని వారిని బీసీలో కలిపే కుట్రకు కాంగ్రెస్ పునుకుందన్నారు. కాంగ్రెస్ నాయకులు బీసీ బిడ్డలకు ఈవిదంగా అన్యాయం చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్న.హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనేది ఉంటుందా%ా%?ముఖ్యమంత్రి రేవంత్ %ఽ% మంత్రివర్గం మతిలేని చేష్టలు చేస్తూ తెలంగాణ బిడ్డలను మోసం చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ తీర్మానం చేసినం కేంద్రం అమోదించాలి అంటే అడ్డమైన తీర్మానాలు చేసి కేంద్రానికి పంపితే కేంద్రం ఎందుకు అమోదిస్తుందని ప్రశ్నించారు.బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలి దానికి మేము వ్యతిరేకం కాదని కానీ బీసీ కులగనన పేరుతో మైనారిటీ వర్గాన్ని బీసీలో కలిపే కుట్ర చేసినట్లు మాకు అనుమానం వస్తుందని ముందు ప్రభుత్వం దానికి స్పష్టం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగనన ఓ తప్పుల తడక అనడానికి ఆ పార్టీ ఎమ్మెల్సీ ఆ రిపోర్ట్ ను తగలబెట్టడమే అందుకు నిదర్శనం అన్నారు, తూ తూ మంత్రాంగ నిర్వహించిన సర్వే కాకుండా నిజమైన బీసీల లెక్కలు తేల్చలని డిమాండ్ సారు.కాంగ్రెస్ కు బీసీ బిడ్డల పైన నిజంగా చిత్త శుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఎందుకు సముచిత న్యాయం కల్పించలేకపోతున్నారో సమాధానం చెప్పాలన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలు ఏమైనాయి అవి ఏ గంగలో కలిపారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 15 వ పేజీలో హామీ ఇచ్చిన విధంగా %-% ఐదేళ్లలో బీసీల సంక్షేమ కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని హామీ ఇచ్చారు కానీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేవలం 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్లో కేటాయించచందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ సారు.నిజంగానే బీసీలపై ప్రేమ ఉంటె రాబోయే బడ్జెట్ లో ఇచ్చిన హామీ ప్రకారం 20వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు.మహాత్మా జ్యోతిరావు పులే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు హామీ ఎందుకు నెరవేర్చలేదన్నారు కనీసం మొన్న జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో సబ్ ప్లాన్ అయినా ఏర్పాటు చేస్తారు అంటే అది లేకపోయే అని విమర్శించారు.బీసీ యువత ఉన్నత విద్య, ఉపాధికి వడ్డీలేని 10 లక్షల రుణాల ఊసే లేకపోయే అన్నారు. అంతే కాకుండా మూడు లక్షల రూపాయల ఆదాయమున్న ప్రతి బీసీ కుటుంబానికి పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తా అన్న హామీ ఏమైందన్నారు. ఇప్పటివరకు 6వేల కోట్ల బకాయితో బీసీ బిడ్డలను చదువుకు దూరం చేసే కుట్ర తప్పితే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ విద్యార్థులకు చేసింది ఏమి లేదని మండిపడ్డారు.బీసీ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేసి బీసీ విద్యార్థులకు న్యాయం యాలని డిమాండ్ చేసారు.ప్రతి మండలంలో ఒక గురుకులం అన్నారు. దాని పురోగతి ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ గురుకుల డిగ్రీ కాలేజ్ అన్నారు.. వత్సరం గడిచిన వాటి ఊసే లేదన్నారు.బీసీలకు 10 లక్షల వడ్డీ లేని రుణమిస్తా అని చెప్పారు.. ఒక్క బీసీ బిడ్డకు అయినా రుణం ఇచ్చారా ? ఒకవేళ ఇస్తే ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో బీసీ కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు ఒక్కదానికైనా కనీసం శంకుస్థాపన చేసారా అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 2వ దశ గౌడ్ర పంపిణీ ఏమైందన్నారు,గౌడన్నలకు 5 ఎకరాలు భూమి ఈత వనాల కోసం ఇస్తామన్నారు ఎంతమంది గౌడ అన్నలకు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రిజ ర్వేషన్ అంశంతో రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారు తప్ప నిజంగా చిత్తశుద్ధి అంటే బీసీలకు ఇచ్చిన హామీలు అన్ని అమలుచేసి ప్రజాక్షేత్రంలో ఓట్లు దగాలని డిమాండ్ చేసారు.బీసీలకు ఇచ్చిన ప్రతి హామీలనెరవేర్చకుంటే రేవంత్ సర్కార్ ను బీసీ బిడ్డలు కూల్చడం ఖాయం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎక్స్ రే సైతం ఉచితంగా

# నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది





పినపాక నియోజకవర్గ ప్రతినిధి ,, ఫిబ్రవరి 07,, తెలంగాణ పత్రిక :క్షయ (టీబీ) మహమ్మారికి చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు.నిక్షయ్ శిబిర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని ఏలిచెట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 సంవత్సరం పూర్త య్య నాటికి దేశంలో వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ముందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగుతున్నాయని తెలిపారు . క్షయ అంటువ్యాధి కావడంతో ఒకరి నుంచి మరొకరికి సోకకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం 'నిక్షయ్ శిబిర్' కార్యక్రమానికి శ్రీ కారం చుట్టిందని, ఇందుకు 100రోజుల ప్రణాళిక తయారు చేసిందని తెలిపారు. ప్రత్యేకంగా ఎక్స్ రే ద్వారా చెస్ట్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు.టీబీ మహమ్మారి ఒకరి నుంచి మరొకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని,చాలామంది పరీక్షలు చేసుకునేందుకు ముందుకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు, వారితో సన్నిహితంగా ఉన్నవారికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి ముదిరితే మరణాలు సంభవించే అవకాశాలున్నాయన్నారు. మందులు సకాలంలో వాడితే ఆరునెలల్లోపు వ్యాధి నయమవుతుందన్నారు . ఇందులో రెండు రకాల వ్యాధి ఉండగా, ఊపిరితిత్తుల కు వచ్చిన వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. ఇతర శరీర భాగాలకు వచ్చిన టీబీ విస్తరించకుండా ఉంటుందన్నారు. వెంట్రుకలు, గోళ్లు మినహా అన్ని భాగాలకు టీబీ వ్యాప్తి చెందని ప్రజలకు హామీ అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో ఎక్స్ రే టెక్నీషియన్ లహరి, టీబీ అలర్ట్ ఇండియా ఎన్జీవో వెంకటేశ్వర్లు, టీపీఎస్టీఎస్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, ఎమ్మెల్యే హెచ్ పి సువ్వు, రామరాజు, ఏఎన్ఎంలు ఈశ్వరి, నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు

## రాజపేట మండలంలో సాగునీటి కోసం సాగుతున్న ఉద్యమం

## ముఖ్యమంత్రి ఇతర మంత్రులకు పోస్టు కార్డులతో విన్నపం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 07 : సాగునీటి కోసం రాజపేట మండలం రైతు జేఏసీ వినూత్న రీతిలో నిరసన ఉద్యమాలు కొనసాగిస్తున్నే ఉన్నారు.శుక్రవారం అందులో భాగంగా ముఖ్యమంత్రి పలువురు మంత్రులకు పోస్ట్ కార్డుల ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేసి పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగించారు.జెఏసి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఐలయ్య,జిల్లా మంత్రి వెంకట రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి,ఇరిగేషన్ మంత్రి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పోస్ట్ కార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రాజపేట మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,రాజపేట మండలం రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య,చింతల దాస్,గంధ మల్ల సురేష్,కోయ రాజనర్సు,నీలం రాజయ్య, వద్ది భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.సాగునీరు జలాలు అందించాలంటూ, కాల్వల ద్వారా గొలుసు కట్టు చెరువులను నింపాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం, ప్రభుత్వ విప్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు సాగునీటి ఉద్యమం ఆగదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్,టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు స్పష్టం చేశారు.



## శ్రీ విద్యాభారతి పాఠశాల విద్యార్థి విద్యార్థునులు ఘనంగా నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 7. తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి పాఠశాల నందు విద్యార్థులచే ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ బోయిని లింగయ్య విద్యార్థి, విద్యార్థునులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లయ్య, ఉపాధ్యాయులు నసీరుద్దీన్, వెంకట గోపాల్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయునులు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొని స్వపరిపాలన దినోత్సవమును ఘనంగా నిర్వహించారు.



## వృధాగా పోతున్న నీరు పట్టించుకోని అధికారులు.. 'తెలంగాణ పత్రిక కథనానికి స్పందన'





దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి07(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ పైపుకు బిగించిన గేట్ వాల్ నుండి చాలా రోజులుగా నీరు వృధాగా పోతున్న వార్త శీర్షిక శుక్రవారం ప్రచురి తమైనది.స్పందించిన ఎంపీడీవో జైపాల్ రెడ్డి, మిషన్ భగీరథ అధికారులు మరమ్మతులు చేయించారు. నూతన గేట్ వాల్ ను పైపుకు అమర్చి ప్రజలకు నీటి సమస్య లేకుండా చెయ్యడం జరిగిందన్నారు.

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన అధికారులు


తెలంగాణ పత్రిక

అధికారుల చర్యలు ఎప్పుడో.. మురుగు తొలగేదెప్పుడో..?



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి07(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఎస్సీ కాలనీ(మాల కుంట)లో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల, బాలుర సమీకృత వసతి గృహం వద్ద మురికి కాలువ చెత్త, చెదారాలతో దోమలతో మురుగు నీరు నిండుకున్న వార్త శీర్షిక శుక్రవారం ప్రచురితమైంది.స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి మురికి నీరు నిండుకున్న కాలువను శుభ్రం చేయించారు.ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని, స్వచ్ఛ మున్సిపల్ కు ప్రజలు అందరు సహకరించాలన్నారు.

## కేసీఆర్ కు శ్రీ మల్లికార్జున క్షేత్ర ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



వర్గల్, ఫిబ్రవరి, 07 (తెలంగాణ పత్రిక):వర్గల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున క్షేత్ర ప్రతిష్ట మహోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనుండగా శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు మాజీ జెడ్పిటిసి బాలుయాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నేతలు ఎర్రవల్లిలోని ఫాంహౌజ్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. యాదవుల కులదైవమైన శ్రీ మల్లికార్జున స్వామితో పాటు శ్రీ భ్రమరాంబిక, శ్రీ కేతమ్మ విగ్రహాలు ప్రతిష్టించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన దృష్టికి తెచ్చారు. ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని, ప్రతిష్ట మహోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని కేసీఆర్ చెప్పినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, యాదవ సంఘం బాధ్యులు బిక్షపతి యాదవ్, యాదయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊర్లను ముంచిన హరీష్... ఉత్తరం డ్రామాలాపు..?

### - 2016లోనే చెల్కలపల్లికి ప్యాకేజి ఇస్తున్నట్టు నోటిఫికేషన్- 10 ఏండ్లు మంత్రిగా ఉండి ఏం చేశావ్?- హరీష్ రావు

### చెల్కలపల్లి గ్రామా ప్రజలకు క్షమపణ చెప్పాలి- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు/సిద్దిపేట, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక): గత ప్రభుత్వం హాయంలో 10 ఏండ్లు మంత్రిగా ఉండి చెల్కలపల్లి గ్రామంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నమ్మించి నట్టేట ముంచి ప్రజల ఉసురుపోసుకున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ మండిపడ్డారు. గురువారం ఆయన చిన్నకోడూరు మండల పరిధిలోని అన్నపూర్ణ ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న చెల్కలపల్లి గ్రామన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి మీసం మహేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న అన్నపూర్ణ ప్రాజెక్ట్ నిర్మాణం లో ముంపునకు గురైన చెల్కలపల్లి, కాసారంపల్లి ఎల్లయ్య పల్లి గ్రామాలకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా ఓకే ప్రాజెక్టుకు రెండు రకాల నష్టపరిహారలు పక్క నియోజకవర్గ పరిధిలోని అంతగిరి గ్రామానికి ఒకరకంగా పరిహారం అందించి నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన ఘనత హరీష్ రావుకే దక్కిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో హరీష్ రావ్ ఎన్నికల సమయంలో చెల్కలపల్లి గ్రామాన్ని ఏకగ్రీవం పేరుతో ఓట్లు దండుకొని మంత్రిగా ఉండి అధికారుల ఆదేశాలతో 2016 లోనే చెల్కలపల్లి గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి గ్రామాన్ని మొత్తం ప్యాకేజి ఇస్తున్నట్టు నోటిఫికేషన్ రిలీజ్ చేసి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేస్తే.. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులను హరీష్ రావు ప్రచార రథన్ని గ్రామంలోనికి రాకుండా గ్రామస్తులు అడ్డుకొని తరిమేసిన సంగతి మర్చిపోయావా అని ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక ఈ గ్రామ ప్రజలపై ముసలి కన్నీరు కారుస్తూ ఇప్పుడు ఉత్తరాల పేరుతో డ్రామాలు ఆడటం



సిగ్గుచేటన్నారు. గత ప్రభుత్వంలో ఊరిలో అన్నపూర్ణ ప్రాజెక్ట్ లో మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రాజెక్ట్ పనులు చేస్తుంటే బండరాళ్లకు ఇష్ట అనుసారంగా పేలుడు పదార్థాలు పెడితే ఇండ్లకు బిటలు పారుతున్నాయి అని పనులు అడ్డుకొని ధర్నాలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు పోలీసులను పెట్టి ఠాణకు తరలించారు తప్ప.. పరిష్కారం చూపలేదాన్నారు. హరీష్ రావు చేసిన పాపం వల్ల ఇప్పుడు గ్రామస్తులు 17 రోజులుగా ధర్నా చేస్తుంటే జిల్లా మంత్రులు, ప్రభుత్వం ద్రుష్టికి కాంగ్రెస్ నాయకులం తీసుకువెళితే వారికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ ను పంపిచారన్నారు. అది తెలిసిన హరీష్ రావ్ ప్రభుత్వనికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే దురుద్దేశ్యంతో ప్రతిపక్షంలో ఉండి గతంలో చేసిన మోసలకు వారి వద్దకు వెళ్ళి పరామర్శిస్తే ఎక్కడ తరిమేస్తారో అని తెలిసి ఇంట్లో కూర్చొని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉత్తరం రాస్తున్నట్టు హరీష్ రావ్ డ్రామాలు ఆడుతున్నడని మండిపడ్డారు. వెంటనే ఈ సమస్యను మరొకసారి ఈ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా మంత్రి దమోదర్ రాజానర్సింహా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిల దృష్టికి తీసుకువెళ్ళి గ్రామాల ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, ఎస్సీ సెల్ నాయకులు నముండ్ల వినోద్, సీనియర్ నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి, మండల తిరుపతిరెడ్డి, చెల్కలపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎగుర్ల రాములు, అంజవ్వ, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిలువు దోపిడి స్కూల్ యజమాన్యం..

### - జమ్మికుంట పట్టణంలోని లోటస్పాండ్ స్కూల్

హుజురాబాద్ ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక పీసులు వసూలు చేస్తున్నారని విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కంప్లైంట్ మెరకి విద్యార్థి సంఘాలు స్కూల్ యొక్క యజమాన్యాన్ని అడగగా వారితో దురుసుగా ప్రవర్తించడంతోపాటు ఇష్టానుసారంగా మాట్లాడుతూ విద్యార్థి సంఘాలపై కేసు పెట్టానని పోలీసులతో విద్యార్థి సంఘాలను బెదిరిస్తూ రాజకీయ వ్యవస్థను స్కూల్ పై తీసుకొచ్చి స్కూల్ యొక్క వ్యవస్థా బ్రస్ట్ పట్టిస్తున్నారని విద్యార్థి సంఘాల పోరాటం విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల కష్టార్జితం దోపిడీ చేస్తున్నారని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి విద్యార్థి సంఘాలు లోటస్పాండ్ స్కూల్ ముందు నిరసనకు దిగి ఆందోళన చేపట్టారు లోటస్పాండ్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి వద్ద స్కూల్ యొక్క ఫీజు హాస్టల్ యొక్క ఫీజుకి 35 వేలకి మాట్లాడుకోగా విద్యార్థి యొక్క తల్లిదండ్రుల వద్ద 46 వేల రూపాయలు వసూలు చేయడం పట్ల నిరసిస్తూ ధర్నా చేపట్టారు దీనిపై లోటస్పాండ్ ఒక యజమాన్యంకి పోలీసులకు 100 డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థి సంఘాలని అదుపులోకి తీసుకున్నారు తదనానంతరం యాజమాన్యాన్ని పోలీస్ స్టేషన్కు పిలిపించగా యజమాన్యం విద్యార్థి సంఘాలకు క్షమాపణ




కోరారు విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ ఇలా అధిక ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని మళ్లీ పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు ఏదైతే విద్యార్థి తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజు తీసుకున్నారు 10000 రూపాయలు విద్యార్థి యొక్క తండ్రికి అప్పజెప్పడం జరిగింది విద్యార్థి సంఘాల పోరాటం విద్యార్థుల తల్లిదండ్రులకు దక్కుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

# వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి,

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 07,, తెలంగాణ పత్రిక : వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) మణుగూరు డివిజన్ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. మధుసూదన్ రెడ్డి అధికారులను కోరారు. రోజు ఇచ్చే కూలీలో కోత విధించవద్దని ఏడూళ్ల బయ్యారం, ఎల్సిరెడ్డిపల్లి తదితర గ్రామాల వ్యవసాయ కూలీలు నిర్వహిస్తున్న ఆందోళన కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం వ్యవసాయ కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 300 రూపాయలు రైతులు చెల్లించే వారని, ఇప్పటి వరకు రైతులు, కూలీలు సమన్వయంతో పని చేసుకునేవారని అన్నారు. వేరే గ్రామాల నుండి మరియు వలస ఆదివాసీలను పోటీగా తీసుకొని వచ్చి 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అనడంతో స్థానిక వ్యవసాయ కూలీలల్లో ఆందోళన మొదలైందని అన్నారు. రెక్కలు తప్ప వేరే ఆస్తులు లేని వ్యవసాయ కూలీలు ఈరోజు ఉన్న నిత్యవసర సరుకుల ధరల దృష్ట్యా 250 రూపాయలతో ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ప్రభుత్వ జీవో ప్రకారమే వ్యవసాయ కూలీలకు రోజు కూలీ 385 రూపాయలు



చెల్లించాలని చెబుతుంది. వారు చెల్లిస్తున్న 300 రూపాయలు కూడా తక్కువే అయినప్పటికీ రాజీపడి వ్యవసాయ కూలీలు పనిచేస్తున్నారని అన్నారు. అది కూడా తగ్గించి 250 రూపాయలు మాత్రమే చెల్లిస్తామని అనడం సరి అయింది కాదన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే రైతులు గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వంపై పోరాడాలి. కానీ వ్యవసాయ కూలీల వేతనాల్లో కోత పెట్టడం సరైనది కాదన్నారు. రైతులు పునరాలోచన చేయాలన్నారు. వ్యవసాయ కూలీల న్యాయమైన సమస్యను పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని కోరారు. వ్యవసాయ కూలీలు కూడా ఆవేశం తో తొందర పడకుండా ఆలోచనతో, ఐక్యంగా నిలబడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి

### - మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి




దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి07(తెలంగాణ పత్రిక):దుబ్బాక మున్సిపల్ లోని 20 వార్డులో ఉన్న ప్రజలంతా ఇంటి పన్నును సకాలంలో చెల్లించి, పురపాలిక అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13,14,18 వ వార్డులలో సిబ్బంది చేపట్టిన ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25వ ఆర్థిక సంవత్సరానికి గాను పెండింగ్ లో ఉన్న ఇంటి పన్ను, నల్ల బిల్లులను చెల్లించడంతోపాటు వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్ లను తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఆస్తి పన్ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దాదాపు 2కోట్లు ఉండగా, ఇప్పటివరకు కోటి పది లక్షల రూపాయల పన్నులను వసూలు చేసినట్టు తెలిపారు రానున్న నెల రోజుల్లో మిగతా 90 లక్షల రూపాయల పన్నులను కూడా వసూలు చేస్తామని తెలిపారు. దానితోపాటు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలోనే ఎర్లీ బర్డ్ పథకం కింద ఇంటి పన్నులను ముందస్తుగా చెల్లించినట్లయితే, 5% డిస్కౌంట్ కూడా లభిస్తుందన్నారు.అనంతరం 18వ వార్డులో నూతనంగా నిర్మించిన చిన్నపిల్లల ఉద్యానాన్ని పరిశీలించి, పార్కును ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విధుల్లో నిర్లక్ష్యం వద్దని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వార్డు ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లి-పెంచిన ఊరు పిలుస్తోంది-చివరికి తలకొరివి పెట్టడానికైనా తిరిగిరావడం కొరకు ఆలోచించండి-ఎస్పీ జానకి షర్మిల

### పోరుబాట విడిచి-జనజీవన స్రవంతిలో కలవండి (మావోయిస్టు లను) అని పిలుపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 7:- "ప్రస్తుతం మీ ఉద్యమంలో ఒకరు మునిగిపోతున్న ఓడలాంటిది అందులో ప్రయాణించి మీ అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోకండి.. నిర్మల్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోండి మీ కుటుంబంతో ప్రశాంతంగా జీవించండి. పోరుకన్న ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి" అనే కార్యక్రమంలో శుక్రవారం ఉదయం ఖానాపూర్ మండలంలోని బావాపూర్ (ఆర్) గ్రామంలో శ్రీనివాస్ అనే యు.జి క్యాడర్ కుటుంబ సభ్యుల్ని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి .జానకి షర్మిల శుక్రవారం కలిశారు. శ్రీనివాస్ తల్లి ఎంతో బాధపడుతూ తనకు కొరివి పెట్టడానికి ఎవరూ లేరు తాను చనిపోయే లోపు తన కుమారుని చూడాలని ఎంతగానో బాధపడుతూ తన సమస్యను నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ఐపీఎస్ కి తెలపారు. దీంతో ఒక తల్లిగా ఇంకో తల్లి ఆవేదనను అర్థం చేసుకొని శ్రీనివాసు తన కుటుంబ సభ్యుల కోసం మావోయిస్టు పార్టీని విడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతంగా జీవనాన్ని గడపాలని విజ్ఞప్తి చేశారు, శ్రీనివాస్ పునరావాసానికి సంబంధించి అన్ని రకాల ప్రతిఫలాలను అందజేసి పునరావాసం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడినంత రేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ తో పాటు ఏ.ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, ఖానాపూర్ సిఐ సైదారావు, ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పలకరింపులో ఉన్నారు.








# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక) శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు



సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్లు రంగ ప్రసాద్, ధారా ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మారుపేరుల సమస్యపై హెడ్ ఆఫీస్ ముందు ధర్నా



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 7( తెలంగాణ పత్రిక)సంఘీభావం తెలిపిన ఐ ఎఫ్ టి యు -జీ ఏల్ బి కే ఎస్ సింగరేణిలో మారు పేర్ల సమస్య విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య మారు పేరు లతో ఉన్నటువంటి పెన్షన్ సమస్య, మారు పేర్లతో ఉన్న ఉద్యోగాలు వారసులుగా మావి మాకు ఇవ్వాలని కోరుతూ ఈరోజు సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు పాదయాత్ర చేస్తూ ధర్నా నిర్వహించిన మారుపేర్ల కార్మికులు.గంటల తరబడి ధర్నా చేసిన స్పందించని సింగరేణి మేనేజ్మెంట్ వైఖరిని నిరసిస్తూ మారుపేరు కార్మికులు గేటు ముందు పడుకొని నిరసన తెలియజేశారు.అనంతరం స్పందించి కార్మికుల్ని పిలిపించుకొని చర్చించిన ఐ ఆర్ డిపార్ట్మెంట్. అనంతరం జిఎం పర్సనల్ ప్రసాద్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రావణ్ శ్రీనివాస్ మరియు కార్మికుల కుటుంబాలు పాల్గొన్నారు.వారికి సంఘీభావం తెలిపిన వివిధ కార్మిక సంఘాలతో పాటు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు - జిఎన్బి కేస్ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(%దీ%-921)రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు లు పాల్గొని ప్రసంగించారు.

# కూతురి వివాహానికి హాజరైన ఎం జే ఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 07తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు డి ఆర్డి ఓ యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులకు,శుభాకాంక్షలు తెలిపినారు అనంతరం మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఈ సందర్బంగా మాట్లాడుతూ..శ్రీనిధి రెడ్డి,వినీత్ రెడ్డి ల దాంపత్య జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్ల పాపలతో సుఖం గా ఉండాలని మనసారా దీవించారు. ఈ పెల్లి వేడుకలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ 28వ వార్డు కాంటె స్టేడ్ కౌన్సిలర్ సిరాజ్,జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాయి జయంతి వేడుకలు





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07: నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో జాతీయ మాల మహానాడు జిల్లా నూతన మాల మహానాడు జిల్లా కార్యాలయం జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాయి 127 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, నగర అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభంజన్, దళిత ఐక్యవేదిక కార్యచరణ మహాసభ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల సంతోష్, రాజు, ఇందూరు లావణ్య, రేంజర్ల సునీల్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి దేవత శ్రీనివాస్, కోర్టు లక్ష్మణ్, జాఫర్ తదితరులు, భారీ సంఖ్యలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఏర్పాటుకు ముందు, సమాజంలో, మనుస్మృతి ఆధారంగా పాలన జరిగేదని, బాల్యంలోనే ఆడపిల్లలకు పెద్ద వయసు మగవారితో, బాల్య వివాహాలు చేసి భర్త చనిపోయిన తరవాత, యవ్వనంలో ఉన్న మహిళలను నిర్దాక్షిణ్యంగా సత్తి సహగమనం పేరిట, భర్త యొక్క చితిమంటలపై బలవంతంగా యుక్త వయసులో ఉన్న స్త్రీలను, బాలికలను భర్త చితి కాలుతున్న మంటలలోకి, తోసివేసి హత్యలు గావించే సంస్కృతి రాజ్యాంగానికి ముందు ఉండేదని తాళ్లపల్లి రవి అన్నారు. బ్రిటిష్ పాలన తర్వాత భారతదేశానికి స్వతంత్రం వచ్చాక, 1950లో జనవరి 26 రాజ్యాంగం అమల్లోకి వచ్చి, స్త్రీలకు పురుషులకు, బడుగు బలహీన వర్గాల కు అందరికీ సమానమైన హక్కులు, అధికారాలు, రాజ్యాంగం ద్వారా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించడం జరిగిందని, అంతేకాకుండా విద్యా ఉద్యోగాల తో పాటుగా, ఓటు హక్కు, ఎన్నికల బరిలో మహిళలు పోటీచేసే హక్కులుసహితం, భారత రాజ్యాంగం ద్వారా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికి సమానమైన, స్వేచ్ఛ స్వతంత్రాన్ని, హక్కుల్ని కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అందరూ ఏకతాటిపైకి వచ్చి, బహుజన రాజ్యాధికారం దిశగా ముందుకెళ్లాలని, అంబేద్కర్ ఆశయాన్ని ఆయన కన్న కలలను సహకారం చేయవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు దళితులలో ఉన్న ఐక్యతను చీల్చడానికి పలు రకాల ఎత్తుగడలు వేస్తూ, బహుజన రాజ్యాధికారానికి బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు దేశవ్యాప్తంగా కుట్రలు జరుగుతున్నాయని, నిరడి లక్ష్మణ్ మండిపడ్డారు. భారత రాజ్యాంగం ద్వారా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల వివక్ష నిర్మూలన కొరకు కృషి చేశారని, అంతటితో ఆగకుండా అంబేద్కర్ గారు సమాజంలో స్వేచ్ఛ, స్వతంత్రాలతో, అందరూ సమానంగా జీవించేందుకు, రాజ్యాంగబద్ధంగా ఎన్నో హక్కుల్ని, అధికారాలను మనకు బాబాసాహెబ్ కట్టబెట్టారని ఆయన అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినా పెద్దపెల్లి సత్యనారాయణ



చెన్నూర్/ ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక): ఉమ్మడి కరీంనగర్ నిజాంబాద్ మెదక్ అదిలాబాద్ నియోజకవర్గం పట్టణానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం కరీంనగర్ లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ రిటర్నింగ్ అధికారి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో పట్టభద్రుల గొంతుకగా వారి సమస్యల పరిష్కారానికి ఉద్యోగ నియామకాలకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుడు గా తనను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని అంతకుముందు పట్టణంలోని
మార్కెట్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నామినేషన్ దాఖలకు బయలుదేరి వెళ్లారు. నామినేషన్ బయలుదేరిన ఆయనకు అంబేద్కర్ సంఘం నాయకులు మొయ్య రాంబాబు, కనకం రవీందర్, ముల్కల రాజేంద్రప్రసాద్, తుంగపిండి ఉపేందర్, బీసీ సంఘం నాయకులు సాదుల విద్యాసాగర్, చేగొండ సత్యనారాయణ, రమేష్, ప్రజాసంఘాల నాయకులు మధు, సత్యం బాబు, రవి, డేవిడ్ లు మద్దతు ప్రకటించారు.

## రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన మహిళా ఎస్ఐ జ్యోతి కి నగదు పురస్కారం



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి7:- పోలీస్ అమరవీరుల దినోత్సవం (అక్టోబరు -21-పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలో నిర్మల్ జిల్లా నుండి పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచిన మహిళా ఎస్ఐ డి.జ్యోతిమని ని జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించి బహుమతిగా 15000/-రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావడం సంతోషకరమని తెలియజేస్తూ ఎస్సై జ్యోతిమని జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిళ ఐపీఎస్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీతో పాటు డిపిఓ ఏవో యూనస్ అలీ, ఆర్ఐ రమేష్, రామ కృష్ణ, సూపర్ఇండెంట్ శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ రవి కుమార్ లు పాల్గొన్నారు.

# ప్రజల పథకంపై నిర్దయ



సూళ్లూరుపేట: పురపాలక సంఘాల్లోని ప్రజలందరికీ స్వచ్ఛమైన రక్షిత నీటిని అందించాలన్న బృహత్తర లక్ష్యం.. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) నిధులతో చేపట్టిన పనులు అటకెక్కాయి. గత ప్రభుత్వం తాగునీటి పనుల్లోనూ నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించింది. బిల్లు చెల్లింపులు అడ్డుకోవడంతో గుత్తేదారు పనులు ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయారు. ప్రస్తుతం గుక్కెడు నీటికి పట్నంవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాల పనులను రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో ఏఐఐబీ బృంద సభ్యులు పరిశీలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకతో పనుల పూర్తిపై ఆశలు చిగురించాయి. నెల్లూరు ప్రజారోగ్యశాఖ సర్కిల్ పరిధిలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, పుత్తూరు, అద్దంకి, కనిగిరి, చీమకుర్తి, గిద్దలూరు పురపాలక సంఘాలతోపాటు చిత్తూరు నగరపాలక సంస్థలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి ఎద్దడి పరిష్కారానికి 2018లో ఏఐఐబీ రూ.559 కోట్లు నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లయ్ అండ్ సీపేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు ఫేస్-1 కింద రూ.559 కోట్లను కేటాయించారు. 2018 సెప్టెంబరులో సాంకేతిక అనుమతులు వచ్చాయి. టెండర్లను ఎన్‌సీసీ దక్కించుకుంది. 2019 ఫిబ్రవరిలో ఒప్పందం కుదరగా రెండేళ్లలో పనులు పూర్తిచేయాల్సి ఉంది. తదనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో పనుల్లో జాప్యం ఏర్పడింది. తదనంతరం గతేడాది ఫిబ్రవరి వరకు గడువు పొడిగించారు. కొవిడ్ తర్వాత గుత్తేదారు అన్నిచోట్లా చురుగ్గా పనులు ప్రారంభించారు. ట్యాంకుల నిర్మాణం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నుంచి గొట్టాల వేయడం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు వీధుల్లోనూ వీలుగా పైపులైన్లు సైతం చేపట్టారు. అయితే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా గుత్తేదారులు పనులు చేయడం ఆపేసి, సామగ్రిని సైతం తీసుకెళ్లిపోయారు. సూళ్లూరుపేట, నాయుడుపేట పురపాలక సంఘాల్లో శాశ్వత తాగునీటి ఎద్దడి నిర్మూలనకుగాను 2018లో ఏఐఐబీ రూ.237.63 కోట్లు మంజూరు చేసింది. సూళ్లూరుపేటకు రూ.112.19 కోట్లు, నాయుడుపేటకు రూ.125.44 కోట్లు కేటాయించారు. ఏఐఐబీ వాటా రూ.166.34 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.71.29 కోట్లు.
ఇప్పటివరకు పనులు చేసినందుకుగాను ఏఐఐబీ రూ.56.83 కోట్లు విడుదల చేయగా ఆ మేరకు సూళ్లూరుపేట, నాయుడుపేటలో ఇప్పటి దాకా 35 శాతం మేర పనులు పూర్తయ్యాయి. సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు చెరువులో రెండువేల ఎంఎల్ సామర్థ్యంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాల్సి ఉంది. ఈ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. నాయుడుపేట వద్ద 1,417 ఎంఎల్ సామర్థ్యంతో ఏర్పాటు చేయాల్సిన ఎస్ఎస్‌ట్యాంకు పనులు కొద్దిమేర జరిగాయి.

# రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

**- లాభసాటి వ్యవసాయం కోసం సాంకేతిక విద్య నేర్చుకోవాలి - జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక): వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రైతులకు అత్యధికంగా లాభం చేకూర్చే%శీ%దుకు ఉపయోగ పడేలా విద్య నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామ పరిధిలోగల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు కలెక్టర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ మొత్తం విద్యాలయం 110 ఎకరాల విస్తీర్ణంలో ఉందని ఇందులో వ్యవసాయ పాలిటెక్నిక్, వ్యవసాయ పరిశోధన కేంద్రం ఉందని, పాలిటెక్నిక్ లో పదవ తరగతి తర్వాత ఇక్కడ 2సంవత్సరాల కోర్సుని అందిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపల్ శ్రీదేవి కలెక్టర్ కి తెలిపారు. తరగతి గదులు, లాబొరేటరీ గదులు అన్ని పరిశీలించారు. పాలిటెక్నిక్ విద్యార్థులతో కాసేపు ప్రశ్నలు అడుగుతు, వారితో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల యొక్క ముడి పదార్థాల అవసరాలను తీర్చడం, ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ప్రబలమైన రంగమని ఎందుకంటే జనాభాలో అధిక శాతం మంది జీవనోపాధి కోసం వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ సేద్యం వ్యవస్థలు, మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్ ద్వారా నీటి నిర్వహణ సహా సమగ్ర నీటి నిర్వహణ కార్యకలాపాలు, సేంద్రీయ వ్యవసాయ ప్రోత్సహించడం, ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెరుగుదల, ఫీల్డ్ స్థాయిలో శిక్షణలు మరియు ప్రదర్శనలు సమీకృత పోషక నిర్వహణ మరియు ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులు స్వీకరించడం ద్వారా సాగు ఖర్చును తగ్గించాలనే లక్ష్యంగాఉండాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తిలో స్థిరత్వాన్ని నిర్ధారించడం మరియు పెరుగుతున్న జనాభా యొక్క ఆహార అవసరాన్ని తీర్చడానికి బయో-కంట్రోల్ ఏజెంట్ల ఉత్పత్తి మరియు పంపిణీ లక్ష్యంగా రసాయన రసాయనాల నుండి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు, సాగు ఖర్చు తగ్గించడం మరియు లాభాలను పెంపొందించడం ద్వారా రసాయనిక పురుగుమందుల మీద రైతులు ఆధారపడటాన్ని తగ్గించడం. సాయిల్ టెస్టింగ్ లాబరేటరీ యొక్క విశ్లేషణాత్మక నివేదిక ఆధారంగా రైతులకు సూచనలు చేయడం. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా బదిలీ చేయడానికి అన్ని రైతులకు శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేశారన్నారు. ఈ రెండు సంవత్సరాల కోర్సులో ప్రతి అంశాన్ని క్షుప్తంగా నేర్చుకుని వ్యవసాయంలో ఒక నూతన ఒరవడులను సృష్టించి రైతులకు లాభం చేకూర్చేలా మీ విద్య కొనసాగాలని అలాగే సబ్జెక్ట్ నేర్చుకోవాలనే ఆసక్తి మీలో ఉండాలని వ్యవసాయ కోర్సు అనేది మారుతున్న కాలంతో పాటు మన ఆలోచన విధానం కూడా ఎప్పుడు డెవలప్ చేసుకుంటు ఉండాలనీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

## సింగరేణి యాజమాన్యం మారుపేర్లు ఉన్న డిపెండెంట్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**కాపు కృష్ణ టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ, కుసాని వీరభద్ర%శీ% సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్**





కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 7(తెలంగాణ పత్రిక): సింగరేణి సంస్థలు దాదాపు 3,000 మంది మారు పేర్లు సమస్యతో విజిలెన్స్ ఇబ్బంది పడుతున్నారు వారి సమస్యను పరిష్కరించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ డిమాండ్ చేయడం జరిగింది. అప్పుడున్న గుర్తింపు సంగంగా టీబీజీకేఎస్ మరియు జాతీయ సంఘాలు ఆర్ఎంసి దగ్గర మారుపేరుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. అనంతరం ఎలక్షన్ రావడం జరిగింది. కానీ ఆ సమస్య పై గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంలో భూపాలపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రచారంలో పాల్గొన్న సందర్భంలో మారుపేర్ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ 14 నెలలు గడుస్తున్న ఆ సమస్య సమస్యగానే మిగిలిపోయాంది. ఈనెల రెండవ తారీకు నుండి మారుపేరుల సమస్యతో ఇబ్బంది పడుతున్న డిపెండెంట్ పిల్లలు బెల్లంపల్లి లోని గొల్లెటి నుండి కొత్తగూడెం లోని సింగరేణి హెడ్ ఆఫీస్ వరకు పద యాత్ర చేస్తూ హెడ్ ఆఫీస్ కు రావడం జరిగింది. హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. వారికి టీబీజీకేఎస్ మద్దతు తెలిపింది. అండగా ఉంటుందని తమకు మద్దతుగా నిలుస్తుందని చెప్పటం జరిగింది అనంతరం డీజీఎం పర్సనల్ వరప్రసాద్ గారికి డిపెండెంట్స్ మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని మెమొరాన్నమిచ్చి డిపెండెంట్ల తరపున కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపెండెంట్స్ లతోపాటు టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ, కూసాన వీరభద్రం, గడప రాజయ్య వసికర్ల కిరణ్, రాసూరు శంకర్ ,బూర్గుల రవికుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, తొగర రాజశేఖర్,కాజా భక్ష, షమ్మీ, రవి, శ్రీను, సిఐటియూ, ఐ ఎఫ్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం గంభీరావుపేట ఆధ్వర్యంలో ఘనంగా వింశతి 20వ వార్షికోత్సవ వేడుకలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ రాజరాజేశ్వర దేవి శ్రీ సాయిబాబా శ్రీ అభయాంజనేయ నవగ్రహ దేవాలయం లో వింశతి 20వ వార్షికోత్సవ మహొత్సవ కార్యక్రమం ఘనంగా జరిగాయి రెండు రోజులుగా ఈ వేడుకలను పద్మశాలి కుల బంధువులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు నేడు చివరి రోజు కావడంతో ఈ కార్యక్రమానికి గ్రామంలోని అన్ని కుల బాంధవులు ఇక్కడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చినవారికి పద్మశాలి కుల బాంధవులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన అసెంబ్లీ విప్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్ /ఫిబ్రవరి /07 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**బీఆర్ఎస్ పార్టీ శాసనసభ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ , ఈరోజు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే. తారక రామారావు ని నర్సింగి జయభేరి టెంపుల్ ట్రీ కాలనీలోని తన నివాసంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే. తారక రామారావు గారికి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకాన్ని పార్టీపై ఉన్న విశ్వాసానికి, ప్రజల సేవకు అంకితం చేస్తానని, తన కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ నాయకత్వం, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

## యాసంగి పంట వివరాలు సేకరించిన ఏ ఇ ఒ మహేష్



వట్టి పల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 07బట్టిపల్లి మండలం లోని మరవెల్లి గ్రామం లో రబిలో వేసిన పంటలను ప్రతి సర్వే నంబర్ కి తిరిగి ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ క్రాప్ బుకింగ్ ఆఫ్ లో ఫొటో తొ సహా నమోదు చేయడం జరిగింది. మరవెల్లి గ్రామం లోని రైతులు యాసంగిలో పండించే పంటల వివరాలను తమ క్లస్టర్ పరిధిలోని మరవెల్లి రైతు వేదిక నందు ఏఈఓ మహేష్ వద్ద ఆన్లైన్లో నమోదు చేసుకోగలరని రైతులకు తెలిపారు ప్రతి రైతు తను పండించే పంటల వివరాలను తప్పనిసరిగా తెలపగలరు దాని ద్వారా పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసే సమయంలో విక్రయించడానికి సులువుగా అవుతుంది లేని పక్షంలో విక్రయించే సమయంలో ఇబ్బంది గురికావలసి వస్తుంది

## పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక )**ఇందిరా నగర్ కాలనీ రామంతపూర్ లో 10వ తరగతి చదువుతున్న నీలం పవిత్ర %ణ/శీ% విజయ్ కుమార్ వయసు 15 సంవత్సరాలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నది, ఈరోజు 72 2025 రోజున ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో అమ్మాయి వాళ్ళ తల్లి నీలం పావని వృత్తి ప్రైవేట్ జాబ్, తన కూతుర్ పవిత్రని స్కూల్ నుండి పర్మిషన్ తీసుకొని హాస్పిటల్ లో ఆమెకు ఉన్న పింపుల్స్ ను చూపించడానికి అని తీసుకువెళ్లి ఆ తర్వాత సుమారు 12:30 గంటల సమయంలో పవిత్రని ఇంట్లో వదిలి బ్యాంకు పనిమీద బయటికి వెళ్లది తిరిగి వచ్చి చూసే వరకు అమ్మాయి నీలం పవిత్ర ఇంట్లో ఉన్న హాల్లో ఫీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఊడివేసుకుని కనిపించింది వెంటనే చుట్టుపక్కల వాళ్ళ సహాయంతో ఆమెను కిందికి దించి చూడగా అప్పటికే పవిత్ర మృతి చెంది ఉన్నది మృతురాలి తల్లి నీలం పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఉప్పల్ పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు మృతురాలికి ఒక చెల్లెలు నీలంబిందు సెవెంత్ క్లాస్ చదువుతున్నది.

## మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 7**ముందుగా మీ యొక్క పేరును మీ పాత రేషన్ కార్డులో తొలగించుకోవడానికి ఎమ్మార్వో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోగలరు పేరు తొలగించిన తర్వాత మీ సేవలో అప్లికేషన్ చేసుకోగలరు మండల రేషన్ డీలర్ రా వర్కింగ్ ప్రెసిడెంట్ అందే చంద్రయ్య తెలియ చెప్పడం జరిగింది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు

# ప్రభుత్వ బడుల్లో విద్య ప్రమాణాలను మెరుగుపరచాలి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**హెచ్ ఎం ల సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. అప్పుడే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసి ఉపాధ్యాయ వృత్తికి సార్థకత చేకూర్చిన వారవుతారని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్లో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం.ఈ.ఓ లతో సమావేశం నిర్వహించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతపై కలెక్టర్ వారికి దిశా నిర్దేశం చేశారు. మార్కులు, గ్రేడ్ పాయింట్లు ప్రామాణికం కాకుండా విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి సామాజిక పరిస్థితులపై చక్కటి అవగాహన కల్పిస్తూ ఇష్టపడి చదువుకోవాలనే కోరికను వారిలో పెంపొందించాలన్నారు. ప్రాథమిక దశ నుండే విద్యార్థులలో చదువు పట్ల శ్రద్ధను కలిగిస్తే వారు ఏకాగ్రతతో విద్యను నేర్చుకొని సత్ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థిని తమ కన్న బిడ్డలు గాని భావిస్తూ, వారికి నాణ్యమైన విద్యను అందించి భావి జీవితానికి మార్గ నిర్దేశకులుగా మారాలని పిలుపునిచ్చారు. బడులలో ప్రభుత్వపరంగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుందని, ఈ దిశగా ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో వసతి సౌకర్యాలు ఎంతో మెరుగయాని అని, ప్రభుత్వం నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తోందని గుర్తు చేశారు. అయితే విద్యా బోధన సక్రమంగా లేకపోతే మౌలిక వస్తులు, ఇతర సదుపాయాల కోసం ఎన్ని కోట్ల రూపాయల నిధులు వెచ్చించిన ప్రయోజనం ఉండదని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ బోధనాపరమైన విధులను అంకితభావం, చిత్తశుద్ధితో నిర్వర్తించాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపించిన దృష్ట్యా, ప్రణాళిక బద్ధంగా బోధన చేస్తూ సిలబస్ను పూర్తి చేయాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో తాను ఆయా పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంలో అనేక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించినప్పుడు విద్య ప్రమాణాలు సంతృప్తికరంగా కనిపించలేదని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. విద్యార్థులు పాస్ మార్కులతో ఉత్తీర్ణులు అయితే చాలు అనే భావన ఎంత మాత్రం సరికాదని, దీనివల్ల ఉన్నత విద్యాభ్యాసంలో విద్యార్థులు వెనుకబడి పోయే ప్రమాదం ఉంటుందన్నారు. ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తే, వారి ఆలోచన దృక్పథం సృజనాత్మకత పెంపొందుతుందని సూచించారు. డీఎస్సీ



ద్వారా కొత్తగా ఉపాధ్యాయుల నియామకాలు జరిగినందున దాదాపుగా అన్ని పాఠశాలల్లో టీచర్ల ఖాళీలు భర్తీ అయ్యాయని, సమయపాలన ను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించిన పై దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ హితావు పలికారు పరీక్షలు ప్రస్తుత తరుణంలో సమయం ఏమాత్రం వృధా కాకుండా విద్యార్థులకు పునఃశ్చరణ జరిపించాలని, చక్కటి వాతావరణం లో విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకునే ప్రోత్సహిస్తూ, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా అపార్ ఐ.డీలు జనరేట్ చేయడంలో ముందంజలో నిలిచిన ఐదుగురు హెచ్.ఎం లను ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు కాంప్లెక్స్ పాఠశాలల హెచ్.ఎం లను కలెక్టర్ సత్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, పరీక్షల నియంత్రణ విభాగం అధికారి విజయభాస్కర్, ఎం. ఈ. లు, హెచ్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక) లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం పిప్రి గ్రామంలోని ఒక హోటల్ లో కిషన్ గౌడ్(50)అనే వ్యక్తి ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తుండడంతో లోకేశ్వరం పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేసి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం సుమారు 16.48 లీటర్లు ఉ ందని దీని విలువ సుమారు 9,565 రూపాయలు ఉంటుందని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఇకముందు కూడా ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు కలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ఏఎస్సై దిగంబర్, సిబ్బంది నీలేష్, రాజ్ కుమార్ ఉన్నారు.

## గూడూరు ప్రభుత్వ హాస్పటల్ లో అస్వస్థకు గురైన విద్యార్థులను పరమర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

### విద్యార్థులకు వైద్య సేవలు చేసి తన వృత్తిని చాటుకున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్





**పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన గురుకులంలో, నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, వెంటనే గమనించిన సిబ్బంది హుటాహుటిన గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ విద్యార్థులను పరామర్శించారు. అంతేకాకుండా తానే స్వయంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, తన వృత్తిని చాటుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ సర్కార్ విద్యకు పెద్దపీటవేస్తుందని, కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా గత ప్రభుత్వంలో వ్యవహరించిన విధంగా కాకుండా, పద్ధతిలో మార్పు అవసరమని ఆయన హెచ్చరించారు. ఇప్పుడు నలుగురి ఆరోగ్యం నిలకడగా ఆరోగ్యంగానే ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చంద్ రెడ్డి, జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్వర్లు, వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, యువజన మండల అధ్యక్షులు బొల్లికొండ మధు, కాంగ్రెస్ నాయకులు కొమ్మాలు నాయక్, వీరస్వామి, మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు అశ్లీల చిత్రాలను చూస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### మైనర్ పిల్లల ఫోర్న్ చిత్రాలు చూసిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల, మల్లారెడ్డి పేట గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు మైనర్ పిల్లల పోర్న్ వీడియోలు చూడడమే కాకుండా వాటిని ఇంస్టాగ్రామ్, తదితర ఆప్ లలో డౌన్లోడ్ చేయడం తో ఆదునాతన టెక్నాలజీతో అట్టి వ్యక్తులను గుర్తించి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లు పోర్న్ వీడియోలు నీలి చిత్రాలు చూసిన డౌన్లోడ్ చేసిన ముఖ్యంగా చిన్నపిల్లల పోర్న్ వీడియోలు చూసిన డౌన్లోడ్ చేసిన అధునాతన టెక్నాలజీతో వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి పోర్న్ వీడియోలు,అశ్లీల చిత్రాలు చూడకుండా ఉండాలన్నారు. ఎవరు చూడడం లేదని అనుకుంటే పొరపాటేనని చిత్రాలు వారిని అధునాతన టెక్నాల తో ఫైబర్ టీం ఎల్లవేళలా గమనిస్తుంటుందని తెలిపారు. చిన్నపిల్లలు ముఖ్యంగా మైనర్లు ఇలాంటి వాటికి దూరంగా ఉండి మంచి నడవకలతో సన్మార్గంలో నడుస్తూ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేలా నడుచుకోవాలని సూచించారు. ఆయన వెంట గంభరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ వార్షికోత్సవం విజయవంతం చేయండి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 7:-** ఈ నెల పదకొండవ తారీఖున నిర్వహిస్తున్న తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ పన్నెండవ వార్షికోత్సవం లో భాగంగా శుక్రవారం నిర్మల్ పట్టణంలో ప్రముఖ నాయకులను, కళాపోషకులను కలిసి కరపత్రాలను అందజేయడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులే కాకుండా నిజామాబాదు, కరీంనగర్ నుండి వస్తున్న కళాకారులందరు పాల్గొననున్నారని టీఎస్కేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆష్ట దిగంబర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు పాట రాజశ్రీ మొగిలి మమత, సతీష్ బన్నీ బ్రహ్మం, గౌరవ అధ్యక్షులు పాట మహేష్, నాని భోజన్న లు పాల్గొన్నారు. కళాకారులందర్నీ ఏకతాటిపై తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా జరపే వార్షికోత్సవ సందర్భంగా వివిధ కళారూపాలైన చిందు యక్షగానం జానపద నృత్యం, జానపద పాటలు, పద్యం గద్యం శాస్త్రీయ నృత్యం కూచిపూడి ధీంసా నృత్యాలతో ఇతరత్ర కళలు ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ జిల్లా ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక)** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రుల పర్యవేక్షకులతో సమావేశమై ఆసుపత్రుల నిర్వహణపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల లోకి నర్సంపేట వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రి విలీనం చేస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. నర్సంపేట టి హబ్ లో వైద్య పరీక్షల నిర్వహణ సక్రమంగా లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్లక్ష్యాన్ని వీడి, వైద్య పరీక్షలు చేసిన వెంటనే రిపోర్ట్ లు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా వైద్యసేవలు అందేలా నిత్యం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని , రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు నర్సంపేట వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్,పర్యవేక్షకులు స్వామి, ప్రొఫెసర్ రకిషన్,డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ లత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో స్థానిక ఎన్నికల తేదీలు ఖరారు..!!


### పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ తేదీ 10-02-2025




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 7:-** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశా వాహులకి ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినట్లు శుక్రవారం సామాజిక మధ్యమాల్లో వార్త వైరల్ గా చక్కర్లు కొడుతోంది. అందులో భాగంగా ఇలా మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే సమయం లేదు మిత్రమా అంటూ ఓటరు మహాషయులను ప్రసన్నం చేసుకునేందుకు సిద్ధమవ్వడంలో తలామునకలు అవుతున్నారు. 24 -02 -2025మొదటి విడత ఎన్నికలు 03-03-2025 రెండవ విడత ఎన్నికలు 10-03-2025 మూడో విడత ఎన్నికలు 21-03 -2025 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

## ప్రతి నెల 10 ఫార్మ్- ఎఫ్ ఆడిట్ నిర్వహించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్



**కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 7 ( తెలంగాణ పత్రిక)**ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖది కారిక కార్యాలయంలో ఈరోజు పి సి పి ఎన్ డి టి జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశము జరిగినది ప్రతి స్కాన్ సెంటర్లో ప్రతి నెల 10 ఫార్మ్ - ఎఫ్ ఆడిట్ నిర్వహించాలని అదేవిధంగా అదేవిధంగా క్షేత్రస్థాయిలో హెల్త్ ఎడ్యుకేటర్ల ద్వారా ఆడిట్ నిర్వహించాలని డి ఎం హెచ్ ఓ కోరారు జిల్లా స్థాయిలో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని మరియు వాల్ పెయింట్ లో చేయించాలని పేర్కొన్నారు ఆశాలు అందరికీ పి సి పి ఎన్ డి టి యాక్టు పట్ల అవగాహన కల్పించాలన్నారు ఈ కమిటీ సమావేశంలో సిక్స్ రేషియో, అబార్షన్ రేటు పై సంక్షించారు ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్. ఎల్, భాస్కర్ ఫైస్ మోహియుద్దీన్ డివిజన్. డి ఈ ఎం ఓ. డిపిఆర్ఓ హస్బుల్ హుస్సేన్ డాక్టర్ అనూష లక్ష్మి డాక్టర్ కోర శ్రీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 6 గురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 11 మందికి జరిమానాలి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 17మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ శుక్రవారం రోజు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 11 గురికి 15500 /- జరిమానా విధించి టి సంతోష్ తండ్రి లక్ష్మణ్ నివాసము ఖానాపూర్ షేక్ సైద్ తండ్రి రహీం నివాసము ఖానాపూర్, సిర్నపల్లి అనిల్ తండ్రి సాయిలు నివాసము మిట్టపల్లి, విఠోబా తండ్రి రాజేందర్ నివాసము గౌతమ్ నగర్, అనిల్ తండ్రి నారాయణ నివాసము ఖానాపూర్, షేక్ ఇమామ్ అలీ తండ్రి అబ్దుల్ ఖాదిర్ నివాసము డిచ్పల్లి అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం అయినది. కావున వాహన దారులకు మనవి ఏమనగా ఎట్టి పరిస్థితుల్లో మద్యం త్రాగి వాహనములను నడపవద్దని లేనిచో చట్ట ప్రకారం చర్య తీసుకొనదునని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. ప్రసాద్ నిజామాబాద్ తెలిపారు

## యువకుడు వేధింపులతో యువతి మృతి



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 7:**యువకుడు వేధింపులతో యువతి మృతి.వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన పల్ల.వాణి(19) శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో బాత్రూంలో చీరతో ఉరి వేసుకుని చనిపోయింది.అదే గ్రామానికి చెందిన మద్దెల సతీష్ వేధింపులకు నా కూతురు మృతి చెందిందని మృతురాలు తండ్రి పల్ల సైదులు గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ పి.లోకేష్ వివరాలు తెలిపారు.

## పార్లమెంట్ ను సందర్శించిన బిజెపి నాయకులు



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**బిజెపి జిల్లా నాయకులు పార్లమెంట్ ను సందర్శించారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన నాయకులు ఎంపీ అరవింద్ తో కలిసి పార్లమెంట్ భవనాన్ని తిలకించారు. కేంద్ర మంత్రులను కలిశారు. మెండోరా మాజీ ఎంపీటీసీ ఆరే రవీందర్, బంటు రాము, ఎర్రం సుధీర్ తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామా

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07**మాట తప్పడం , మడమ తిప్పడం కాంగ్రెస్ పేటెంట్ అలివిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది గద్దెనెక్కగానే మాట మార్చి ప్రజలను మోసం చేసిందివెన్నుపోటు పొడవ డం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య కాంగ్రెస్ ఇచ్చే హామీలు నాటకం ఆ పార్టీ నేతల మాటలు బూటకం అసలు ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామాప్రజలపై కాంగ్రెస్ ది కపట ప్రేమ ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలలో ఓట్ల కోసం పాట్లుమరోమారు ప్రజలను ఏమార్చ డానికి పగటి వేషాలు కాంగ్రెస్ అంటేనే అవినీతి గని–దేశానికి పట్టిన శనినమ్మి ఓటేసిన చేతినే కాటేసే కాలనాగు కాంగ్రెస్ మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలిఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయలేదని తిరగబడాలిగ్రామ పొలిమేరలు దాటే వరకూ తరిమి కొట్టాలి బీసీల గొంతు కోసిన రేవంత్కామా'రెడ్డి బీసీ డిక్లరేషన్ కు ఫుల్ స్టాఫ్బీసీలకు 42శాతం కాంగ్రెస్ శరాఘాతంతెలంగాణ రాష్ట్ర చివరి కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డేకాంగ్రెస్ అనుబంధ సంస్థగా పోలీసు శాఖఅందరి జాతకాలు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాంవచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే, వడ్డీతో సహా చెల్లిస్తాంమాజీమంత్రి సుదర్శన్ రెడ్డికి అల్జీమర్ జబ్బుబోధన్ లో ప్రజలు ఛీకొడుతున్నా ఆర్మూర్ లో పోజులు కొడుతుండునిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ ది అవినీతి బంధంఒక్క గ్రామంలో హామీలు నూరు శాతం అమలైనా రాజకీయ సన్యాసం తీసుకుంటా'స్థానిక' పోరులో కాంగ్రెస్ జీరో కావడం ఖాయంఇప్పటికే పోలీసు కబంధ హస్తాలలో పల్లెలుగ్రామాలను ఆవరిస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ చీకట్లుబలవంతపు ఏకగ్రీవాలకు రేవంత్ స్కెచ్అయినా కాంగ్రెస్ ఆటలు సాగవుమాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూమాటతప్పడం,మడమ తిప్పడం కాంగ్రెస్ కు మాత్రమే ఉన్న పేటెంట్ హక్కు అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. గద్దెనెక్కగానే మాట మార్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు వెన్నతో పెట్టిన విద్య అని ఆయన ఎద్దేవా చేశారు. వెన్నుపోటు పొడవడం కాంగ్రెస్ కు కొత్తకాదని, ఇది నూరేళ్ళ భాగోతమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చే ఎన్నికల హామీలు ఒక నాటకమని ఆ పార్టీ నేతలు చెప్పే మాటలు పచ్చి బూటకమని జీవన్ రెడ్డి మండిపడ్డారు.అసలు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలే పెద్ద డ్రామాగా, ప్రజలపై కాంగ్రెస్ ది కపట ప్రేమగా ఆయన అభివర్ణించారు.ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలలో ఓట్ల కోసం కాంగ్రెస్ పాట్లు పడుతోందని, మరోమారు ప్రజలను ఏమార్చ డానికి పగటి వేషాలు వేస్తోందని ఆయన ధ్వజమెత్తారు.కాంగ్రెస్ అంటేనే అవినీతి గని, దేశానికి పట్టిన శని అని ఆయన అన్నారు. నమ్మి ఓటేసిన చేతినే కాటేసే కాలనాగు కాంగ్రెస్ అని దుయ్యబట్టారు.మళ్లీ ఓట్ల కోసం గ్రామాలకొచ్చే కాంగ్రెస్ నేతలను నిలేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.'ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయలేదని తిరగబడాలి.గ్రామ పొలిమేరలు దాటే వరకూ తరిమి కొట్టాలి. డిసెంబర్ 9, 2023 కు రుణమాఫీ చేస్తామన్నరు చేయలేదు.ఆగస్ట్ 15, 2024 వరకు రుణమాఫీ అని చెప్పిన మాట మార్చిండ్రు. మళ్లీ దసరా వరకు రుణమాఫీ అని చెప్పి నేటి వరకు చేయలేదు. ఇంకా 20 లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ జరగలేదు.రైతు బంధు ఇప్పుడు తీసుకుంటే 10 వేలు, డిసెంబర్ 9, 2023 తర్వాతతీసుకుంటే రైతు భరోసా 15 వేలు అన్నరు. రైతు భరోసా ఎగ్గొట్టారు.యాసంగి భరోసా సంక్రాంతికి ఇస్తమన్నరు. మాట మార్చి 26 జనవరికి అన్నరు. ఇప్పుడు మార్చి 31 వరకు అంటున్నరు.కేసీఆర్ రైతు బంధు ఇచ్చి రైతన్నకు దన్నుగా నిలిస్తే, దాన్ని ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు భరోసా లేకుండా చేసిండు.దీనిపై రైతులంతా ఏకమై మీ ఊళ్ళకొచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టుకొని నిలదీయాలి. మా కడుపులు ఎందుకు కొట్టారని తిరగబడాలి.రూ.4వేలకు పెంచి ఆసరా పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు బల్లగుద్ది మరీ కాంగ్రెస్ నాయకులను నడిరోడ్డుపై నిలబెట్టాలి.కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఎవరికిచ్చారో చెప్పాలని ఊరూరా చెల్లెమ్మలు కాంగ్రెస్ మోసగాళ్లను ప్రశ్నించాలి.రూ.2,500 చొప్పున ఇస్తామన్న సొమ్ము ఎందుకీయలేదని మహిళలు, విద్యా భరోసా కార్డులెక్కడ ఇచ్చారని విద్యార్థులు. ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని, నిరుద్యోగ భృతి ఎందుకు ఇవ్వడం లేదని నిరుద్యోగులు రోడ్లపైకొచ్చి కాంగ్రెస్ నేతల కాలర్ పట్టుకొని అడగాలి.ఇందిరమ్మ ఇండ్ల మోసాన్ని ఎండగట్టాలి అని ఆయన సకల జనులకు విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఈ హామీలు ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.420 దొంగ హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు.420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని ఆయన మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4కేజీల నుంచి 6కేజీలకు పెంచాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.గురుకులాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల, కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. 30 మందికి పైగా చేనేతలు, 5వందల మందికి పైగా రైతులు




ఆత్మహత్యలు చేసుకున్నారు.గ్రామ సభలల్లో హామీల గురించి ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం. అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ఎండగట్టాలి అని జీవన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ అనుబంధ సంస్థగా పోలీసు శాఖ మారింది.అందరి జాతకాలు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం.వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే, వడ్డీతో సహా చెల్లిస్తాం.మాజీమంత్రి సుదర్శన్ రెడ్డికి అల్జీమర్ జబ్బు వచ్చింది. మంత్రి పదవి రాలేదని ఆయనకు మతి చలించింది.బోధన్ లో ప్రజలు ఛీకొడుతున్నా ఆర్మూర్ లో పోజులు కొడుతుండు.నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ ది అవినీతి బంధం. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డిలు కుమ్మక్కయి దోచుకు తింటున్నారు. నవీపేట్ మండలం చిరాన్ పల్లికే పోదాం. హామీలు అమలు జరిగాయని ఏ ఒక్కరు చెప్పినా రాజకీయ సన్యాసం తీసుకుంటా. లేకుంటే కాంగ్రెస్, బీజేపీ నేతలు ముక్కు నేలకు రాస్తారా? అని జీవన్ రెడ్డి నిలదీశారు. బీసీల గొంతుకోసిన రేవంత్ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని ఆయన ఆరో పించారు. వెనుకబడిన వర్గాలకు ద్రోహం చేస్తూ కాంగ్రెస్ నిజస్వరూపం బయట పెట్టుకుందన్నారు.తూతూ మంత్రంగా సర్వే చేశారు. బీసీ కమిషన్ చైర్మన్ కూడా సర్వే రిపోర్ట్ ను తప్పు బట్టారు.30 లక్షల మేర బీసీల జనాభా ను తక్కువ చేసి చూపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ శరాఘాతంగా మారింది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ను తిడుతుండు.మళ్ళీ సర్వే చేయాల్సిందే.కేసీఆర్ బీసీ సంక్షేమం కోసం ఎంతో చేశారు. ఉన్నత పదవుల్లో బీసీలకు అవకాశం కల్పించింది కేసీఆరే. అన్నీ స్థాయిల్లో బీసీ లకు మంచి అవకాశాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దే.బీసీ లకు ఆత్మ గౌరవ భవనాలు కట్టించింది కేసీఆర్.కులవృత్తులకు ప్రోత్సాహం ఇచ్చింది కేసీఆర్. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ను స్థానిక ఎన్నికల్లో నిలదీయాలి.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కామాను చెడిపేసి ఫుల్ స్టాఫ్ ఎందుకు పెట్టారో బీసీ కాంగ్రెస్ నేతలపై తిరగ బడాలి. చేయాల్సింది రాజ్యాంగ సవరణ కాదు. కావాల్సింది రాహుల్ గాంధీ వివరణ అని ఆయన అన్నారు. 'స్థానిక' సంస్థల ఎన్నికల పోరులో కాంగ్రెస్ జీరో కావడం ఖాయమన్నారు.ఇప్పటికే పోలీసు కబంధ హస్తాలలో పల్లెలు నలిగిపోతు న్నాయి.గామాలను అప్రకటిత ఎమర్జెన్సీ చీకట్లు ఆవరిస్తున్నాయి.బలవంతపు ఏకగ్రీవాలకు రేవంత్ స్కెచ్ వేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కాంగ్రెస్ కు లేదు. అయినా గుంటనక్క రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ ఆటలు సాగవు అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.ఈ దుర్మార్గపు ఇందిరమ్మ రాజ్యం హింసను ప్రజలు ఎదిరించి నిలవాలి. కాంగ్రెస్ కుట్రలను ప్రతిఘటించి గెలవాలి అని ఆయన అన్నారు. తెలంగాణ కు ఆఖరి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి మిగిలిపోతాడు.తమిళ నాడుకు భక్తవత్సలం, పశ్చిమ బెంగాల్ కు సిద్ధార్థ శంకర్ రే లాగే రేవంత్ రెడ్డి కూడా కూడా తెలంగాణ రాష్ట్ర చివరి కాంగ్రెస్ సీఎం గా చరిత్రలో నిలిచిపోతాడు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# తల్లి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 7**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో తల్లి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర మాట్లాడుతూఅంబేద్కర్ గారు లండన్ లో చదువుకున్న సమయంలో బరోడా సంస్థానం నుంచి డబ్బు పంపడం కుదరదని ఒక ఉత్తరం అంబేద్కర్ కి ముట్టింది.ఆ సమయంలో అంబేద్కర్ గారికి ఏం చేయాలో అర్థం కాలేదు నెల రోజులు గడిచింది యూనివర్సిటీ వారు చదువు ఆపేసి ఇండియాకు వెళ్లిపోమని చెప్పారు.ఆ సమయంలో అంబేద్కర్ అమ్మ రమాబాయికి ఉత్తరం రాశాడు.. నాకు బరోడా సంస్థానం డబ్బు పంపడం ఆపేసింది ఇక్కడ రోజుకు ఒక బన్ను తిని కాలం గడుపుతున్నాను.. ఎలాగైనా ఈ కోర్సు చేయాలి కాబట్టి నీ వద్ద ఏమైనా డబ్బులు ఉంటే పంపించు అని ఉత్తరం రాశాడు. నా వద్ద "పేడ పిడకలు" అమ్మగా వచ్చిన డబ్బు 17 రూపాయలు మాత్రమే ఉంది అయితే ఆ డబ్బు మీకు పంపితే బాబు అనారోగ్యంతో ఉన్నాడు బాబుకి డాక్టర్ వద్ద చూపించాలి కాబట్టి నేనేం చేయాలో నాకు అర్థం కావడం లేదని అంబేద్కర్ కి ఉత్తరం రాసింది రమాబాయి.నా దేశంలో లక్షల మంది చిన్నారులు తిండికి లేక ఆరోగ్యం సరిగా లేక ఏదో ఒక కారణంతో చనిపోతున్నారు వాళ్ళందరికీ న్యాయం జరగాలంటే నేను తప్పకుండా చదవాలి కాబట్టి మీ వద్ద ఉన్న 17 రూపాయలు నాకు పంపమని ఆర్డర్ వేశాడు అంబేద్కర్ రమాబాయి కి కూడా అంబేద్కర్ చెప్పింది నచ్చింది ఇప్పటికిప్పుడు మధ్యలో చదువు ఆపేస్తే ఇన్నాళ్లు పడ్డ శ్రమ అంతా వేస్ట్ అవుతుందని ఆమె దగ్గర ఉన్న డబ్బు పంపింది.కొన్నాళ్ళకు బాబు చనిపోయాడు ఇదే విషయాన్ని అంబేద్కర్ కి రమాబాయి ఉత్తరం రాసింది.. ఆ సమయంలో అంబేద్కర్ చెప్పిన మాటలు ఏమిటో తెలుసా... నీవు నా భార్యవు కాదు నా తల్లివి నీవే లేకుంటే నేను ఇంత దూరం వచ్చే వాడిని కాదు.. నేను నీ దగ్గర ఉండి ఉంటే పాదాభివందనం చేసేవాడిని నన్ను మన్నించు రమాబాయి నా చదువు కోసం పిల్లవాడిని చంపుకున్నాను నేను ఎంతో మనోవేదనకు గురవుతున్నానని తిరిగి లెటర్ రాశాడు చూశారా.. ఈ రోజుల్లో అయితే దేశం కోసం కాదు కదా కనీసం వీధి కోసం కూడా కాదు పక్కింటి వాడికి ఏదైనా మాట సహాయం చేస్తాను అంటే ఎక్కువశాతం ఇంట్లో ఆడవారు ఒప్పుకోరు.. ఇంట్లో ఉన్న డబ్బులు ఖర్చు పెడతాను అంటే అసలు ఒప్పుకోరు.. ఆరోజు రమాబాయి తన బిడ్డలను చంపుకుని



ఈరోజు దేశంలో ఉన్న ఆడపడుచులకు స్వతంత్రాన్ని ఇవ్వగలిగింది.. బడుగు బలహీన వర్గాలకు ఆధిపత్య సామాజిక వర్గాలతో కలిసి అన్ని రంగాలలో పోటీ పడడానికి అవకాశం కల్పించింది రమాబాయి ఆమె ఆశయ సాధనలో మనమందరం కొనసాగాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు జీడి బాల్ కుమార్ దోసల సురేందర్ దాసరి స్వామి గాదం నారాయణ లక్కం నాంపల్లి మద్దెల రమేష్ ప్రభాకర్ కడారి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కు భారీ షాక్

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):–** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని సీతానాగారం గ్రామం,దస్రుతండా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన, తొలి ఏడాది కాలంలోనే ప్రజా పాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్న సందర్భంగా, వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ శాసన సభ్యులు, డాక్టర్ భూక్యా మురళి నాయక్. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొమ్మలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపాల్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావానికి ప్రతీకలు

## మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు -గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడం శుభపరిణామం

**తెలంగాణ పత్రిక,నల్గొండ ఫిబ్రవరి 7:**నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్– యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేములపల్లి మండల కేంద్రంలో కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత ఎస్సై డి.వెంకటేశ్వర్లు.వారు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడల వల్ల గ్రామీణ యువతకు పోలీసులకు మధ్య స్నేహ భావం పెరుగుతుందని అన్నారు.ముఖ్యంగా యువత చెడు మార్గంలో పక్కదారి పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసం,శారీరక దారుఢ్యం కలుగుతుందని అన్నారు.ఆటలలో గెలుపోటములు సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.మిషన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా యువత ఉత్సాహవంతంగా



మండల పరిధిలో దాదాపు 10 టీమ్ లు నమోదు 9 టీములు క్రీడల్లో పాల్గొన్నారు రెండవ రోజు క్రీడలు విజయవంతంగా ముగిసాయి.మొల్కపట్నం ప్రథమ స్థానం, ఆమనగల్లు ద్వితీయ స్థానం,పాములపాడు తృతీయ స్థానం సాధించగా ప్రథమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 2500, తృతీయ బహుమతి 1500 చొప్పున క్రీడాకారులకు పోలీస్ స్టేషన్లో నగదు, బహుమతులు అందజేశారు.మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు డివిజన్ స్థాయిలో ఈనెల 10 నుండి 16 వరకు నిర్వహించు పోటీలలోపాల్గొని విజేతలుగా నిలిచి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**వరంగల్ జిల్లా ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక)**జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టరేట్లో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.ఇటీవల తాను (కలెక్టర్) స్వయంగా తనిఖీ చేసిన వసతి గృహాలు, జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హాస్టళ్ల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి , డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి:–** ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే. నవీపేట్ మండలం పోతంగల్ గ్రామానికి చెందిన రే పన్ శంకర్ (58) కుటుంబంతో కలిసి నగరానికి వలస వచ్చాడు. ఎల్లమ్మ గుట్ట అమ్మ వెంచర్ లో వాచ్మెన్ గా ఉద్యోగం చేస్తున్నాడు. అయితే కూతురు పెళ్లి, ఇల్లు కట్టడానికి చేసిన అప్పులు ఎలా తీర్చాలని శంకర్ మనోవేదనకు గురయ్యేవాడు. ఈ కార్యక్రమంలో రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య నర్సు బాయ్



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలి పరిధిలోని, కూలీలైన్ కు చెందిన వ్యాపారస్తులు ఆకుల కృష్ణ ఉమాదేవి, దంపతుల కుమారుడు ఆకుల అఖిల్–మహాలక్ష్మి,వివాహ వేడుకలకు హాజరైన,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జర్నలిస్ట్ అఫ్జల్ పఠాన్, ఆకుల నిఖిల్, బోనగిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# దామరవంచ గురుకులంలో ఫుడ్ పాయిజన్

### తీవ్ర అస్వస్థకు గురైన నలుగురు విద్యార్థులు





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ సంఘటనలు నిరంతరముగా చోటు చేసుకుంటున్న, అధికారుల్లో మాత్రం కనీసం స్పృహ లేకుండా ప్రవర్తిస్తున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, దామరవంచ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయింది. ఆ గురుకులం పాఠశాలలో మొత్తం 400 పైచిలుకు మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులకు గురువారం రోజు సాయంత్రం స్నాక్స్ ఇచ్చే సమయంలో, బొబ్బర్లతో చేసిన గుడాలు ఇచ్చారు. అవి పుచ్చిపోయిన బొబ్బర్లతో చేసిన గుడాలని విద్యార్థులు చెబుతున్నారు. సాయంత్రం భోజనంలో కాకరకాయ కూర సాంబారులను ఇచ్చినట్లుగా తెలిపారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో, విరేచనాలు, వాంతులతో విద్యార్థులు ఉక్కిరిబిక్కిరి కావడంతో, గురుకులంలోని స్థానిక ఏఎన్ఎంకు విద్యార్థులు ఫిర్యాదు చేయగా, వారికి ట్యాబ్లెట్స్ వేసి నయం చేసే ప్రయత్నం చేయగా, అందులో నలుగురు విద్యార్థులు, లకావత్ రాహుల్, తండ్రి రవి, 14 సంవత్సరాలు. ఏడవ తరగతి, సర్వాపురం గ్రామం, మండలం కేసముద్రం. గుగులోత్ సాయి ప్రసాద్, తండ్రి వీరన్న, 14 సంవత్సరాలు. 9వ తరగతి, గ్రామం రంగాపురం, మండలం కేసముద్రం. బానోతు వినోద్, తండ్రి వినోద్, 6వ,తరగతి, 11 సంవత్సరాలు. గ్రామం జంగిలిగొండ. బానోత్ అనిల్, తండ్రి హరినాయక్, 10వ, తరగతి, 15 సంవత్సరాలు. గ్రామం పడమటి తండా గూడూరు మండలాలకు చెందిన విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. వీరిని వైద్యం నిమిత్తం శుక్రవారం తెల్లవారుజామున, స్థానిక గూడూరు మండల సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు రోగాల బారిన పడకుండా పౌష్టికాహారం కోసం, ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, మెస్ చార్జీలను 40% పెంచి ఇచ్చిన, కక్కుర్తి పడి అధికారులు, విద్యార్థులకు నాసిరకం భోజనాన్ని, అల్పాహారాన్ని ఇవ్వడం మూలంగానే, ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. సాంఘిక సంక్షేమ ఆశ్రమ గురుకుల పాఠశాలల పై, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపాలు, కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయి. ఇలాంటి అధికారులపై కఠినమైన చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించకపోవడం మరో పక్క అధికారులకు అవకాశంగా మారిందని, ఇలాంటి ఆశ్రమ పాఠశాల వార్డెన్ లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అధికారులపై, ప్రభుత్వం కొరడా ఝులిపించాలని, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆశ్రమ పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# పరికిచెరువును కాపాడుకుందాం

### చెరువుల పరిరక్షణ కమిటీ





**జగద్గిరిగుట్ట /ఫిబ్రవరి /07 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):** జగద్గిరిగుట్ట గాజులరామారం ప్రాంతాలకు విస్తరించి ఉన్న పరికిచెరువు నేడు అన్యాక్రాంతమయితుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, ఒకవేళ కాపాడుకోలేకపోతే గత సంవత్సరం బెంగళూరులో జరిగినటువంటి ఆ నీటి కొరత ఏర్పడి ప్రజలు మంచినీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కాబట్టి గాజులరామారం, కూకట్పల్లి,జగద్గిరిగుట్ట ప్రాంతవాసులందరూ ఈ చెరువు పరిరక్షణ కొరకు తమ వంతుగా పాటుపడాలని నేడు మక్దుమ్ నగర్ లో చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. 62 ఎకరాలు,ఉండాల్సిన పరికిచెరువు నేడు కబ్జాలు గురి కావడం వల్ల 10 నుంచి 15 ఎకరాల లోపు మాత్రమే ఉన్నదని ఇప్పటికైనా దీన్ని కాపాడుకో లేకపోతే రానున్న రోజుల్లో సమస్యలు ఏర్పడతాయని కాబట్టి వెంటనే పరికిచెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని కమిటీ భావించింది. మూడు వారాల క్రితం హైడ్రా కమిషనర్ పరికిచెరువుని సందర్శించి పరికిచెరువును కాపాడుతానని గత సమావేశంలో కూడా చెప్పడం జరిగింది కానీ నేడు మళ్లీ భూకబ్జాదారులు పరికిచెరువులో మట్టిని పోసి పుడుస్తున్నారని ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి, అదేవిధంగా ప్రజాదర్బార్ లో కూడా కంప్లైంట్ చేసి పరికిచెరువు కాపాడటం పనిచేస్తామని, దానికి రాజకీయ పార్టీల నాయకులు,పార్టీలకు అతీతంగా నాయకులందరూ కలిసి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఉమా మహేష్, సాయి కుమార్ పంతుల, పవన్, జంబు,మోహన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ /ఫిబ్రవరి /07 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసి రెడ్డి బల్ రెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/ - రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరి పత్రాలను కేసి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలోఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, ఎన్ఎస్ యువ నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు.



# జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### - పోస్టర్స్ జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి తెలిపారు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక):** నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం మనుచౌదరి తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ జారీచేసిన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ అవగాహన పోస్టర్స్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదిన సిద్దిపేట జిల్లాలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 2 లక్షల 42 వేల చిన్నారులు కు 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని, నులి పురుగులను నివారించడంలో ఉపయోగపడే ఆల్బెండాజోల్ మాత్రలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని వీరందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలోని అన్ని పాఠశాలలో, ఆరోగ్య కేంద్రాల్లో అంగన్వాడి కేంద్రాల్లో, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది ద్వారా వేయడం జరుగుతుందని, తద్వారా నులిపురుగుల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చని, ముఖ్యంగా పిల్లలకు రక్తహీనత, నీరసంగా ఉండడం, చదువుపైనా ఏకాగ్రత తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంలో వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఐసిడిఎస్, విద్యాశాఖ, మున్సిపల్ , పంచాయతీరాజ్ లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. పల్వన్ కుమార్, ఏవో నవీన్ రాజ్ కుమార్, డిప్యూటీ ఎస్ఓ శ్రావణి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ను కలిసిన తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘ సభ్యులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 7:-** అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మున్సిపాల్ చార్జ్ తీసుకున్న సందర్భంగా తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. నిర్మల్ పట్టణంలో విధులలో మురికి కాలువలు డ్రైనేజీలు మరమ్మతులు చేయాలని నిర్మల్ పరిసరాల ప్రాంతాలలో దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని నిర్మల్ పట్టణ ప్రజలకు తెలంగాణ ముస్లిం ఏక్తా కమ్యూనిటీ సోషల్ వెల్ఫేర్ సొసైటీకి సహాయ సహకారాలు అందించాలని నిర్మల్ అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో తెలంగాణ ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ గౌరవ అధ్యక్షులు హబీబ్ జిలాని, ఉపాధ్యక్షులు సాజీద్, ప్రధాన కార్యదర్శి అల్మాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హాష్మి, అజహర్, ఇమ్రాన్, తదితర సభ్యులు ఉన్నారు.



# కన్నుల పండుగగా ఒమన్(మస్కట్)లో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం

**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్వేములవాడ, ఫిబ్రవరి 07,(తెలంగాణ పత్రిక)**ఒమన్(మస్కట్) దేశంలోని బర్క సిటీ ఒమన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో లో శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.. స్వామి వారికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు..స్వామివారిని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం తొలిసారిగా మస్కట్‌లో జరగడం ఆనందదాయకం. భక్తుల కోర్కెలు తీర్చే స్వామివారి కృప అందరికీ ఉండాలని, దేశ విదేశాల్లో ఉన్న భక్తులకు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.



# గంజాయి రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్

నర్సంపేట ఫిబ్రవరి 07 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా నర్సంపేట శాంతినగర్ చెందిన 1) నోముల హరిప్రసాద్ తండ్రి శ్రీనివాస్ ఫోటో గ్రాఫి పని చేస్తూ వచ్చే డబ్బులు తన జల్సాలకు సరిపోక సులువైన మార్గంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బులు సంపాదించాలని, ఎలాగైనా గంజాయి కొని దానిని అమ్మాలని, తన స్నేహితుడైన జక్కుల అజయ్ నర్సంపేట, ఇద్దరు చాలాచోట్ల తిరిగిన గంజాయి దొరకపోవడంతో ఒరిస్సా వెళ్లి గంజాయి తీసుకువచ్చి దాన్ని నర్సంపేటకు తీసుకువచ్చి దాన్ని అమ్మే క్రమంలో పాకాల రోడ్లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ దగ్గరలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై అరుణ్ నీ చూసి వారిద్దరూ బైక్ వదిలిపెట్టి పారిపోవుచుండగా హరిప్రసాద్ దొరికినాడు, అతని వద్ద 3.450 కేజీల గంజాయి ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరచుకున్నాము. గంజాయి విలువ 87,000 రూపాయలు ఉంటుంది. అజయ్ పారిపోగ, హరిప్రసాద్ ను అదుపులోకి తీసుకుని ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు. సీఐ రమణమూర్తి తెలిపారు.




# 2020-21 సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్-రుణాల సబ్సిడీ వెంటనే మంజూరు చేయాలి-బొమ్మెన సురేష్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 7:-** బొమ్మెనసురేష్ సి.పి.యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ.. 2020-21 సంవత్సరలో దరఖాస్తు చేసుకొని గ్రామసభలో తీర్మానం చేసి మండల స్థాయిలో ఎంపీడీవో సెలక్షన్ చేసిన తరువాత బ్యాంకు మేనేజర్ లబ్ధిదారులుగా నిర్మల్ జిల్లాలో 19 మండలలో ఎంపికైన 256 మందిని చేసి ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ, హైదరాబాద్ ఎస్సీ కార్పొరేషన్ యండి. కి సబ్సిడీ కోసం పంపిన జరిగింది. ఎంపికైన లబ్ధిదారులకు సంవత్సరాలు గడిచిన, ప్రభుత్వాలు మారిన రుణాల సబ్సిడీ ఇప్పటిదాకా మంజూరు కాలేదు. రుణాల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ బడ్జెట్ కేటాయించి సబ్సిడీ డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన

**కుత్బుల్లాపూర్ /ఫిబ్రవరి /07 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీలో శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వేద పండితులు నవీన్ శర్మ బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి. గోవిందరావు. సత్యనారాయణ. మల్లికార్జున్. పితాని శ్రీనివాసరావు. జగదీశ్వర్ గుప్తా. దేవేందర్ గుప్తా. రాము. జీతయ. పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకొని స్థానికులు పెద్ద సంఖ్యలో గణపతిని దర్శించుకున మొక్కులుసమర్పించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.



# పద్మశాలి ఇంజనీర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 7:-** నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య భవన్లో శుక్రవారం రోజున తెలంగాణ పద్మశాలి ఇంజనీర్ల డైరీ, క్యాలెండర్ నిర్మల్ జిల్లా పద్మశాలి ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి మధుకర్ ప్రధాన కార్యదర్శి బూర ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాటి పాముల శంకరయ్య రిటైర్డ్ ఇంజనీర్లు వడ్లకొండ వెంకటపతి జల్ద గంగాధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బూర ఉమా శంకర్ మాట్లాడుతూ సంఘ పరంగా చేపట్టే వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గర్దాసు చక్రధర్ మరియు ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

